

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

3-9-2023 ఆదివారం
సంపుటి : 29 సంచిక : 215
పేజీలు : 10+4 వెల : 8.00
నల్లగొండ
: fb.com/vaartha




శనివారం శ్రీహరికోట నుంచి నింగికి దూసుకెళుతున్న పిఎస్ఎల్‌వి సి-57 రాకెట్

విజయవంతంగా స్థిర కక్ష్యలోకి

రోదసిలో కొత్త చరిత్ర సృష్టించిన ఇస్రో

దూసుకెళ్లిన పిఎస్ఎల్‌వి సి-57 రాకెట్

చంద్రుడిని చుట్టేసి, సూర్యుడిని పలుకరిస్తున్న భారత్ అంతరిక్ష విజయపరంపర

ఇక 125 రోజుల ప్రయాణం: ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

దేశమంతా వెల్లిరిసిన ఆనందోత్సాహాలు

# 'ఆదిత్య' సక్సెస్



షార్‌లో ఆదిత్య ఎల్1 విజయం అనంతరం మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** టిక్ టిక్ టిక్.. ఈ సారి 63 నిమిషాలకు పైగా పిఎస్ఎల్‌వి సి-57 రాకెట్ అంతరిక్షానికి దూసుకెళ్లడానికి సమయం పట్టింది. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఇది 59వ ప్రయోగం. గతంలో ఎప్పుడూ ఉపగ్రహాలను మోసుకెళ్లడానికి ఈ రాకెట్ ఇంత సమయం తీసుకోలేదు. అంతరిక్షంలోకి ఒక ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టడం ఇంత సుదీర్ఘ సమయం తీసుకోవడం ఈ సారి విశేషం. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శనివారం ఉదయం 11.50 గంటలకు సూర్య కిరణాలతో ఎండ మండుతున్న సమయాన సూర్య పరిశోధనల కోసం ఆదిత్య ఎల్1ను ప్రయోగించారు. 1475 కిలోల బరువు ఉన్న ఆదిత్య ఎల్1లో ఏడు అత్యంత ఆధునిక శక్తివంతమైన ఉపకరణాలు ఉన్నాయి. ఈ ఉపకరణాల బరువు 244 కిలోలు. సూర్యుడిపై పరిశోధనల కోసం మొట్టమొదటిసారి ఇస్రో ఆదిత్య ఎల్1ను ప్రయోగించింది. ఇప్పటికి మంగళయాన్, చంద్రయాన్‌లతో గఘన విజయాలు సాధించిన మన శాస్త్రవేత్తలు ముచ్చటగా మూడో గ్రహంపై పరిశోధన చేస్తున్నారు. శనివారం మధ్యాహ్నం మన తెలుగు నేల శ్రీహరికోట నుంచి పిఎస్ఎల్‌వి సి57 పేరుతో నిర్మించిన రాకెట్ ద్వారా ఆదిత్య ఎల్1ను భూమికి దగ్గర దూరం 235 కిలోమీటర్లు, భూమికి ఎక్కువ దూరం 19 వేల 530 కిలోమీటర్ల దూరంలోని దీర్ఘ వృత్తాకార కక్ష్యలో 63 నిమిషాల 60 సెకన్ల వ్యవధిలో ప్రవేశపెట్టారు. ఇక అక్కడి నుంచి రెండు మూడు రైజింగ్ ఆపరేషన్ల ద్వారా సూర్యుడి వైపు ఆదిత్య ఎల్1ను మళ్లిస్తారు. సెకనుకు11 కిలోమీటర్ల వేగంతో భూమికి 15లక్షల కిలోమీటర్ల ≫2

# అభ్యర్థులపై నిఘా

## ప్రచార తీరుపై అధినేత సిఎం కెసిఆర్ ఆరా

## ఎప్పటికప్పుడు ప్రైవేటు సర్వేలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్2:** బిఆర్ఎస్ టిక్కెట్లు పొందిన అభ్యర్థుల్లో సంతోషం కనిపించడం లేదు. సొంత పార్టీ నేతల అసమ్మతి, అధిష్ఠానం సర్వేలతో పరిస్థితులు మారిపోతాయేమోనని ఆందోళన చెందుతున్నారు. బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు 115 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించినప్పటికీ అందులో కొందరు అభ్యర్థులకు బిఫారాలు దక్కక పోవచ్చని, వారి స్థానాల్లో కొత్త అభ్యర్థులు రావచ్చునని ప్రచారాలు బాగా జరుగుతున్నాయి. ఎన్నికల సమయం సమీపిస్తున్న కొద్దీ మార్పులు,చేర్పులు జరిగే అవకాశం ఉందని ప్రచారం ఓ వైపు జరుగుతున్న నేపథ్యంలో టిక్కెట్లు పొందిన అభ్యర్థులు జాగ్రత్తలు పడుతున్నారు. వచ్చిన టిక్కెటు పోకుండా అధిష్ఠానం పెద్దలతో ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. ఇదే సమయంలో అసమ్మతి సమస్యలు రాకుండా జాగ్రత్తలు పడుతున్నారు. టిక్కెట్లు పొందిన అభ్యర్థులు నియోజకవర్గాల్లో తమకు అనుకూలంగా తీర్మానాలు చేయిస్తున్నారు. ర్యాలీలు,ప్రచారాలు చేస్తూ ప్రజలతో మమేకమై సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. మరోవైపు నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల పనితీరు,వ్యవహారశైలి,ప్రజలకు వారిపై ఉన్న అభిప్రాయం ఇలా ఇంటెలిజెన్స్ వర్గాలు ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నాయని సమాచారం. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులపై గ్రామ గ్రామాన ప్రైవేట్ సర్వేలు నిర్వహిస్తున్నారని తెలుస్తోంది. తమ నియోజకవర్గానికి కేటాయించిన అభ్యర్థి సరైన వారేనా లేక ఇంకెవరినైనా కోరుకుంటున్నారా అన్న కోణంలో సర్వేలు కొనసాగుతున్నాయి. అభ్యర్థుల పనితీరుపై ఎప్పటికప్పుడు ఇంటెలిజెన్స్ వర్గాలు నివేదికలు సిఎం కెసిఆర్ అందజేస్తున్నట్లు సమాచారం. అయితే చివరి వరకు అందిన నివేదికల్లో తమ జాతకాలు ఎలా ఉంటాయోనని పలువురు అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ప్రతికూలంగా ఉంటే అభ్యర్థులను మార్చాల్సి వస్తుందని సిఎం కెసిఆర్ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు... కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు ముహూర్తం దాదాపు ≫2



# 'ఒకే ఎన్నిక' కమిటీలో 8 మంది

## చైర్మన్‌గా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

## సభ్యులలో అమిత్‌షా, ఆధిర్‌రంజన్‌చౌదరి, గులాంనబీ ఆజాద్, ఎన్‌కె సింగ్, హరీశ్ సాల్వే, సుభాష్ కశ్యప్, సంజయ్ కొఠారి

## కేంద్ర ప్రభుత్వానికి సత్వర నివేదిక ఇచ్చే అవకాశం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** వన్‌నేషన్ వన్ ఎలక్షన్ కింద ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేసుకునేందుకు ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటుచేసిన ఎన్డీయే కూటమి ఇపుడు సాధ్యాసాధ్యాల మదింపుకోసంఏర్పాటుచేసిన కమిటీలో సభ్యులనుకూడాప్రకటించింది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ ఈ కమిటీకి ఛైర్‌పర్స‌న్‌గా వ్యవహరిస్తారు. కాగా కమిటీలో ఎనిమిదిమందిని నియమించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, లోక్‌సభప్రతిపక్షనాయకుడు ఆదిర్‌రంజన్ చౌదరి, మాజీ కేంద్ర మంత్రి గులాంనబీ ఆజాద్, ఎన్‌కెసింగ్; న్యాయ నిపుణుడు హరీశ్‌సాల్వే, సుభాష్;సంజయ్‌కొఠారిలు ఈకమిటీలో సభ్య లుగా ఉంటారు. ఈ కమిటీ నివేదికను పార్లమెంటు ప్రత్యేకస మావేశా లలోపు ఇవ్వాలా లేక సమగ్ర పరిశీలన, అధ్యయనం తర్వాత ఇవ్వాలా అన్నది నిర్ధారణ కాలేదు. కమిటీ నివేదిక అందించేందుకు నిర్దిష్టమైన గడువు తేదీని కూడా ఏదీ ప్రకటించలేదు. అయితే ఐదురోజుల ప్రత్యేక సమావేశాలు మాత్రం వన్‌నేషన్; వన్‌ఎలక్షన్ బిల్లుప్రవేశపెట్టేందుకేనని ప్రతిపక్షాలు విమర్శలుచేస్తున్నాయి. కాగా కేంద్రం ఏర్పాటుచేసిన ఈ కమిటీ ఏకకాలంలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన రాజ్యాంగసవరణలపైనా కేంద్రానికి సిఫారసులుచేస్తుంది. అయితే ఈసవరణలు రాష్ట్రాల ఆమోదం కూడా పొందాల్సి ఉంటుంది. కమిటీ వెంటనే రంగంలోకి దిగిపరిశీలనచేస్తుందని, ప్రభుత్వానికి సాధ్యమైనంత సత్వరనివేదిక అందిస్తుందని చెపుతున్నారు. కమిటీలో విభిన్నరంగాలవారున్నారు. రాజకీయ నేతలే కాకుండా ఆర్థికసంఘం మాజీ ఛైర్మన్ ఎన్‌కెసింగ్; మాజీ లోక్‌సభ సెక్రటరీ జనరల్ సుభాష్ సికశ్యప్, మాజీ సివిసి సంజయ్‌కొఠారిలు కూడా ఉన్నారు. ఈకమిటీలో లోక్‌సభా పక్ష నేత ఉన్నందున కాంగ్రెస్ పార్టీ తన మిత్రుల పార్టీలతో సంప్రదింపులు జరిపి ఆ తర్వాతనే అధ్యయనంలో పాల్గొంటుందని తేల్చారు. కేవలం పార్లమెంటు, అసెంబ్లీఎన్నికలే కాకుండా మున్సిపాలిటీలు, పంచాయతీల ఎన్నికలు కూడా ఏకకాలంలో నిర్వహించేందుకు సాధ్యాసాధ్యాలపై పరిశీలనచేస్తుందని గజిట్‌నోటిఫికేషన్‌లో వెల్లడి ≫2



వర్షంతో భారత్ పాక్

## మ్యాచ్ రద్దు

చెరొక పాయింట్ కేటాయింపు

సూపర్ ఫోర్‌కు పాక్

7లో

# కాంగి'రేసు'లోకి నారీమణులు



## 71 మంది మహిళా నేతలు దరఖాస్తు

## యుపి తరహాలో సీట్లివ్వాలని డిమాండ్

## బిసిలు, యువత పెద్ద సంఖ్యలోనే..

## రేవంత్ అధ్యక్షతన నేడు పిఇసి సమావేశం

## 6న మురళీధర్ స్క్రీనింగ్ కమిటీ భేటీ

**హైదరాబాద్,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో న్యాయమైన సీట్లు కేటాయించాలని మహిళలు, వెనుకబడిన తరగతులు, యువత నుంచి బలంగా డిమాండ్ వినిపిస్తున్నది. రాష్ట్రంలో 51శాతం ఓటింగ్ వున్న మహిళలకు కనీసం 33శాతం సీట్లు కేటాయించాలని మహిళా కాంగ్రెస్ తెలంగాణ అధ్యక్షురాలు సునీతారావ్ తొలి సమావేశంలో గట్టిగా తన వాదనను వినిపించారు. ఆమెకు బాసటగా రేణుకచౌదరి కూడా నిలబడటమే కాకుండా ఓడిపోయే సీట్లు కేటాయించి చేతులు దులుపుకోవద్దని మహిళలకు ప్రాధాన్యత కల్పించి రాజకీయంగా ఎదిగే అవకాశం ఇవ్వాలని కోరినట్లు సమాచారం. తెలంగాణ శాసనసభ ఎన్నికల సీట్ల కోసం పిసిసి ఔత్సాహికుల నుంచి దరఖాస్తులు స్వీకరించగా 119 నియోజకవర్గాల నుంచి 1006 మంది టికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 71 మంది మహిళా నాయకురాళ్ళు 23 నియోజకవర్గాల్లో పోటీచేయడానికి తన సంసిద్ధతను వ్యక్తం చేస్తూ దరఖాస్తులు చేసుకున్నారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులుగా గతంలో పనిచేసిన ఆరుగురు మహిళలు కూడా ఈసారి పోటీకి అవకాశం కల్పించాలని దరఖాస్తులు చేసుకున్నారు. ప్రస్తుత మహిళా కాంగ్రెస్‌లో చురుకుగా పార్టీకార్యక్రమాల్లో పాల్గొంటున్న రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు ఖైరతాబాద్ నియోజకవర్గం సీటు ఆశిస్తూ దాఖలు చేశారు. ఆమెతోపాటు మరో 16 మంది తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ కమిటీకి చెందిన నాయకురాళ్ళు దరఖాస్తులు చేసుకొని అవకావం కల్పిస్తారనే ఆశతో ఎదురు చూస్తున్నారు. మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు కేవలం జెండాలు మోసేందుకు మాత్రమే ఉపయోగించుకుంటున్నారని పెద్దపెద్ద నాయకుల కుటుంబాలకు చెందిన మహిళలను ఎన్నికల బరిలో నిలిపి అదే మహిళా కోటాగా చూపడం ఇక ఎంత మాత్రం సహించేది లేదనే వాదన కూడా ఇటీవల కాంగ్రెస్ మహిళనుంచి బలంగా గొంతు వినపడుతోంది. ఉత్తరప్రదేశ్‌లో ప్రియాంకగాంధీ 40శాతం సీట్లు మహిళ అభ్యర్థులకు కేటాయించినారని ఇక్కడ కనీసం33శాతమైనా కేటాయించాలని మహిళలు కోరుతున్నారు.గత శాసనసభ సభ ఎన్నికల్లో ముగ్గురు మహిళలు కాంగ్రెస్ నుంచి గెలుపొందినారని టికెట్లు పొందిన మహిళలో గెలుపుశాతం 60శాతం మేరకు వుంటున్నదని ఈ సందర్భంగా సునీతారావు పిఈసి సమావేశంలో గుర్తుచేశారు. ప్యారాచూట్ ద్వారా దిగినవారికి, ఇతర పార్టీల్లో సీట్లు రాకపోతే వలసవచ్చిన మహిళలకు టికెట్లు ఖానాపూర్ ≫2

# తుమ్మల ఇంటికి పొంగులేటి

## కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానం

## నాలుగేళ్ల తర్వాత కలిసిన ఇద్దరు నేతలు



శనివారం ఖమ్మంలో తుమ్మలతో పొంగులేటి

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** సీనియర్ రాజకీయవేత్త, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలిశారు. శనివారం ఖమ్మంలోని తుమ్మల నివాసానికి పొంగులేటి వెళ్లారు. దాదాపు నాలుగేళ్ళ తర్వాత వీరిద్దరూ కలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో పొంగులేటి మాట్లాడుతూ ఏ పార్టీలో ఉన్నా తుమ్మల ప్రజల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తారని, ఆయనకు ఎంతో రాజకీయ అనుభవం ఉందని కొనియాడారు. ఇప్పటికే తుమ్మలను టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కలిశారని, తుమ్మలను కాంగ్రెస్ పార్టీలోకి రావాలని సాదరంగా ఆహ్వానిస్తున్నామని చెప్పారు. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్టుగా కేసీఆర్, బీఆర్ఎస్ పద్ధతి ఉందని విమర్శించారు. పొమ్మనకుండా పొగపెడతారని దుయ్యబట్టారు. తనకు చేసిన విధంగానే తుమ్మలను కూడా అవమానాలకు గురిచేశారని మండిపడ్డారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌ను వీడిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరే ముందు తాను తన అనుచరులు, మద్ధతుదారులతో చర్చించానని, వారందరి సూచనల మేరకు కాంగ్రెస్‌లో చేరానని పొంగులేటి చెప్పారు. తుమ్మల కూడా వారి అనుచరులతో మాట్లాడి ఆయన నిర్ణయం ప్రకటిస్తారని తెలిపారు. తుమ్మల మాట్లాడుతూ అభిమానుల అభీష్టం మేరకు తన నిర్ణయం ఉంటుందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లా రైతాంగానికి సాగునీరు అందించడమే తన ముందున్న ప్రధాన లక్ష్యమని అన్నారు. ఆ లక్ష్యం కోసమే రానున్న ఎన్నికల్లో పోటీలో ఉంటానని పునరుద్ఘాటించారు. ఆ తర్వాత రాజకీయాల నుండి తృప్తిగా నిష్క్రమిస్తానని అన్నారు.

# 100 మీటర్లు



## జాబిల్లిపై నడిచిన ప్రజ్ఞాన్

## ముందుకు సాగుతున్న రోవర్

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** చంద్రయాన్-3లోని ప్రజ్ఞాన్ రోవర్, విక్రమ్ ల్యాండర్‌లు తమ అద్భుత పనితీరును కనబరుస్తూనే ఉన్నాయి. ల్యాండర్ నుంచి రోవర్ దిగిన తర్వాత దాని అడుగులు నిదానంగా పడినప్పటికీ ఇప్పటికి 100 మీటర్ల దూరం ప్రయాణించినట్లు శనివారం ఇస్రో శాస్త్రవేత్తలు ప్రకటించారు. రోవర్ ఏ విధంగా ఎక్కడెక్కడ తిరిగిందన్నది కూడా ఫొటో రూపంలో విడుదల చేశారు. ప్రజ్ఞాన్ రోవర్ మరో మూడురోజుల పాటు జాబిల్లి మీద పరిశోధనలు చేసే అవకాశం ఉంది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ దీని గురించి మాట్లాడుతూ ఒక లూనార్ డే పూర్తయిన తర్వాత తాము విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లను పనిచేయకుండా ఆదేశిస్తామని చెప్పారు. చంద్రుడిపై మళ్లీ సూర్య కిరణాలు వచ్చిన తర్వాత కూడా రోవర్, ల్యాండర్‌లు పనిచేసినట్లయితే అది ఇస్రోకు బోనస్ అవుతుందని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఎందుకంటే 14 రోజుల చీకటి తర్వాత అక్కడ మళ్లీ వెలుగు రావడం ఖాయం. అయితే అప్పటిదాకా పనిచేయకుండా ఉన్న ఈ రెండు ఉపకరణాలు ఆ తర్వాత పనిచేయడం అసాధ్యంగా పేర్కొంటున్నారు. మొత్తంమీద 100 మీటర్లు నడిచి రోవర్ ఇప్పటికే ఇస్రో కేంద్రాలకు ఎంతో విలువైన సమాచారం అందించింది.

# 10 మీ. దూరానికి కి.మీ. దాటాలా?

## హైదరాబాద్‌లో అడ్డగోలు వన్‌వేలతో ట్రాఫిక్ ఆగమాగం

## కొత్తస్టీల్ బ్రిడ్జిపై ట్రాఫిక్ జాం నివారణకు ఇందిరాపార్కు చుట్టూ ట్రాఫిక్ ఆంక్షలు



వన్‌వేతో శనివారం ఇందిరాపార్కువద్ద ట్రాఫిక్‌జాం దృశ్యం

**హైదరాబాద్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** కొండ నాలుకకు మందు వేస్తే వున్న నాలుక ఊడిందంటే ఇదే కాబోలు. ఇందిరా పార్క్ నుంచి విద్యానగర్ మార్గంలో కొత్తగా నిర్మించిన స్టీల్ బ్రిడ్జిపైన దాని దిగువన వున్న మార్గంలో ట్రాఫిక్ జాంల నివారణకు ఇందిరా పార్క్, కట్టమైసమ్మ, బండమైసమ్మ ప్రాంతాలలో ట్రాఫిక్ పోలీసులు వు న్న పళంగా అమలు చేసిన ట్రాఫిక్ ఆంక్షలు ఇక్కడి బస్తీ వాసుల్లో తీవ్ర అయోమయాన్ని సృష్టించాయి. స్టీల్ బ్రిడ్జిపై ట్రాఫిక్ జాంలు ఏర్పడితే దానిని నివారించేందుకు శాస్త్రీయంగా అధ్యయనం చేసి సరైన పరిష్కారం కనుగొనే బదులు ఈ మూడు ప్రాంతాలలో అడ్డగోలుగా వన్‌వేలు, ట్రాఫిక్ ఆంక్షలు విధించడంతో సమీప బస్తీలలోని ప్రజలతో పాటు ఈ మార్గాల గుండా నిత్యం ప్రయాణాలు సాగించే వాహనదారులు నానా అగచాట్లకు గురవుతున్నారు. ఇందిరా పార్క్ నుంచి ఆర్టీసీ చౌరస్తా మీదుగా విద్యానగర్ వరకు 460 కోట్ల రూపాయలకు పైగా భారీ వ్యయంతో సర్కారు నిర్మించిన స్టీల్ బ్రిడ్జి ఇటీవల ప్రారంభమై న సంగతి తెలిసిందే. ఈ బ్రిడ్జి అందుబాటులోకి వచ్చిన తరువాత తెలుగుతల్లి ఫ్లై ఓవర్ నుంచి ఇందిరా పార్క్ వైపు, అక్కడి నుంచి స్టీల్ బ్రిడ్జి మీదుగా విద్యానగర్ వైపు రాకపోకలు ≫2

# కి.మీ. దాటాలా?

≫ సాగించే వాహనాల సంఖ్య భారీగా పెరిగాయి. దీని కారణంగా తెలుగుతల్లి ఫ్లై ఓవర్‌పై గతంతో పోలిస్తే ప్రస్తుతం వాహనాల రాకపోకలు కూడా భారీగా పె రిగాయి. అయితే ఇదే సమయంలో తెలుగుతల్లి ఫ్లై ఓవర్‌పై ట్రాఫిక్ జాంలు ఏర్పడసాగాయి. ఇందుకు ముఖ్య కారణం, కట్టమైసమ్మ చౌరస్తా వద్ద ఇందిరా పార్క్ వైపు వున్న మార్గంలో గల ట్రాఫిక్ సిగ్నల్. ఈ మార్గంలో వున్న సిగ్నల్ మూడు వైపుల వెళ్లే వాహనాలను నియంత్రిస్తుంది. ఇందులో ఒకటి తెలుగుతల్లి ఫ్లై ఓవర్ నుంచి ఇ ందిరా పార్క్ వైపు వెళ్లే వాహనాల కోసం కాగా రెండవది లోయర్ ట్యాంక్‌బండ్ నుంచి తెలుగుతల్లి ఫ్లై ఓవర్ వైపు వెళ్లేందుకు, మూడవది ఇందిరా పార్క్ నుంచి కట్ట మైసమ్మ దేవాలయం నుంచి లోయర్ ట్యాంక్‌బండ్, గోశాల వైపు వెళ్లే మార్గం వెళ్లే వాహనాల కోసం వుంది. ఈ చౌరస్తాలోని సిగ్నల్ మూడు వైపుల ట్రాఫిక్‌ను నియం త్రించాల్సి వుండడంతో తెలుగుతల్లి ఫ్లై ఓవర్ నుంచి వచ్చే వాహనాలు ట్రాఫిక్ జాంలు ఇరుక్కుంటున్నాయి. ఈ సమస్య నుంచి గట్టెకేందుకు కట్టమైసమ్మ వద్ద గల ట్రా ఫిక్ సిగ్నల్‌ను తాత్కాలికంగా మూసివేయడంతో లోయర్ ట్యాంక్‌బండ్ నుంచి తెలుగుతల్లి ఫ్లై ఓవర్ వైపు వెళ్లే వాహనాలను నేరుగా వెళ్లకుండా ఇందిరా పార్క్ వైపు మ ళ్లించి అక్కడ యు టర్న్ ఏర్పాటు చేశారు. ఇంతవరకు భాగానే వున్నా బండమైసమ్మ, లోయర్ ట్యాంక్‌బండ్, ఇందిరా పార్క్‌ల వద్ద గల బస్తీల ప్రజలకు, ఈ మార్గాల గుండా నిత్యం ప్రయాణాలు సాగించే వాహనదారులకు పది మీటర్ల దూరం కోసం కిలోమీటర్ నుంచి కిలోమీటర్నర దూరం వరకు ప్రయాణం చేయాల్సి రావడంతో వారంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గాలలో పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి, తాళ్లు కట్టి వాహనదారులను నియంత్రిస్తున్నారు. ఇక ఇదంతా ఒక ఎ త్తయితే గోశాల నుంచి లోయర్ ట్యాంక్‌బండ్ వైపు వచ్చే మార్గంలో ఇందిరా పార్క్ వేస్టేజ్ డెన్ గేట్ వెళ్లే మార్గంలో రాంగ్ రూట్లో వాహనాలను వెళ్లేలా ఏర్పాట్లు చే యడం ప్రమాదాలకు తావిచ్చేదిగా వుంది. ట్రాఫిక్ అధికారుల అడ్డగోలు వన్ వేలు, ఆంక్షలపై ఈ ప్రాంతాల ప్రజలు మండి పడుతున్నారు. ఈ విషయంలో మొదట తమను అడగాల్సి వుందని, తమతో మాట్లాడి తగిన సూచనలను తీసుకున్న తరువాత వన్‌వేలు, ట్రాఫిక్ ఆంక్షలను అమలు చేయాల్సి వుందని బస్తీ వాసులు అంటు న్నారు.

**ఆకతాయిలకు భయపడి రాత్రి వేళల్లో స్టీల్ బ్రిడ్జిపై రాకపోకలు బంద్**

ఇదిలావుండగా 460 కోట్ల రూపాయలకు పైగా భారీ వ్యయంతో నిర్మించిన స్టీల్ బ్రిడ్జిపై రాత్రి వేళ్లలో కొందరు ఆకతాయిలు తప్పతాగి న్యూసెన్స్ చేస్తున్నారనే కారణం తో నిత్యం రాత్రి పది గంటల నుంచి ఉదయం ఆరు గంటల వరకు వాహనాల రాకపోకలను నిలిపివేయడం పోలీసుల వైఫల్యానికి నిదర్శనంగా చెప్పాలి. జంట నగరా లతో పాటు శివార్లలో అనేక ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు వున్నాయి. ఇదే సమయంలో పివి నరసింహా రావు ఎక్స్‌ప్రెస్ వే కూడా వుంది, ఎక్కడా లేని ఆకతాయిల స మస్య స్టీల్ బ్రిడ్జికి వచ్చింది. ఈ బ్రిడ్జికి పక్కన కొన్నిచోట్ల మహిళల హాస్టళ్లు వుండడం, వీటిని టార్గెట్ చేసుకుని కొందరు ఆకతాయిలు రాత్రి వేళల్లో మద్యం బాటిళ్లు వే యడం కొన్నిసార్లు జరిగాయి. వీరిని పట్టుకునేందుకు గస్తీ బృందాలను నియమించాల్సింది పోయి మొత్తం స్టీల్ బ్రిడ్జినే మూసివేయడంపై వాహనదారుల నుంచి విమ ర్శలు వస్తున్నాయి. ఇదే సమస్య ఇతర మార్గాలలోని ఫ్లై ఓవర్‌లపైనా వస్తే వాటిని కూడా మూసివేస్తారా,..? అని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు.

# అభ్యర్థులపై నిఘా

≫ ఖరారైంది. ఈనెల 6న ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సమక్షంలో.... తుమ్మల కాంగ్రెస్ గూటికి చేరనున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఈనెల 7 నుంచి రాహుల్ యూరప్ పర్యటనకు వెళ్తుండటంతో ఈలోపే ఆయనను పార్టీలో చేర్చుకునేలా రాష్ట్ర ముఖ్యనేతలు ఏర్పాట్లు చకచకా చేస్తున్నట్లు సమాచారం. ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో రాజకీయ దిగ్గజంగా ఉన్న తుమ్మల.. కాంగ్రెస్‌లో చేరిక ఖాయం కావడంతో ఇప్పుడు ఆయనతో వెళ్లేవారు ఎవరున్నారన్న ప్రచారం జోరందుకుంటోంది. ఇప్పటికే బిఆర్‌ఎస్‌లో అసంతృప్తిగా ఉన్న పలువురు జిల్లా నాయకులు... తుమ్మలతో టచ్‌లోకి వెళ్లినట్లు తెలిసింది. రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్,మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శనివారంనాడు తుమ్మల నివాసానికి వెళ్లి ఆయనతో సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇరువురు 15 నిమిషాల పాటు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:02/09/23

DAY - SINGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 586243
2nd Prize Rs.7000/- 09503
3rd Prize Rs.3500/-
30280 41991 49689 51734 52923
61602 62838 71034 77983 85183
4th Prize Rs.200/-
1051 3359 3425 3622 4672 4853 4904
6952 8375 8795
5th Prize Rs.100/-
0811 1454 1594 3381 7127 7669 8111
8968 9225 9787
6th Prize Rs.50/-
0151 1283 3027 4238 6234 7278 8508
0458 1312 3134 4391 6281 7403 8566
0534 1351 3175 4416 6373 7679 8899
0582 1421 3180 4556 6398 7692 8982
0606 1530 3184 4649 6442 7827 9365
0644 1744 3238 4658 6450 7956 9525
0667 1976 3265 4837 6529 7977 9621
0691 2077 3304 5222 6590 8001 9789
0729 2079 3329 5280 6845 8050 9897
0787 2081 3477 5286 7035 8055 9954
0823 2082 3543 5322 7065 8091
0895 2161 3558 5383 7150 8102
1048 2579 3797 5438 7161 8306
1177 2708 3844 5532 7179 8426
1208 2919 3888 6010 7223 8503

DAY - KUIL SERIES Dr No:202
1st Prize Rs.100000/- 251739
2nd Prize Rs.7000/- 56296
3rd Prize Rs.3500/-
00195 35465 36392 38196 38239
54591 64842 67274 72865 79028
4th Prize Rs.200/-
2079 3637 3935 4067 4769 5755 6570
7210 7783 8601
5th Prize Rs.100/-
1074 1104 2746 3403 5915 8143 8332
8369 8419 9132
6th Prize Rs.50/-
0001 1369 3186 4812 6594 7718 8949
0253 1697 3309 4836 6747 7779 8984
0293 1821 3317 4896 6838 7936 9171
0334 1831 3576 4943 6899 8112 9299
0344 2172 3683 5077 6929 8235 9323
0400 2261 3787 5134 6986 8263 9415
0464 2332 3851 5344 7075 8281 9540
0627 2338 3955 5687 7090 8288 9565
0643 2339 4429 5949 7161 8420 9912
0650 2429 4450 5977 7221 8463 9922
0848 2493 4547 6022 7558 8514
1031 2580 4576 6352 7576 8545
1160 2604 4695 6361 7579 8590
1200 2798 4712 6386 7585 8748
1228 2854 4717 6473 7714 8861

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:02/09/23

DAY - ROSA SERIES Dr No:202
1st Prize Rs.100000/- 348410
2nd Prize Rs.7000/- 33496
3rd Prize Rs.3500/-
10669 18828 25702 31848 41164
56115 66089 78869 88502 98549
4th Prize Rs.200/-
0502 0806 1178 2028 2423 3434 4949
7590 8995 9398
5th Prize Rs.100/-
2761 3906 4263 6221 6430 7756 7920
8154 8185 8545
6th Prize Rs.50/-
0062 1568 3253 4011 5322 6820 8870
0114 1592 3265 4218 5360 7113 8980
0186 1839 3328 4354 5430 7286 9058
0416 1899 3454 4512 5570 7304 9105
0467 1903 3481 4541 5906 7876 9193
0491 1964 3658 4671 5963 7926 9294
0501 1997 3684 4811 6069 8037 9403
0592 2002 3689 4872 6093 8092 9590
0872 2078 3694 4970 6118 8118 9710
1034 2475 3716 5082 6137 8372 9989
1238 2840 3761 5116 6196 8482
1436 2856 3803 5137 6366 8608
1458 3109 3827 5181 6557 8831
1541 3113 3851 5217 6714 8849
1555 3147 3983 5312 6754 8859

DAY - DEAR SERIES Dr No:202
1st Prize Rs.100000/- 887992
2nd Prize Rs.7000/- 14800
3rd Prize Rs.3500/-
05115 17460 20675 32913 46217
50277 65067 65176 87758 94976
4th Prize Rs.200/-
0142 1102 1980 2857 2924 3438 3495
3536 7955 8011
5th Prize Rs.100/-
1354 1818 3338 3872 4154 5207 6028
6828 7092 7427
6th Prize Rs.50/-
0136 1275 2630 4184 6618 7954 9200
0233 1283 2750 4280 6739 7995 9335
0374 1328 2814 4435 6800 8231 9381
0435 1351 2926 4478 6998 8302 9382
0600 1566 3026 4753 7008 8407 9754
0631 1697 3033 4795 7023 8424 9803
0671 1726 3239 4956 7061 8467 9856
0702 1855 3466 5239 7083 8520 9909
0880 1897 3734 5261 7120 8622 9964
0959 2014 3771 5346 7268 8665 9985
0994 2099 3818 5371 7452 8695
1034 2110 3986 5628 7728 8709
1176 2268 3993 5697 7852 8825
1215 2411 4128 6104 7907 8949
1218 2607 4177 6221 7926 9167

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:02/09/23

DAY - THANGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 932100
2nd Prize Rs.7000/- 20580
3rd Prize Rs.3500/-
00509 04483 07651 12367 18314
29362 37356 43191 59373 81831
4th Prize Rs.200/-
0018 1665 2280 3443 3533 3636 5908
6466 7689 9846
5th Prize Rs.100/-
0119 1903 2628 4086 4951 5709 6951
7034 7873 8005
6th Prize Rs.50/-
0008 1377 2972 4318 5963 7637 9252
0157 1552 3071 4339 6160 7710 9325
0267 1689 3106 4342 6410 7727 9420
0300 1797 3184 4433 6716 7751 9470
0412 1982 3219 4441 6927 7773 9533
0422 1983 3241 4656 6977 8106 9606
0456 2156 3272 4818 7016 8199 9829
0605 2240 3614 5161 7118 8220 9909
0678 2423 3662 5177 7159 8222 9912
0735 2436 3673 5312 7245 8341 9924
0785 2454 3675 5316 7313 8353
0804 2601 3771 5554 7461 8516
0941 2825 4012 5658 7471 8845
0943 2936 4062 5769 7537 8948
1373 2942 4103 5855 7551 9097

DAY - VAIRAM SERIES Dr No:61
1st Prize Rs.50000/- 513927
2nd Prize Rs.7000/- 48127
3rd Prize Rs.3500/-
05399 09955 13519 17730 35595
47026 57929 73791 92658 93507
4th Prize Rs.200/-
1734 1946 2265 3702 3874 4832 5370
7199 7335 8312
5th Prize Rs.100/-
2507 3911 4449 4541 5198 5895 6426
6629 7532 9787
6th Prize Rs.50/-
0011 2417 4675 5903 7189 7827 8927
0029 2429 4694 5944 7213 7850 9088
0068 2496 4709 6117 7239 7865 9107
0168 2532 4818 6129 7254 7917 9136
0240 2666 5060 6251 7325 7966 9304
0289 2704 5083 6395 7366 8131 9423
0604 3149 5091 6540 7367 8144 9601
1160 3326 5193 6576 7375 8299 9696
1191 3638 5289 6687 7534 8347 9713
1297 4086 5398 6694 7573 8395 9932
1574 4104 5589 6731 7603 8497
1866 4107 5615 6797 7611 8552
2001 4442 5632 6836 7654 8715
2124 4651 5775 7108 7758 8908
2215 4672 5841 7173 7812 8918

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:02/09/23

DAY - NALLANERAM SERIES Dr No:202
1st Prize Rs.50000/- 199942
2nd Prize Rs.7000/- 91364
3rd Prize Rs.3500/-
06041 19562 28480 32520 38860
72640 84462 85787 94983 97143
4th Prize Rs.200/-
1811 2790 4455 5888 6461 7694 8889
9045 9108 9392
5th Prize Rs.100/-
0497 1009 3941 5447 7451 7592 8604
8736 8780 8901
6th Prize Rs.50/-
0126 1259 2679 4279 6487 7878 8869
0148 1368 2725 4348 6670 7892 8957
0174 1397 2906 4450 6850 7893 9007
0275 1488 3061 4489 6954 7909 9071
0415 1522 3282 4594 6970 7977 9147
0509 1574 3369 4729 6995 7990 9200
0814 1725 3620 5322 7052 8018 9727
0870 1837 3682 5342 7069 8091 9818
0921 1869 3699 5606 7189 8094 9953
0922 1873 3856 5612 7205 8188 9974
0953 1950 4046 5815 7585 8199
1000 2192 4077 5943 7772 8388
1124 2267 4174 6038 7781 8402
1141 2297 4180 6044 7792 8576
1211 2538 4242 6164 7863 8844

DAY - MANI SERIES Dr No:61
1st Prize Rs.50000/- 719716
2nd Prize Rs.7000/- 71306
3rd Prize Rs.3500/-
06896 16557 24190 31792 51493
56558 62087 73615 85895 98040
4th Prize Rs.200/-
0586 3088 3189 4736 5154 5321 6013
6846 8127 8440
5th Prize Rs.100/-
0780 3174 3384 4135 5590 7544 7601
7781 9144 9729
6th Prize Rs.50/-
0016 1533 3455 5150 7048 8217 9382
0077 1544 3469 5294 7110 8291 9596
0087 1692 3513 5373 7209 8369 9597
0110 1843 3521 5626 7258 8383 9606
0371 2069 3600 5956 7413 8468 9614
0430 2183 3608 6270 7553 8500 9735
0756 2254 3919 6330 7652 8838 9736
0773 2423 4130 6475 7728 8987 9899
0832 2585 4296 6489 7783 9026 9995
0993 2589 4439 6714 7929 9029 9997
1050 2617 4506 6752 7947 9061
1347 2659 4890 6969 7970 9195
1424 2717 4936 6984 8010 9210
1453 3036 4951 6986 8155 9287
1455 3262 5062 7016 8190 9341

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:02/09/23

DAY - KUMARAN SERIES Dr No:202
1st Prize Rs.50000/- 529103
2nd Prize Rs.7000/- 72829
3rd Prize Rs.3500/-
02597 18990 23485 36991 52537
72023 87665 88377 89083 89296
4th Prize Rs.200/-
1615 2027 2081 2558 4628 5679 8331
9573 9964 9989
5th Prize Rs.100/-
1019 3385 5528 6659 7148 7592 7753
8817 9733 9856
6th Prize Rs.50/-
0150 1493 2979 5158 6087 7129 8427
0333 1553 3004 5274 6148 7153 8530
0348 1597 3301 5323 6286 7195 8813
0444 1647 3513 5386 6309 7270 8881
0446 1765 3646 5460 6319 7416 8905
0499 2188 3691 5592 6324 7574 9154
0663 2221 3971 5628 6340 7636 9450
0667 2223 3999 5641 6341 7708 9753
0711 2609 4088 5755 6694 7856 9775
0842 2650 4331 5874 6779 7925 9951
0905 2682 4384 5906 6858 7926
1317 2735 4566 5919 6945 7970
1371 2747 4743 5923 6978 8026
1421 2913 5053 5940 7023 8227
1439 2956 5142 6015 7121 8414

DAY - VISHNU SERIES Dr No:202
1st Prize Rs.50000/- 638934
2nd Prize Rs.7000/- 35310
3rd Prize Rs.3500/-
12382 13100 13467 31930 59057
64884 69644 80290 85014 88739
4th Prize Rs.200/-
0737 0768 2515 2771 4587 4624 7666
7886 9777 9883
5th Prize Rs.100/-
0347 1176 2512 2687 4583 5080 6417
8060 8125 9420
6th Prize Rs.50/-
0050 1552 3333 4984 7040 8227 9343
0093 1597 3608 4995 7092 8289 9533
0153 1606 3719 5022 7128 8385 9571
0330 1690 3746 5051 7147 8624 9587
0336 1820 3901 5074 7175 8691 9609
0404 1971 4121 5335 7263 8748 9646
0546 2023 4253 5445 7376 8752 9707
0565 2098 4273 5808 7507 8770 9826
0618 2108 4373 6005 7546 8782 9854
1128 2411 4383 6076 7570 8798 9938
1160 2490 4618 6127 7772 8859
1167 2520 4759 6225 7806 8877
1312 3041 4912 6339 7881 9069
1330 3229 4954 6498 8136 9112
1355 3241 4973 6890 8201 9264

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:02/09/23

SWARNALAXMI SERIES Dr No:202
1st Prize Rs.50000/- 347748
2nd Prize Rs.7000/- 69252
3rd Prize Rs.3500/-
14522 36132 36416 47405 58529
69642 71240 71712 82289 93415
4th Prize Rs.200/-
2396 2507 3468 5418 5705 6050 6181
8668 8831 9408
5th Prize Rs.100/-
0213 1270 1420 2135 2287 3353 3442
7301 7744 9049
6th Prize Rs.50/-
0049 1700 3632 4548 6258 7632 9215
0296 1840 3656 4837 6288 7667 9285
0303 1853 3658 4853 6306 7671 9371
0405 2442 3686 4930 6528 7774 9541
0460 2486 3723 5021 6560 7934 9653
0479 2699 3738 5053 6664 7957 9701
0494 2728 3838 5172 6678 7979 9743
0526 2776 3967 5234 6697 8212 9759
0597 2835 4023 5240 6730 8248 9873
0651 2924 4067 5267 6731 8433 9891
0749 3094 4107 5296 6764 8483
1015 3224 4236 5419 6839 8843
1319 3346 4269 5580 7217 8995
1514 3364 4314 5673 7410 9009
1649 3409 4414 6235 7431 9020

DAY - LION SERIES Dr No:61
1st Prize Rs.50000/- 135167
2nd Prize Rs.7000/- 68149
3rd Prize Rs.3500/-
13302 24519 35491 46519 68408
68600 79196 92140 92543 92914
4th Prize Rs.200/-
0401 1084 1108 1261 1867 2528 6358
7793 7964 9417
5th Prize Rs.100/-
0157 0524 1843 2509 3879 5452 7866
8024 8033 9392
6th Prize Rs.50/-
0095 2336 3928 5175 6840 8321 9404
0265 2348 3969 5228 6886 8355 9484
0281 2750 4050 5316 6961 8366 9507
0372 2757 4053 5355 6976 8413 9668
0499 2772 4484 5496 7261 8453 9778
0707 2821 4530 5531 7331 8512 9785
0721 2825 4532 5597 7468 8519 9822
0963 2881 4628 5719 7579 8545 9889
0969 3004 4648 6055 7657 8577 9890
1004 3011 4753 6634 7759 8847 9899
1053 3073 4855 6670 7863 9057
1133 3663 4886 6722 7907 9066
1422 3757 4930 6741 7921 9193
1611 3863 5009 6757 8143 9194
2164 3881 5076 6786 8204 9235

## ఖచ్చితమైన కక్ష్యలో ఆదిత్య ఎల్1

### ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** ఆదిత్య ఎల్1 ఉపగ్రహం అంతరిక్షంలో తాము నిర్దేశించిన కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశించిందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో గంటన్నరకు పైగా ఉండి రాకెట్ గమనాన్ని వీక్షించిన సోమనాథ్ విజయం తర్వాత ఉత్సాహంగా సహచర శాస్త్రవేత్తలను కౌగిలించుకున్నారు. ఆదిత్య ఎల్1 ప్రయోగాన్ని దేశ ప్రజలందరూ వీక్షించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రయోగం విజయం సాధించడానికి కారకులైన శాస్త్రవేత్తలు, ఇస్రో టీమ్‌ను ఆయన అభినందించారు. కేంద్ర శాస్త్రసాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీకి మరోసారి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఆదిత్య ఎల్1 తయారీ కోసం ఆయన అనుమతి ఇవ్వడం, ప్రయోగం విజయవంతం కావడం పట్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇది బ్రహ్మాండమైన ప్రయోగమని, ఒకవైపు చంద్రయాన్-3 ఘన విజయం తర్వాత 140 కోట్ల మంది భారతీయులు మరోసారి సంతోష పడుతున్నారన్నారు. దేశంలో మరెందరో యువ శాస్త్రవేత్తలు పుట్టుకు రావాలని భరతమాత కోరుకుంటోందన్నారు. శాటిలైట్ డైరెక్టర్ నిగర్‌షాజీ మాట్లాడుతూ తనకు యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్లో సహకరించిన శాస్త్రవేత్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఇంతకుముందు డైరెక్టర్ కున్హికృష్ణన్, ప్రస్తుత డైరెక్టర్ శంకరన్‌లకు ఎప్పుడూ కృతజ్ఞురాలై ఉంటానన్నారు. ఇటువంటి ఉపగ్రహాలను రూపొందించడానికి మొదట శ్రీకారంచుట్టిన యుఆర్‌రావును ఆమె గుర్తు చేసుకున్నారు. శాటిలైట్ డైరెక్టర్‌గా సహచర శాస్త్రవేత్తలు రేయింబవళ్లు శ్రమించారని కొనియాడారు. మిషన్ డైరెక్టర్ ఎస్‌ఆర్ బిజు మాట్లాడుతూ అన్ని ఇస్రో సెంటర్లలో శాస్త్రవేత్తలు, ఉద్యోగులు సక్రమంగా పనిచేసిన కారణంగా ఇటువంటి విజయం దక్కిందని చెప్పారు. అన్ని దశలను సక్రమంగా అమర్చి సకాలంలో రాకెట్ ప్రయోగానికి సహకరించిన షార్ శాస్త్రవేత్తలు, అధికారులను ఆయన అభినందించారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్‌తో పాటు పలువురు ఇతర ఇస్రో కేంద్రాల డైరెక్టర్లు పాల్గొన్నారు.



శనివారం ఇస్రోలో ఆదిత్య ప్రయోగం వీక్షించేందుకు తరలివచ్చిన వేలమంది ప్రజలు

# 'ఆదిత్య' సక్సెస్

≫ దూరంలో ఉన్న భూమి, సూర్యుడి మధ్యలోని లాగ్రాంజ్-1పాయింట్ వద్ద హాలో కక్ష్యలో ఆదిత్య ఎల్1ను చేరుస్తారు. ఇందుకు 125 రోజులు అవసరమవుతుందని ప్రయోగ విజయానంతరం ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. ప్రస్తుతానికి అంతరిక్షంలోని నిర్దేశిత కక్ష్యలో క్షేమంగా ఆదిత్య ఎల్1 చేరిందని, ఇది తమకు ఒక ప్రత్యేకమైన ప్రయోగమని ఆయన చెప్పారు. శ్రీహరికోటలో శనివారం మధ్యాహ్నం ఆదిత్య ఎల్1 విజయవంతంగా అంతరిక్ష కక్ష్యలో విడిపోయిన తర్వాత మిషన్ కంట్రోల్ సెంటర్‌లోని శాస్త్రవేత్తలు చప్పట్లతో మోతమోగించారు. అసలు మొదటి, రెండవ, మూడవ దశలు విడిపోయినప్పుడు కూడా ఈ సారి జయజయధ్వానాలు వినిపించాయి. చంద్రయాన్ ప్రపంచ రికార్డు తర్వాత సూర్య పరిశోధనల కోసం చేసిన ఈ ప్రయోగం ప్రాథమికంగా విజయవంతం కావడంతో శాస్త్రవేత్తల ఆనందానికి హద్దుల్లేకుండాపోయాయి. సోమనాథ్‌ను కేంద్రమంత్రి జితేంద్రసింగ్ వెన్నుతట్టి అభినందించారు. ఇస్రో మాజీ చైర్మన్లు ఎఎస్ కిరణ్‌కుమార్, కె.రాధాకృష్ణన్, ఇతర సీనియర్ శాస్త్రవేత్తలు అక్కడే ఉండి ప్రయోగాన్ని వీక్షించారు.

**నాలుగో దశ ఉత్కంఠ భరితం**

పిఎస్ఎల్‌వి రాకెట్ నిర్మాణంలో నాలుగు దశలు ఉంటాయి. ఆదిత్య ఎల్1 ప్రయోగం తర్వాత మొదటి మూడు దశలు తక్కువ సమయంలోనే విజయవంతంగా ముగిసిపోయాయి. 10 నిమిషాల కన్నా ముందే ఈ మూడు దశలు క్షేమంగా విడిపోయాయి. అనంతరం నాలుగో దశ మొదలైంది. ఈ సారి రెండుమార్లు మిషన్‌ను కటాఫ్ ఆన్‌లు చేయడం వల్ల నాలుగో దశ ప్రయాణం కొంత ఆలస్యమైంది. ఇస్రో శాస్త్రవేత్తలు ముందుగానే ఈ విధంగా డిజైన్ చేశారు. అయితే గంటకు పైగా నాలుగో దశ నడవడం ఉత్కంఠకు దారితీసింది. రాకెట్ ప్రయోగానికి కొంతముందు నుంచి మిషన్ కంట్రోల్ సెంటర్‌ను చేరుకున్న ఇస్రో చైర్మన్ సోమనాథ్, ఇతర శాస్త్రవేత్తలు గంటన్నరకు పైగా ఒకేచోట రాకెట్ పయనాన్ని కంప్యూటర్ల తెరలపై వీక్షించారు. శ్రీహరికోటలో ఒకవైపు సోమనాథ్‌కు సన్మానాలు, సత్కారాలు జరుగుతుంటే మరోవైపు ఆదిత్య ఎల్1 విజయం తర్వాత ఆయనకు అభినందనల జల్లులు కురుస్తున్నాయి.

**సూర్య పరిశోధనల కోసమే**

అంతరిక్షంలో అతిపెద్దదైన సూర్య గ్రహంపై పరిశోధనల కోసమే ఇస్రో ఆదిత్య ఎల్1ను రూపొందించి ప్రయోగించింది. బెంగళూరులోని యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో దీన్ని రూపొందించారు. ఎప్పటినుంచో సూర్యుడిపై పరిశోధనల కోసం ఉపగ్రహాన్ని పంపించాలనుకున్న శాస్త్రవేత్తల కలలు ఇప్పటికి నిజమయ్యాయి. 2008లో మొదటి చంద్రయాన్, 2013లో మంగళయాన్, 2019లో చంద్రయాన్-2ను ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలు ఈ ఏడాది జూలైలో చంద్రయాన్-3ని, సెప్టెంబర్‌లో ఆదిత్య ఎల్1ను ప్రయోగించారు. రెండు నెలలు తిరగక ముందే సూర్య చంద్రుల పరిశోధనలకు ఇస్రో ఉపగ్రహాలను ప్రయోగించడం విశేషం. ప్రస్తుతం అంతరిక్షంలో ప్రవేశించిన ఆదిత్య ఎల్1 క్షేమంగా ఉందని, ఇక దాని సుదీర్ఘ ప్రయాణమే మిగిలి ఉందని ఇస్రో అధికారికంగా ప్రకటించింది. ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శాస్త్రవేత్తలను అభినందించారు. 125 రోజుల ప్రయాణం అనంతరం కనీసం ఐదేళ్లకు పైగా సూర్యుడిపై నిరంతర పరిశోధనలు చేస్తుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. సౌర రేణువులు, అయస్కాంత క్షేత్రాల అధ్యయనంతో పాటు ఫొటోస్పియర్, క్రోమోస్పియర్, కరోనా పొరలపై ఆదిత్య ఎల్1 పరిశోధన చేస్తుంది. సౌర తుపాన్‌ను ముందుగా గుర్తిస్తే భవిష్యత్ ప్రమాదాలను నివారించవచ్చని కూడా భావిస్తున్నారు. సూర్యుడి పొరలు, సౌర వాతావరణాన్ని ఆదిత్య ఎల్1లో అమర్చి పంపించిన ఏడు ఉపకరణాలు నిశితంగా పరిశోధిస్తాయి. ఈ ప్రయోగానికి 400 కోట్ల రూపాయలు వెచ్చించినట్లు తెలుస్తోంది.




శనివారం భోపాల్‌లో 'జన ఆశీర్వాద యాత్ర'ను ప్రారంభిస్తున్న ఎంపి సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తదితరులు

# 'ఒకే ఎన్నిక' కమిటీలో 8 మంది

≫ అయింది. హంగ్ సభ ఉన్నా, అవిశ్వాస తీర్మానం నడిపినా, పార్టీలు ఫిరాయించినా ఇలాంటి సంఘట నలకు ఆస్కారం ఉన్నా ఏకకాలం ఎన్నికలకు వీటిని రద్దుచేయవచ్చా అన్నది కూడా పరిశీలనచేస్తున్నారు. అంతేకాకుండా మొత్తం అన్ని ఎన్నికలకు కలిపి ఒకే ఓటరు గుర్తింపుకార్డు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. 1967వరకూ ఒకేసారి ఎన్నికలు నిర్వహించారు. నాలుగుపర్యాయాలు ఇలాగే ఎన్నికలు జరిగాయి. కొన్ని అసెంబ్లీలు ముందస్తుగా 1968-69లో రద్దుకావడంతో వేరువేరు ఎన్నికలు అనివార్యం అయ్యాయి. లోక్‌సభ కూడా మొదటిసారిగా 1970లో రద్దయి మధ్యంతర ఎన్నికలకు వచ్చింది. 1971లో ఈ ఎన్నికలు జరిగాయి. ఈ వన్‌నేషన్ వన్ ఎలక్షన్ అన్న విధానంపై కమ్యూనిస్టుపార్టీ జాతీయ కార్యదర్శి స్పందిస్తూ బిజెపికిఒకే దేశం ఒకే రాజకీయ పార్టీ అన్న ఆసక్తితో తహతహలాడుతోందని, ప్రతిపక్షం ఒకే వేదికపైకి ఇండియా బ్యానర్‌కిందకు రావడంతో ఆపార్టీకి కలవరంమొదలయిందని పేర్కొన్నారు.

# కాంగి'రేసు'లోకి నారీమణులు

≫ టికెట్లు ఆశించే పెంబి జెడ్పీటిసి జానకీబాయి, చారులత వంటి వారి మనస్సు చిన్న బుచ్చవద్దని కాంగ్రెస్ పార్టీలో గత తొమ్మిదిసంవత్సరాలుగా ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడిన వారిని గుర్తించాలని మహిళకాంగ్రెస్ నేతలు కోరుకుంటున్నారు. 223 ధర్నాలు, నిరసన ప్రదర్శనతలో గత రెండేళ్ళుగా తెలంగాణ మహిళా కాంగ్రెస్ క్షేత్రస్థాయిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానలపై పోరాడినామని ప్రజాప్రతినిధులుగా జనరంజకంగా చట్టసభల్లో రాణిస్తామని మహిళలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మహిళలతో పాటు బిసిలు కూడా తమకూ న్యాయమైన వాటా కావాలని అంటున్నారు. ముదిరాజ్ సామాజిక వర్గం అయితే మా ఓట్లు అధికంగా వున్నాయి కనీసం రెండు అసెంబ్లీ సీట్లు కేటాయించాలని కోరుతున్నారు. యువజన కాంగ్రెస్ యువతకు టికెట్లు ఆశిస్తున్నది. బిసిలు ఉదయ్‌పూర్ డిక్లరేషన్ అనుసరించి కనీసం 42 టికెట్లు ఇవ్వాలని అంటుంది. కొమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి వారు బిసిల కోసం తనస్థానం త్యాగం చేస్తానని ఊదారత వ్యక్తం చేశారు. అయితే ఫ్యామిలీ ప్యాకేజిలు అనేక సీనియర్ నాయకులు ముందు పెట్టడంతో ఇన్నాళ్ళు కాంగ్రెస్, దాని అనుబంధసంస్థల్లో పనిచేసిన మహిళలకు, బిసిలకు, యువతకు వారు ఆశించిన న్యామైన వాటా లభించడం కష్టంగానే మారింది. ఆదివారం సాయంత్రం పిఈసి సమావేశం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అధ్యక్షతన సాయంత్రం 4 జరుగబోతున్నది. పిసిసి స్క్రీనింగ్ కమిటీ సమావేశం చైర్మన్ మురళీధర్ సభ్యులు బాబాసిద్దిక్, జిగ్నేష్ మేవాని ఆధ్వర్యంలో సెప్టెంబర్ 6న జరుగబోతున్నది. 4వ తేది నుంచి మూడు రోజుల పాటు హైదరాబాద్‌లో స్క్రీనింగ్ కమిటీ మకాం వేయనున్నారు. మురళీధరన్ ముందుగా పిఈసిసభ్యులతో వన్ టూ వన్ సమావేశం నాలుగవ తేదిన చేయనున్నారు. సెప్టెంబర్ 5న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ మంత్రులు ఎంపిలతో సమావేశం అవుతున్నారు. 6న స్క్రీనింగ్‌కమిటీ కీలక సమావేశం జరుగుతుంది. తెలంగాణ పిఈసి ప్రతి నియోజక వర్గం నుంచి ముగ్గురుచొప్పున ఎంపికచేసి నివేదించాల్సి వుంటుంది. ఏఐసిసి అభ్యర్థులను నిర్ణయించే బాధ్యత తీసుకొంది. ప్రదేశ్ కాంగ్రెస్ కేవలం మూడు పేర్లు సూచించే వరకే పరిమితంఅవుతుందని పార్టీవర్గాలు అంటున్నాయి. సుమారు 50 అభ్యర్థుల పేర్లు తొలి జాబితాలో ప్రకటించే అవకాశం వుంది.

## వారం - వర్జ్యం

**3-9-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పుబ్బ
చవితి రా.10-54; రేవతి మ. 03-46
వర్జ్యం లేదు
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగం సంతృప్తినిస్తుంది. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు.

**వృషభం:** దేశాంతర ప్రయాణ సూచనలు ఉన్నాయి. బంధువులను కలుసుకుంటారు.

**మిథునం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. వ్యాపారులకు రుణాలు లభిస్తాయి.

**కర్కాటకం:** కుటుంబంలో మనస్పర్థలు. వృథా ఖర్చులు ఉంటాయి.

**సింహం:** రుణాలు తీరుస్తారు. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కన్య:** భాగస్వామ్య వ్యవహారాలు సానుకూలం. రుణాలు లభిస్తాయి.

**తుల:** ధన ప్రాప్తి. బంధు, మిత్రులతో మనస్పర్థలకు ఆస్కారం, ఓపికతో ఉండండి.

**వృశ్చికం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**ధనుస్సు:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. బంధువులను కలుస్తారు.

**మకరం:** రుణాలు తీర్చి ఊరట పొందు తారు. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**కుంభం:** రుణాలు చేయాల్సి వస్తుంది. సంయమనంతో వ్యవహరించడం మంచిది.

**మీనం:** ఆర్థికంగా బాగుంటుంది. శత్రువుల బాధలు సమసిపోతాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## 'ఆదిత్య ఎల్1' సక్సెస్‌పై సిఎం కెసిఆర్ హర్షం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్2:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శనివారంలో ఆదిత్య ఎల్1' ఉపగ్రహన్ని విజయవంతంగా ప్రయోగించడం పట్ల ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో అంతరిక్ష పరిశోధనా రంగంలో మరో కీలక మైలు రాయిని దాటింది అని సిఎంఅన్నారు. అంతరిక్షపరిశోధనా రం గంలో ప్రపంచానికి ఆదర్శంగా దేశ శాస్త్రవే త్తలు సాధిస్తున్న ప్రగతి, ప్రతి భారతీయుడు గర్వపడేలా చేసిందన్నారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్, శాస్త్రవేత్తలు, ఇతర సాంకేతిక సిబ్బందిని అభినందిస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ శుభాకాంక్షలు తెలిపారు.

## త్వరలోనే నల్లగొండ ఐటి హబ్ ప్రారంభం..

### ట్విట్టర్‌లో మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్2:** ఐటీ రంగాన్ని ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరించాలన్న తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నాలు అత్యంత వేగంగా కార్యరూపం దాలుస్తున్నాయని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. వరంగల్, ఖమ్మం, కరీంనగర్, మహబూబ్‌నగర్, సిద్దిపేట, నిజామాబాద్ తర్వాత మరో ద్వితీయ శ్రేణి నగరమైన నల్లగొండలో ఐటీ హబ్ ప్రారంభం కాబోతుందని తెలిపారు. మరికొద్ది వారాల్లోనే ఐటీ ప్రారంభిస్తామని ఆయన ట్వీట్ చేశారు. మంత్రి కెటిఆర్ సహకారంతో జిల్లా కేంద్రంలో రూ.98 కోట్లతో నిర్మితమైంది. తొందరలోనే ఐటీ హబ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇటీవల మెగా కొలువల మేళా కూడా నిర్వహించారు. తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్(టాస్క్) ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచే గాక మెదక్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి దాదాపు 15,316 మంది అభ్యర్థులు వచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఈ జాబ్ మేళాను ప్రారంభించి ఆయా కంపెనీల ప్రతినిధులు, హాజరైన యువతతో మాట్లాడా రు. అనంతరం ఐటీ టవర్‌లో ఉద్యోగాల కల్ప నకు తొలి దశలో 13 కంపెనీలు ముందుకు రాగా వివిధ విభాగాల్లో పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలకుతొలిదశలో 350 మందిని ఎంపిక చేశారు. ఉద్యోగాలకు ఎక్కువగాబీటెక్, ఎంబిఏ, డిగ్రీ పూర్తి చేసిన వారు పోటీ పడ్డారు.


కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న కొకైన్

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రూ.50 కోట్ల విలువైన కొకైన్ స్వాధీనం

### నిందితుడు అరెస్టు, సూట్ కేసు, మహిళలు వాడే హ్యాండ్ బ్యాగ్‌లో కొకైన్ తీసుకువచ్చిన వైనం

**శంషాబాద్ సెప్టెంబర్2,ప్రభాతవార్త :** శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో శనివారం రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు దాడి చేసి 50 కోట్ల రూపాయల విలువైన ఐదు కిలోల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్న ఘటన తీవ్ర సంచలనం రేపింది.సింగపూర్ నుండి హైదరాబాద్ మీదుగా ఢిల్లీకి తరలిస్తున్న మత్తుమందును అధికారులు చాకచక్యంగా పట్టుకున్నారు.నిందితుడు సూట్ కేసులో,మహిళలు ఉపయోగించే హ్యాండ్ బ్యాగ్‌లో కొకైను దాచి తీసుకొని వస్తున్నట్లు ఒక్క సమాచారం అందడంతో రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు వల పన్ని పట్టుకున్నారు.సింగపూర్ నుండి వచ్చిన విమానంలో ఢిల్లీ వెళ్లాల్సిన యువకుడిని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.అతని వద్ద ఉన్న లగేజిని క్షుణ్ణంగా తనిఖీ చేయగా సూట్ కేసుతో పాటు మహిళలు ఉపయోగించే హ్యాండ్ బ్యాగ్, బ్యాగులో కొకైన్ ఎన్నో బ్రౌన్ కలర్ ప్లాస్టర్ ప్యాక్ చేసి తీసుకొని వస్తున్నట్లు గుర్తించారు. కొకైను అతని వద్ద స్వాధీనం చేసుకున్నారు.అంతర్జాతీయ మార్కెట్లో దాని విలువ 50 కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా వేశారు. నిందితుడిని జ్యుడిషియల్ కస్టడికి పంపించారు.

# వీడిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దీప్తి హత్య కేసు

### దీప్తి హత్యకేసులో చందన, ఆమె ప్రియుడు ఉమర్ హంతకులు
### ఐదుగురిపై కేసు నమోదు
### 70 తులాల బంగారం, రూ.1.20 లక్షలు నగదు స్వాధీనం
### నిందితులు రిమాండ్‌కు తరలింపు
### జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ భాస్కర్, స్వాధీనం చేసుకున్న నగదు,బంగారం దృశ్యం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** దీప్తి హత్యకేసులో చందన,ఆమె ప్రియుడు ఉమర్ హంతకులని,5 గురిపై కేసు నమోదు చేసినట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కోరుట్లలో కలకలం రేపిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ దీప్తి హత్యకేసును పోలీసులు 5 రోజుల్లోనే చేధించడంతో ఎస్పీ భాస్కర్ పోలీసులను అభినందించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం ఎస్పీ ఎగ్గడి భాస్కర్ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ భాస్కర్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో నివాసముంటున్న శ్రీనివాస్ రెడ్డి ఆంధ్ర ప్రాంతం నుండి 20 సంవత్సరాల క్రితం వచ్చి వ్యాపారం చేసుకుంటున్నాడు.శ్రీనివాస్‌రెడ్డికి బంక దీప్తి,బంక చందన కుమార్తెలు ఉన్నారన్నారు.బంక చందన 2019లో హైదరాబాద్‌లో ఓ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ జాయిన్ అయ్యారు.రెండేళ్ల తర్వాత డిటెయిన్ అయ్యారు.అదే కాలేజిలో చదివిన హైదరాబాద్‌కు చెందిన ఉమర్ షేక్ సుల్తాన్ చందనకు పరిచయమయ్యారు. పరిచయం ప్రేమగా మారి పెళ్లి చేసుకుందాం మనుకున్నారు.గత నెల 19న ఉమర్ కోరుట్ల వచ్చి బంక చందనతో పెళ్లి విషయం మాట్లాడారు. ఇద్దరం లైఫ్‌లో సెటిల్ కాలేదు.పెళ్లి చేసుకోవాలంటే డబ్బులు కావాలని ఉమర్ చెప్పి హైదరాబాద్ వెళ్లిపోయాడు అన్నారు.ఆ తరువాత ఉమర్‌కు కాల్ చేసి చందన ఇంట్లో ఎవరూ లేరూ మా అమ్మనాన్న ఆంధ్రలో శుభకార్యానికి వెళ్లారు నేను మా అక్క మాత్రమే ఉన్నాం,కోరుట్ల రావాలని కోరింది.దీంతో ఉమర్ గత నెల 28వ తేది ఉదయం కోరుట్లకు చేరుకున్నాడు.పథకం ప్రకారం చందన దీప్తికోసం వోడ్కా,బ్రీజర్ తెప్పించింది. సోమవారం రాత్రి తండ్రి శ్రీనివాస్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడిన తర్వాత అక్కతో కలిసి వోడ్కా తాగి పడుకుంది.దీప్తి నిద్రలోకి జారుకున్న తర్వాత ఉమర్‌కు ఫోన్ చేయడంతో ఇంటికి వచ్చాడు. చందన,ఉమర్ కలిసి ఇంట్లో బీరువాలో ఉన్న నగదు, బంగారం తీస్తుండగా దీప్తి చూసి కేసు వేసింది.దీప్తి మెడకు చున్నీ చుట్టి వెనక్కి లాగారు.అయినా అరుస్తుండటంతో ఉమర్,చందన గట్టిగా పట్టుకొని దీప్తి ముఖానికి చున్నీ చుట్టి,మూతి,ముక్కుకు ప్లాస్టర్ వేశారు.10 నిమిషాల తర్వాత ఆమెలో చలనం లేదు.ఆ తర్వాత ఇంట్లో ఉన్న రూ.1.20 లక్షలు నగదు,70 తులాల బంగారం తీసుకొని ఇంటి నుంచి వెళ్లిపోయారు.వెళ్లిపోయే ముందు మూతికి చుట్టిన ప్లాస్టర్ తీసేసి సహజ మరణంగా చిత్రీకరించారు.ఆ తర్వాత హైదరాబాద్ వెళ్లిపోయారు. హైదరాబాద్‌లో ఉమర్ స్వంత ఇంటికి వెళ్లారు.అక్కడి నుండి నాగ్‌పూర్ వెళ్లి స్థిరపడేందుకు బయల్దేరారన్నారు.ఈ ప్రేమ వ్యవహారం ఉమర్ తల్లిదండ్రులు,మిత్రులకు తెలుసు,కానీ అమ్మాయి చందన తల్లి తండ్రులకు తెలియదు అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఆర్మూర్ రోడ్డులోని బాల్కొండ రూట్‌లో వెళుతున్నట్లు సమాచారం మేరకు శనివారం ఉదయం నిందితులను అరెస్టు చేసి విచారించామన్నారు. ఈ కేసులో ఎ1 చందన,ఎ2 ఉమర్ షేక్ సుల్తాన్(ఆ..గుట్ట (ప్రగతిభవన్,హైదరాబాద్),అతని తల్లి సయ్యద్ అలియా,షేక్ ఆసియా ఫాతిమా,హాఫీజ్‌ను అరెస్టుచేశామన్నారు.నిందితుల నుంచి నగదు,బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామని అన్నారు.కోరుట్ల డిఎస్పి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో 5పోలీస్ టీంలను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానంతో హత్య కేసును త్వరగా చేధించామని ఎస్పీ పేర్కొన్నారు.కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ భాస్కర్ అభినందించారు.ఈ సమావేశంలో కోరుట్ల డిఎస్పీ రవీందర్‌రెడ్డి,సిఐ ప్రవీణ్‌కుమార్, కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్ ఎస్సైలు కిరణ్, చిరంజీవి, కిరణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.



## జడ్చర్లలో భారీమొత్తంలో గంజాయి పట్టివేత

### విశాఖ నుంచి మహారాష్ట్రకు తరలిస్తున్న ముఠా

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** అక్రమంగా తరలిస్తున్న రూ.కోటి విలువ చేసే గంజాయిని టాస్క్‌ఫోర్స్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్న సంఘటన మహబూబ్‌నగర్‌జిల్లా జడ్చర్ల మండల పరిధిలోని నక్కలబండ తండాసమీపంలో 167వ జాతీయ రహదారిపై చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే గంజాయిని తరలిస్తున్న లారీ, కారును జడ్చర్ల సమీపంలో నేషనల్ హైవేపై అదుపులోకి తీసుకున్నారు. మహారాష్ట్రకు చెందిన ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ లారీలో భారీ మొత్తంలో గంజాయి సంచులను గుర్తించారు. పట్టుబడ్డ గంజాయిని నార్కొటిక్ ఎస్పీ సహకారంతో స్థానిక పోలీసులు తూకం వేయించారు. 207కిలోల బరువు ఉంటుందని, మొత్తం దాని విలువ రూ.కోటి వరకు ఉండవచ్చని అధికారులు చెబుతున్నారు. గంజాయిని విశాఖపట్నం నుంచి లారీలో మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు గుర్తించారు. ఇదిలా ఉండగా గంజాయిని ఇదే మార్గంలో తరుచూ తరలిస్తున్నారని పక్కా సమాచారంతో నార్కొటిక్ ఎస్పీ సునీత తమ బృందాలతో మెరుపుదాడి చేసి గంజాయి ముఠా సభ్యులను పట్టుకున్నారు. పట్టుబడ్డ లారీని, కారును జడ్చర్ల సమీపంలోని పోలీస్ శిక్షణాకేంద్రానికి తరలించారు. పట్టుబడ్డ గంజాయిని స్థానిక పోలీసులసహకారంతో జడ్చర్లకోర్టులో ప్రవేశపెట్టి హైదరాబాద్‌లోని నార్కోటిక్ కార్యాలయానికి తరలించనున్నట్లు తెలిపారు. జడ్చర్లలో భారీ మొత్తంలో గంజాయిపట్టుబడడంతో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది.

## బలరామ్ రాహుల్ సింగ్ హత్య కేసులో ఎనిమిదిమంది నిందితుల అరెస్ట్

**మైలార్‌దేవ్‌పల్లి,సెప్టెంబరు 2 ప్రభాతవార్త :** హైదర్‌గూడ సెల్రబిటీ జిమ్ సెల్లార్‌లో గత నెల నెల 29వ తేదీన దారుణ హత్యకు గురైన బలరామ్ రాహుల్ సింగ్ హత్య కేసులో రాజేంద్రనగర్ పోలీసులు ఎనిమిది మంది నిందితులను అరెస్ట్ చేశారు.రాహుల్ సింగ్‌కు తన సమీప బంధువులతో ఏర్పడిన ఆస్తి వివాదాలు కారణంగానే వినోద్ సింగ్,గోపీ కిషన్ సింగ్‌లు సుఫారి ఇచ్చి హత్య చేయించారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్‌రెడ్డి విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. మణికొండ ఫ్రెండ్స్ కాలనీకి చెందిన బలరామ్ రాహుల్ సింగ్ (25)కు తమ సమీప బంధువులైన షేక్‌పేట్‌కు చెందిన వినోద్ సింగ్,(25) గోపీ కిషన్ సింగ్ (27)లతో ఆస్తి వివాదాల గొడవలు జరుగుతున్నాయి. కాగా భూముల పంపకాల్లో రాహుల్ సింగ్ వినోద్ సింగ్,గోపీ కిషన్ సింగ్‌లకు వాటా ఇవ్వటానికి నిరాకరించాడు.ఎలాగైనా రాహుల్ సింగ్‌ను హత్య చేయాలని వారిద్దరు పథకం వేశారు.రాహుల్ సింగ్‌ను హత్య చేయించటానికి టోలిచౌక్‌కు చెందిన రియల్ ఎస్టేట్ బ్రోకర్ అక్బర్‌కు వారు 15 లక్షల రూపాయలు ఇవ్వటానికి ఒప్పందం కుదుర్చుకుని అడ్వాన్స్‌గా పది లక్షల రూపాయలు చెల్లించారు.గత నెల 29వ తేదీ సాయంత్రం ఆరున్నర గంటల సమయంలో రాహుల్ సింగ్ హైదర్‌గూడలోని సెల్రబిటీ జిమ్ సెల్లార్‌లో ఉన్న తన ద్విచ క్ర వాహనం కోసం వచ్చిన సమయంలో అక బ్బర్‌తో పాటు టోలిచౌక్ ప్రాంతానికి చెంది,సయ్యద్ షెహబాజ్ (30),సయ్యద్ ఇర్ఫాన్ (28),మెహబూబ్(30),మహ్మద్ మాజిద్ (25), అఫ్సర్ ఫాషా (28)లు కలిసి అతి కిరాతంగా హత్య చేశారు.రాహుల్ సింగ్ సంఘటన స్థలంలోనే మృతి చెందాడు.పరారీలో ఉన్న ఎనిమిది మంది నిందితులను


మీడియా సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడిస్తున్న రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్‌రెడ్డి

పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.నిందితుల వద్ద నుంచి క్వాలిష్ వాహనం,సూ ్కటీ,మొబైల్ ఫోన్లు,హత ్యకు ఉపయోగించిన పెప్పర్ స్ప్రేలతో పాటు లక్షా యాభై వేల రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ విలేకర్ల సమావేశంలో రాజేంద్రనగర్ ఎసిపి గంగాధర్,సిఐ నాగేంద్రబాబు,డిఐ సైదులతో పాటు ఎస్ఐలు పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న తెలంగాణ సాహిత్య అకాడమి తొలి అధ్యక్షుడు డాక్టర్ నందిని సిధారెడ్డి

## ప్రభుత్వాలకు మనసుంటే మాతృభాష అమలు సాధ్యమే

### తెలంగాణ సాహిత్య అకాడెమి తొలి అధ్యక్షుడు డాక్టర్ నందిని సిధారెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** ప్రభుత్వాలకు మనసుంటే మాతృభాష అమలు సులువు సాధ్యమేనని తెలంగాణ సాహిత్య అకాడమి తొలి అధ్యక్షుడు, సుప్రసిద్ధ కవి డాక్టర్ నందిని సిధారెడ్డి అన్నారు. శనివారం రాత్రి అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయంలోని విశ్వనాథసత్యనారాయణ కళామందిరంలో తెలుగు భాషా చైతన్యసమితి, లక్ష్యసాధన ఫౌండేషన్, పాలడుగు నాగయ్య కళావేదిక నిర్వహణలో భాషా ఉద్యమకారులు గిడుగు రామమూర్తి, ప్రజాకవి కాళోజీ నారాయణరావుల జయంతి సందర్భంగా 'మాతృ భాష అమలు సాధ్యాసాధ్యాలు' అంశంపై సదస్సు కవి రామకృష్ణ చంద్రమౌళి అధ్యక్షతన జరిగింది.ముఖ్యఅతిథిగా డాక్టర్ నందిని సిధారెడ్డి పాల్గొని ప్రసంగించారు. వ్యవహారిక భాషకు తొలిసారి పిడుగులా గళమెత్తిన గిడుగురామమూర్తి కాగా, తెలంగాణ మాండలిక వునికి కోసం ఉద్యమించిన వ్యక్తి కాళోజీ నారాయణరావు అని అన్నారు. ప్రభుత్వం మాతృభాషలో చదివేవారికి అదనపు మార్కులు, ఉద్యోగాలలో 20శాతం కేటాయింపు వంటి చ్యలు చేపడితే తెలుగు భాషను అమలు చేయడం సాధ్యమేనని అన్నారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ వ్యవహారిక భాష, అధికార భాష ప్రామాణిక భాషఇలా ఉన్నాయని, వీటిని పరిశీలించాలని అన్నారు. సరోజినిదేవి, గంట మనోహర్‌రెడ్డి పాల్గొనగా ప్రభుత్వ అధ్యాపకులు మండల గురునాథం, సి.నారాయణస్వామిలను ఈ సందర్భంగా సత్కరించారు. నిర్వాహక సంస్థ అధినేత బడేసాబ్ స్వాగతం పలికిన ఈ సభలో డాక్టర్ నాగేశ్వరరావు 'సినారె కవిత'ను, కామేశ్వరరావు స్వీయ కవితను మధురంగా చదివారు.

## పాఠశాల విద్యలో 54 మంది ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

### 5న అవార్డుల ప్రదానం
### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది. అందులో భాగంగా పాఠశాల విద్యలో మొత్తం 54 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. వారిలో గెజిటెడన హెడ్మాష్టర్స్, స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్‌తోపాటు, ప్రత్యేక కేటగిరీలో కలిపి మొత్తం 54 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. వారికి ఈ నెల 5న ఉపాధ్యాయ దినోత్సవం రోజున అవార్డుతోపాటు నగదు బహుమతిని ప్రధానం చేయనున్నారు. మొదటి కేటగిరీలో గెజిటెడ్ హెడ్మాష్టర్స్‌లో 10 మంది ఉన్నారు. వారిలో వారిలో ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ నుంచి ఉన్నారు. సెకండ్ కేటగిరీలో స్కూల్ అసిస్టెంట్స్ ఉన్నారు. 20 మందిని ఎంపిక చేశారు. మూడో కేటగిరిలో ఎస్‌జీటీలు ఉండగా 11 మందిని ఎంపిక చేశారు. ఒకరు డైట్ లెక్చరర్ ఉన్నారు. మరో 12 మంది ప్రత్యేక కేటగిరీలో వారు ఉన్నారు.

## 5 నుంచి సమ్మెటీవ్ అసెస్‌మెంట్-1 పరీక్షలు

### 11 వరకు కొనసాగింపు.. 30న ఫలితాల వెల్లడి
### షెడ్యూల్ జారీ చేసిన పాఠశాల విద్యా శాఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 5 నుంచి 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు సమ్మెటీవ్ అసెస్‌మెంట్(ఎస్‌ఏ)-1 పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షలు ఈ నెల 11తో ముగియనున్నాయి. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఉదయం 9.30 గంటల నుంచి 12 గంటల వరకు.. 6వ తరగతి 7వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి 12.45 గంటల వరకు జరుగుతాయి. 8వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు జరుగుతాయని.. ఇక 9,10వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. ఎస్‌ఏ-1 ఫలితాలను అక్టోబర్ 30న ప్రకటించాలని పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ పాఠశాల విద్య డైరక్టర్ జిల్లా విద్యాశాఖాధికారుల(డీఈవో)కు ఆదేశాలు జారీ చేశారు. నవంబర్ 1న పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌ను నిర్వహించాలని సూచించారు.

## కేంద్ర ఉద్యోగులకు 45% డిఏ

### జీతాలు, పెన్షన్లు సెప్టెంబరులో పెరుగుదల

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఏడో వేతన కమిషన్ జీతాలు, సిఫారసులు అమలవుతుండటంతో సెప్టెంబరులో జీతాలుపెరుగుతాయన్న అంచనాలు పెరిగిపోయాయి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు మూడు శాతం డిఏ పెంపు ఉంటుందని, మొత్తంగా 45శాతం డిఏ ఉంటుందని ఉద్యోగ సంఘాలు చెపుతున్నాయి. ఉద్యోగులు, పెన్షనర్లకు డిఏను నెలవారీ వచ్చిన వినియోగదారులధరలసూచీ, పారిశ్రామిక కార్మికులసూచీ ఆధారంగా లేబర్ బ్యూరో నిర్ణయిస్తుంది. ఇటీవలి గణాంకాలతో అఖిలభారత ధరలసూచీ గత జులైలో విడుదలయింది. 3.3శాతంపెరిగి 139.7 పాయింట్లకు చేరింది. ఒకనెల శాతం మార్పులు 2.42శాతం పెరుగుదలను సూచిస్తుంది. గత ఏడాది పెరుగుదలతో పోలిస్తే 0.90శాతంగా ఉంటుంది. కరువుభత్యం ఉద్యోగులకు, డియర్‌నెస్ రిలీఫ్ పెన్షనర్లకు వర్తింపచేస్తారు. జనవరి, జులై నెలల్లో వీటిని సర్దుబాట్లు చేస్తారు. అఖిలభారత రైల్వేమెన్ ఫెడరేషన్ గతంలో నాలుగుశాతం డిఏ పెరుగుదలను డిమాండ్‌చేసింది. అయితే వాస్తవానికి 3శాతంమాత్రమే ఉంటుంది. మొత్తంగా డిఏ45శాతానికి చేరుతుందని తెలుస్తోంది. ఆర్థికశాఖ లోని వ్యయ విభాగం ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు రూపొందిస్తోంది. ఆర్థికభారం, వ్యయం ఎంతవుతుందన్న అంశంపై కేంద్ర కేబినెట్ ఆమోదంకోసం పంపిస్తుంది. ప్రస్తుతం కోటిమందికిపైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు 42 శాతం డిఏను పొందుతున్నారు. చివరిసారిగా గత మార్చిలో నాలుగు శాతంపెంచింది. దీనితో మొత్తం డిఏ 42శాతానికి పెరిగింది. ప్రస్తుత ద్రవ్యోల్బ ణరేటు ఆధారంగా ఉద్యోగులు, నిపుణులు 4శాతంపెరుగుదల ఉంటుందని అంచనా వేసారు. అయితే కొన్ని రాష్ట్రాలు మధ్యప్రదేశ్, ఒడిశా, కర్ణాటక, జార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌లు ఇప్పటికే తమ ఉద్యోగులకు డిఏను పెంచాయి. ఏడాది వినియోగరంగ పారిశ్రామిక వర్కర్ల ధరలసూచీ సగటు ఆధారంగా డిఏను నిర్ణయిస్తారు. ప్రతి ఏటా జనవరి, జులై నెలల్లో డిఏను పెంచుతుం టాయి. వీటి ప్రకటనలను కూడా అధికారికంగా మార్చి,సెప్టెంబరునెలల్లో చేస్తారు. 2006లోనే కేంద్ర ప్రభుత్వం డిఏ, డిఆర్ లెక్కింపును సవరించింది.

## జీవో 58, 59 కింద పేద, మధ్యతరగతి వారికి ఉచితంగా క్రమబద్ధీకరించాలి

### ప్రాంతానికొక క్రమబద్ధీకరణ రుసుం నిర్ణయించడం సరైంది కాదు
### సీపీఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, సెప్టెంబరు2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జీవో నంబర్ 58, 59 కింద ఎలాంటి రుసుం లేకుండా పేద, మధ్యతరగతి ప్రజలకు భూములు, ఇండ్ల క్రమబద్ధీకరణ చేపట్టాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రుసుం చెల్లించలేని పేద, మధ్యతరగతి ప్రజల ఇండ్లను కూల్చివేయడం అన్యాయమని మండిపడ్డారు. ప్రభుత్వానికి ఒక పాలసీ లేకుండా క్రమబద్ధీకరణ రుసుం ప్రాంతానికి ఒక రేటును నిర్ణయించారని మండిపడ్డారు. జీవో 59 కింద అధిక క్రమబద్దీకరణ రుసుం చెల్లించనందుకు శనివారం బాచుపల్లి మండల పరిధిలోని ఇండ్లను కూల్చివేస్తామని తహశీల్దార్ బృందం హెచ్చరికలు చేయడాన్ని కూనంనేని తీవ్రంగా ఖండించారు. 15 సంవత్సరాలుగా ఇంద్రన్న కాలనీలో నివాసం ఉంటున్న పాలబిందెల శ్రీనివాస్‌కు ఆయనకున్న 120 గజాల స్థలంకు అధికమొత్తం అంటే రూ. 15,75,000 కట్టలేని కారణంగా రెవెన్యూ అధికారులు ఇంటి గేటు, గోడను కూలగొట్టారని..అప్పటికే గిఫ్ట్ రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నా డని.. వాటిని ఏమీ అధికారులు పట్టించుకోకుండా దౌర్జన్యానికి పాల్పడుతున్నారని సాంబశివరావు మండిపడ్డారు. చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములను కబ్జాచేస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, పేదవారి ఇండ్ల క్రమబద్దీకరణకు అధిక మొత్తంలో రుసుం చెల్లించాలని ఇబ్బందులకు గురి చేయడం తగదని కూనంనేని హెచ్చరిం చారు. వెంటనే జీవో నంబర్ 58, 59 ప్రకారం పేదలకు ఎలాంటి రుసుం లేకుండా ఉచితంగా క్రమబద్ధీకరణ చేపట్టాలని కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## పల్లా గోబ్యాక్ అంటూ నినాదాలు

### అర్ధనగ్న ప్రదర్శనలో ముత్తిరెడ్డి
### జనగామలో ముదిరిన బీఆర్ఎస్ టికెట్ వార్

**జనగామ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :** జనగామలో బీఆర్ఎస్ టికెట్ వార్ రోజురోజుకు ముదురుతోంది. ఇప్పటికే యుద్ధవాతావరణం నెలకొనగా ఏ నిముషానికి ఏమవుతుదోననే టెన్షన్ వాతావరణం జనగామ బీఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు. ప్రస్తుతం జనగామలో ముత్తిరెడ్డి, పల్లా, పోచంపల్లి వర్గాలుగా బీఆర్ఎస్ వీడిపోయి ఉంది. ఐతే పల్లా తనకే టికెట్ కన్ఫాం అంటూ జనగామలో చక్రం తిప్పుతున్నాడని, ఈ క్రమంలో ముత్తిరెడ్డి వర్గీయులపై కేసులు పెడుతున్నారంటూ వనివారం పలువురు నాయకులతోపాటు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి రోడ్డెక్కారు. స్వయంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి రోడ్డుపైకి వచ్చి నిరసనకు దిగారు. దళిత ద్రోహి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు. అంతేకాదు.. ఎమ్మెల్యే రోడ్డుపై షర్ట్ విప్పి అర్ధనగ్న ప్రదర్శన చేశారు.


తెలంగాణ ప్రభుత్వం
**మందమర్రి మునిసిపాలిటీ కార్యాలయం, మంచిర్యాల జిల్లా**
టెండర్‌లు కోరుతూ ప్రకటన

టెండర్ ప్రకటన నం.E1/4/mm/mplty/2023-24, తేది: 02.09.2023, మందమర్రి మునిసిపాలిటీ మునిసిపల్ కమిషనర్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన పైన పేర్కొన్న నం. ప్రకారం, అర్హులైన సివిల్ కాంట్రాక్టర్లు మరియు సంస్థల నుండి (8) నం. పనులు పట్టణ ప్రగతి, మునిసిపల్ సాధారణ నిధులు మరియు 15వ FC గ్రాంట్‌ల క్రింద రూ.35.61 లక్షల విలువ పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్లు కోరుతున్నారు. ఏ ఇతర తదుపరి వివరాలకైనా, మందమర్రి మునిసిపల్ కమిషనర్/మునిసిపల్ ఇంజనీర్, ఫోన్ నం.9849971283/9849986750 (లేదా) వెబ్‌సైట్ www.telangana eprocurement.gov.in సంప్రదించండి.
సం/- కమిషనర్, మందమర్రి మునిసిపాలిటీ
DIPR.No.6091-PP/CL/Advt/1/2023-24, తేది: 02.09.2023

తెలంగాణ ప్రభుత్వం
**నీటిపారుదల శాఖ**
పర్యవేక్షక ఇంజనీరు, ఇరిగేషన్ సర్కిల్-2, నాగర్‌కర్నూల్
**సవరణ**

ఈ దిగువ పనుల టెండర్ కోసం. క్ర.సం.1) టెండరునోటీసు నం. 02/SE/2023-24, 2) 03/SE/2023-24. పనిపేరు: 1) పి.ఆర్.యల్.ఐ.యస్- వి.యం.సి.- ప్యాకేజి నెం.1-వేంకటాద్రి మెయిన్ కెనాల్ యొక్క తవ్వకం,కట్ట ఏర్పాటు మరియు సీఎం & సిడి పనులు కి.మీ. 0.000 నుండి కి.మీ. 75.000 వరకు. 2) పి.ఆర్.యల్.ఐ.యస్-వి.యం.సి & యల్.యల్.సి.-ప్యాకేజి నెం.2-వేంకటాద్రి మెయిన్ కెనాల్ యొక్క తవ్వకం, కట్ట ఏర్పాటు మరియు సీఎం & సిడి పనులు కి.మీ. 75.000 నుండి కి.మీ 149.635 మరియు దిగువ స్థాయి కాలువ కి.మీ. 0.000 నుండి కి.మీ. 28.960 వరకు. అంచనా విలువ రూ.కోట్లలో: రూ.1) 454.56. 2) 399.81. పై పనులకు టెండర్లను స్వీకరించు ప్రారంభ తేది:04.09.2023@ 11.00AM. పై పనులకు టెండర్లను స్వీకరించు చివరి తేది: 19.09.2023 @ 4.30PM. గమనిక: మిగతా వివరములకు www.tender.telangana.gov.in (or)www.eprocurement.gov.in వెబ్‌సైట్ నందు చూడగలరు.
సం/- పర్యవేక్షక ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్ నెం.2, నాగర్‌కర్నూల్.
DIPR.No.6121-PP/CL/Advt/1/2023-24 తేది: 02.09.2023

తెలంగాణ ప్రభుత్వం
**శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానం, కాళేశ్వరం గ్రా, మహదేవపూర్ మం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా.**
ఆర్.సి.నెం.20/2023, **సీల్డ్ టెండర్-కం-బహిరంగ వేలం ప్రకటన-2** తేది: 01.09.2023

ఈ దేవస్థానం యొక్క లైసెన్సు హక్కుల కొరకు తేది: 12.09.2023 ఉదయం: 10.00గం.ల నుండి ఈ దిగువ ప్రకారం దేవస్థాన కార్యాలయం వద్ద సీల్డ్ టెండర్-కం-బహిరంగ వేలములు నిర్వహించబడును. క్ర.సం.1. పాట వివరము, షాపు నెంబర్: టెండకాయలు, పూజా సామాగ్రి అమ్ముకొను హక్కు 4. 2) పూలు, పూలదండలు అమ్ముకొను హక్కు 3)కూల్ డ్రింక్స్ మరియు మిఠాయి షాప్ నడుపుకొనే హక్కు -. 4) పాదరక్షలు, లగేజి బ్యాగులు భద్రపరుచు హక్కు-. 5) సులభ్ కాంప్లెక్స్ నడుపుకొనే హక్కు -.6) షాపు నెంబర్ 1 నడుపుకొను హక్కు, పాత కాంప్లెక్స్ నం.1. 7) షాపు నెం.2 నడుపుకొను హక్కు, పాత కాంప్లెక్స్ నెం.2. 8) బేకరి మరియు టీ స్టాల్ నడుపుకొనే హక్కు, కొత్త కాంప్లెక్స్ నం.3. టెండర్ షెడ్యూలు ధర: 1 నుండి 8 వరకు: రూ.250/-. కాలపరిమితి క్ర.సం.: 1 నుండి 5 వరకు: 01.10.2023 నుండి 30.09.2024. క్ర.సం. 6 నుండి 8 వరకు: 01.10.2023 నుండి 30.09.2025 (2 సం.లు). EMD/డిపాజిట్ రూ.లు: 1) రూ.2,00,000/-. 2) రూ.1,50,000/-. 3) రూ.1,00,000/-. 4) రూ.50,000/-. 5) రూ.30,000/-. 6) రూ. 50,000/-. 7) రూ.50,000/-. 8) రూ.50,000/-. 1) సీల్డ్ టెండరు దరఖాస్తు తీసుకొను చివరి తేది: 11.09.2023 సా.5.00గం.ల వరకు. 2) సీల్డ్ టెండర్ తేది: 12.09.2023 ఉదయం 11.30గం.ల వరకు స్వీకరించబడును. 3) సీల్డ్ టెండర్ ధరావత్తు EO, SKMSD వారి పేరున తీసిన డి.డి. లేదా తాత్కాలిక నగదు రశీదు జతపరచవలెను. 4) పాట పూర్తయిన వెంటనే హెచ్చు పాటదారుడు పూర్తి డబ్బు చెల్లించవలెను. లేనిచో రెండవ హెచ్చు పాటదారుకు నెగోషియేషన్ ద్వారా ఇవ్వబడును. తదుపరి హెచ్చు పాటదారు డిపాజిట్ అపరాధ రుసుము క్రింద దేవస్థానం ఖాతాలో జమచేయబడును. 5) మిగతా షరతులు టెండర్ షెడ్యూల్‌లో పొందుపరచబడును.
DIPR.No.6094-PP/CL/Advt/1/2023-24 తేది: 02.09.2023 సం/-. కార్యనిర్వహణాధికారి


## ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్ అధ్యక్షుడిగా నటుడు మాధవన్



**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీఐఐ) అధ్యక్షునిగా బాలీవుడ్ నటుడు ఆర్ మాధవన్ నియమితులయ్యారు.అంతేకాకుండా ఇనిస్టిట్యూట్ పాలకమండలి (గవర్నింగ్ కౌన్సిల్) చైర్‌పర్సన్‌గాకూడా వ్యవహరించనున్నారు. ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇనిస్టి ట్యూట్ లో 12మంది నామినీలుఉన్నారు. వారిలో 8మంది పర్సన్స్ ఆఫ్ ఎమినెన్స్ కేటగిరీ కింద నామినేట్ కాగా, 4 గురు ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్ పూర్వ విద్యార్థులు. ఈ మేరకు కేంద్ర సమాచార మరియు ప్రసార మంత్రి త్వశాఖ మాధవన్‌ను నామినేట్ చేస్తూ నిర్ణయించింది. దీనికి సంబంధించి శనివారం ఉత్తర్వులు విడుదల చేసింది. మాజీ ప్రెసిడెంట్ డైరక్టర్ శేఖర్‌కపూర్ పదవీ కాలం ఈ ఏడాది మార్చి 3వ తేదీతో ముగిసింది. అప్పటి నుండి ఈ పదవి ఖాళీగా ఉండిపోయింది. కాగా మాధవన్ యొక్క రాకెట్రీ ది నంబి ఎఫెక్ట్ 2021 సంవత్సరానికి ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో జాతీయ అవార్డును గెలుచుకున్న కొద్దిరోజుల తర్వాత ఈ నియామకం జరగడం విశేషం.ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా అధ్యక్షునిగా మాధవన్ నియమితులైన నేపథ్యంలో ఆయనకు కేంద్ర సమాచార మరియు ప్రసారశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ ఒక ప్రకటనలో అభినందనలు తెలియ చేశారు. మీ అపారమైన అను భవం, బలమైన నీతి ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియాను సుసంపన్నం చేస్తుందని, అంతేకాకుండా సానుకూల మార్పులను సైతం తీసు కువస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇనిస్టిట్యూట్‌ను ఉన్నత స్థాయికి తీసుకెళతాయని తాను ఖచ్చితంగా నమ్మకంతో ఉన్నట్లు పేర్కొన్నారు.

## పేదల గుడిసెలను తగలబెట్టడం దుర్మార్గం

### దాడిచేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి
### సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలంలోని బాబురావుపేట శివారు ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలను తగలెట్టడం అత్యంత దుర్మార్గమైన చర్య అని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మండిపడ్డారు. గుడిసెలను తగులబెట్టడమే కాకుండా మహిళలపై దౌర్జన్యం చేసి దాడిచేయడాన్ని తమ్మినేని తీవ్రంగా ఖండించారు. బాబూరావుపేట శివారులో ఉన్న ప్రభుత్వ, అసైన్‌మెంట్ భూమిలో ఇళ్లులేని నిరుపేదలు 1600 కుటుంబాలు గుడిసెలు వేసుకొని గత కొన్ని నెలలుగా నివాసముంటున్నారని తమ్మినేని గుర్తు చేశారు. ఈ భూమిని మోసపూరితంగా పట్టాచేసుకున్న కబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కుమ్మక్కై శనవారం ఉదయం కిరాయి గుండాలను పంపి ట్రాక్టర్లతో గుడిసెలను కూల్చి పెట్రోల్ పోసి తగలబెట్టించారని తమ్మినేని వీరభద్రం మండిపడ్డారు. అడ్డువచ్చిన వారిని కులంపేరుతో దూషించి, కర్రలతో దాడి చేసి, మహిళలు ప్రాధేయపడినా అమానుషంగా మంటల్లో వేసే ప్రయత్నం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకున్న కొద్దిపాటి వస్తువులు, నిత్యావసర సరుకులు కూడా పూర్తిగా కాలిబూడిదయ్యాయని అన్నారు. జగిత్యాల పట్టణంలో కూడా పేదలు వేసుకున్న గుడిసెలను ఈ రోజు నేలమట్టం చేశారని తమ్మినేని వీరభద్రం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రోజు నుంచి ఇళ్ళులేని పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు కేటాయిస్తామని ఢంకా బజాయించి చెప్పుకుంటున్న ప్రభుత్వం తలదాచుకునే గూడులేక ప్రభుత్వ స్థలంలో గుడిసె వేసుకుంటే అదికూడా రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై వాటిని కూల్చివేయడం అత్యంత దారుణమని.. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సెప్టెంబర్‌లో నిర్వహించే పరీక్షల షెడ్యూల్ జారీ

### తేదీలను ప్రకటించిన టీఎస్‌పీఎస్సీ

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) సెప్టెంబర్ నెలలో నిర్వహించే పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ నెల 4 నుంచి 29 వరకు ఏ రోజు ఏ పరీక్షలను నిర్వహించేది షెడ్యూల్ జారీ చేసింది. ఈ నెల 4, 5, 6, 8 తేదిల్లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లోని లెక్చరర్ల నియామక పరీక్షలను నిర్వహించనున్నట్టు ప్రకటించింది. ఈ నెల 11న సాంకేతిక, కళాశాల విద్య శాఖలోని ఫిజికల్ డైరక్టర్ పోస్టులభర్తీకోసం పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ నెల 12నుంచి 29 వరకు కళాశాల విద్య శాఖలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో లెక్చరర్ల పోస్టుల కోసం పరీక్షలను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను టీఎస్‌పీఎస్సీ శనివారం ప్రకటించింది.

# మహానగరంలో ఆగని డ్రగ్స్ దందాలు

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

హైదరాబాద్ మహానగరం మాదకద్రవ్యాల వినియోగంలో ముంబాయితో పోటీపడి దూసుకుపోతోందని ఓ అధ్యయన సంస్థ పరిశీలనలో చాలాకాలం క్రితమే తేలింది. అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో ఐటి రంగంతోపాటు అనేక కార్పొరేట్ కంపెనీలు రావడం, రియల్ ఎస్టేట్ బలంగా వుండడం వంటి కారణాల వల్ల లక్షల సంఖ్యలో ఉద్యోగాలు రావడంతో దేశవ్యాప్తంగా అనేక నగరాలకు చెందిన యువత ఇక్కడకు వుండసాగింది. ఇదే సమయంలో ఈ యువతలో 25 శాతం వరకు మాదకద్రవ్యాలకు బానిసలుగా మారడం శోచనీయమైన అంశంగా చెప్పాలి. ఈ నేపథ్యంలోనే డ్రగ్స్ స్మగ్లర్ల భరతం పట్టేందుకు పోలీసు, అబ్కారీ విభాగాలతో పాటు కొత్తగా ఏర్పాటైన తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) అనేకచర్యలు తీసుకుంటున్నా ఇదంతా మిలమిల మెరుపులు, పైపై మెరుగులు అన్న చందంగానే వుందనే విమర్శలు వస్తున్నాయి. 2017లో హైదరాబాద్‌లో సంచలనాత్మక రీతిలో వెలుగు చూసిన టాలీవుడ్ డ్రగ్స్ రాకెట్ ఉదంతం మొదలుకొని తాజాగా రట్టయిన మాదకద్రవ్యాల స్కాం వరకు పరిశీలిస్తే పోలీసు, అబ్కారీ విభాగాల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. మాదకద్రవ్యాల స్మగ్లర్లు పట్టుబడిన ప్రతీసారి పెద్దమొత్తంలో గంజాయి మొదలుకొని కొకైన్, నల్లమందు తదితర డ్రగ్స్ లభిస్తుండడం ఒక ఎత్తయితే ఆ తరువాతసాగే విచారణ అతీగతీలేకుండా పోతుండడం మరోఎత్తు. డ్రగ్స్ స్మగర్లను అరెస్టు చేసిన ప్రతీసారి పోలీసు, అబ్కారీ విభాగాల అధికారులు త్వరలో స్మగర్లకు సహకరించిన వారిని, వీరి నుంచి మాదకద్రవ్యాలను కొన్న బడా బాబులు, ఇతరుల భరతం పడతాం. వారి అంతు చూస్తాం అంటూ మీడియా ముందు హుంకరిస్తున్నా ఆ తరువాత జరిగే అనేకానేక పరిణామాల కారణంగా ఇప్పటి వరకు స్మగ్లర్లు మినహా బడా బాబులెవరూ అరెస్టు కాకపోవడం గమనార్హం. జంట నగరాలు, శివారు ప్రాంతాలలో మాదకద్రవ్యాల మాఫియా బలంగా వుందనేది కాదనలేని సత్యం. గంజాయి మొదలుకొని కొకైన్ వంటి ఏ రకమైన డ్రగ్స్ అయినా నిమిషాల వ్యవధిలో డోర్ డెలివరి అవుతుండడం బహిరంగ రహస్యమే. కొకైన్ వంటి మాదకద్రవ్యాల విషయంఅటుంచి గంజాయి గురించి ఎంత చెప్పినా తక్కువేనని అనాలి. ఒకప్పటి గుడుంబా డెన్‌లన్నీ నేడుగంజాయి వనాలుగా మారిపోయినా సర్కారీ విభాగాలు ఏమీ చేయలేకపోతున్నాయి. పాఠశాల విద్యార్థులు మొదలుకొని కాలేజి విద్యార్థులు, ఐటి ఉద్యోగులు బడాకంపెనీల్లో పనిచేసే వారు, సినీరంగంలో వున్న ప్రముఖులు ఇలా అనేకరంగాల వారిని డ్రగ్స్ మాఫియా తన ఉచ్చులో లాగడం విదితమే. 2017 జూన్ నెలలో వెలుగు చూసిన డ్రగ్స్ మాఫియా తెలుగు సినీరంగాన్ని ఓ కుదుపు



కుదిపేయడం తెలిసిందే. అప్పట్లో పదుల సంఖ్యలో సినీరంగ ప్రముఖులను అబ్కారీశాఖ విచారించింది. నైజీరియన్ డ్రగ్స్ డాన్ కెల్విన్‌గ్యాంగ్ తెలుగు సినీ ప్రముఖులకు మాదకద్రవ్యాలను ఎలా సరఫరా చేసిందనేది కూడా అప్పట్లో అధికారులు రట్టు చేశారు. ఈ క్రమంలో పలువురు సినీ ప్రముఖుల రక్తం, గోళ్లు, తలవెంట్రుకల నమూనాలను కూడా సేకరించారు. దీని తరువాత కెల్విన్‌తో సంబంధాలున్న వారందరిని అరెస్టు చేస్తామని అబ్కారీశాఖ ప్రకటించినా ఇంతవరకు ఒక్కరిని కూడా అరెస్టు చేయలేదు. ఇదేసమయంలో కెల్విన్‌తో సంబంధాలున్న వారు ఇప్పటికీ దర్జాగా తిరుగుతున్నారు. అప్పట్లో కెల్విన్‌ను విడిచిపెట్టకుంటే అప్పటి అబ్కారీశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టర్ డాక్టర్ అకున్ సబర్వాల్‌ను అంతమొందిస్తామని నైజీరియా నుంచి డ్రగ్స్ మాఫియా కేటుగాళ్లు ఏకంగా ఆయనకే ఫోన్‌లో బెదిరించారు. ఒక ఐపిఎస్ అధికారికి డ్రగ్స్ మాఫియా నుంచి ఫోన్ రావడం రాష్ట్రంలో ఇదే తొలిసారికాగా దీనిపై పోలీసుల విచారణ అతీగతీ లేకుండాపోయింది. దీని తరువాత నెథర్లాండ్ దేశానికి చెందిన మరో స్మగ్లర్ కమింగా ఏకంగా ఐటి కంపెనీలు, బడా వ్యాపారవేత్తలకు మాదకద్రవ్యాలు అందిస్తూ దొరికిపోగా ఈకేసులో కూడా బడాబాబులతో పాటు ఐటి కంపెనీల ఉద్యోగులు ఎవరినీ అరెస్టుచేయలేదు. కెల్విన్, కమింగాల తరువాత అనేక మంది నైజీరియన్లు, ఆఫ్రికా దేశస్తులు, ఇంకొందరు భారతీయులు మాదక ద్రవ్యాలు అమ్ముతూ పట్టుబడ్డారు. ఇదే సమయంలో గంజాయి అయితే లెక్కలేనంతగా పట్టుబడింది. కిలోల కొద్ది గంజాయి పట్టుబడిన ఉదంతాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. స్మగ్లర్లు అరెస్టయిన ప్రతీసారి అబ్కారీ, పోలీసు విభాగాల అధికారులు చెప్పేదొకటే త్వరలో ఈ కేసులతో సంబంధం వున్నవారిని కటకటాల్లోకి నెట్టుతాం. వారు ఎంతటి వారైనా వదిలేది లేదు. ఈ కేసుల విచారణకు ప్రత్యేక బృందాలను దింపుతున్నాం. ఇందులో అనుభవజ్ఞులైన అధికారులున్నారు అని స్మగ్లర్ల అరెస్టు సందర్భంగా అబ్కారీ, పోలీసు విభాగాలు చెబుతున్నా ఆ తరువాత ఈ కేసులతో సంబంధం వున్నవారు పట్టుబడుతున్న ఉదంతాలేవి కాన రావడం లేదు. ఇదంతా గమనిస్తుంటే డ్రగ్స్ స్మగ్లర్ల అరెస్టు విషయంలో పోలీసు, అబ్కారీ అధికారులు హడావిడి చేయడం మినహా ఆ తరువాత కేసుల గురించి పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. 2017 నుంచి ఇప్పటి వరకు జంట నగరాలు, శివారు ప్రాంతాలలో పోలీసులతో పాటు అబ్కారీ విభాగాలు 300 మందికి పైగా మాదకద్రవ్యాల స్మగ్లర్లను అరెస్టు చేయగా వీరితో సంబంధాలున్న వారు, వీరి గురించి మాదకద్రవ్యాలు ఖరీదు చేసినవారు 50 మంది వరకు అరెస్టయి వుంటారు. మిగతా వారు ఏమయ్యారనేది తెలియడం లేదు.

ఇదిలావుండగా సాధారణంగా గంజాయితో పాటు మాదక ద్రవ్యాలు వాడేవారిలో బడా బాబులే ఎక్కువగా వుంటారు. వీరితో పాటు 30 శాతం సామాన్యులు వుంటారు. ఇందులో కొన్నిసార్లు సామాన్యులు మాదకద్రవ్యాలు కొనడం నుంచి అమ్మేస్థాయికి ఎదిగిన క్రమంలో పట్టుబడిన ఉదంతాలు వున్నాయి. అయితే ఇదే బడాబాబుల వరకు వచ్చేసరికి సీన్ రివర్స్ అవుతుండడం గమనార్హం. టాలీవుడ్‌ను కుదిపేసిన డ్రగ్స్ మాఫియా, ఆ తరువాత సంచలనం రేపిన ఐటిరంగం డ్రగ్స్ స్కాం, బడా పాఠశాలల్లో మాదక ద్రవ్యాల వినియోగం వంటి అంశాలు ఈ కోవలోకే వస్తాయి. టాలీవుడ్ ఉదంతానే తీసుకుంటే అప్పట్లో సంచలనం రేపిన ఈ కేసుల్లో కనీసం 20 మంది తెలుగు సినీప్రముఖులు అరెస్టు కావాల్సి వుంది. ఇదే సమయంలో వంద మందిపై నేరాభియోగాలు దాఖలు చేయాల్సి వుంది, కానీ అబ్కారీ శాఖ విచారణ ఏదో సాదాసీదాగా సాగిందనే విమర్శలు వచ్చాయి. దీంతో పాటు ఐటి రంగం, బడా పాఠశాల్లో మాదక ద్రవ్యాల వినియోగంలో కూడా అనేక మంది బడాబాబులు తప్పించుకున్నారని అప్పట్లోనే వార్తలు గుప్పుమన్నాయి. అప్పటి అబ్కారీ శాఖ డైరక్టర్ అకున్ సబర్వాల్‌ను బెదిరించిన వారిని ఇప్పటివరకు అరెస్టు చేయలేదు సరికదా? ఆఖరుకు బెదిరించిన నేరగాళ్లు ఎవరన్నదీ కూడా తెలియరాలేదు. ఇలా చెప్పుకుంటూపోతే అనేక డ్రగ్స్ స్మగర్ల అరెస్టు తరువాత జరిగే విచారణలోపోలీసు, అబ్కారీవిభాగాల వైఫల్యాలు అనేకం వున్నాయని చెప్పాలి. ఈ నేపథ్యంలోనే డ్రగ్స్ స్మగ్లర్లు హైదరాబాద్‌లో సురక్షిత స్థావరాలను ఏర్పాటు చేసుకోగలిగారని పలువురు చెబుతున్నారు. వీరి భరతం పట్టాలంటే డ్రగ్స్ స్మగ్లర్ల అరెస్టుతో పాటు ఆ తరువాత సాగే విచారణ కూడా అంతే వేగంగా సాగాలని వారంటున్నారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు నిర్ణయించిన సర్కారు ఈ క్రమంలోనే టి.నాబ్‌ను ఏర్పాటు చేయడం తెలిసిందే. టి.నాబ్ ఏర్పాటుకు ముందు రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పేరిట ప్రత్యేక విభాగాలు పనిచేసేవి. ఇప్పుడు ఇవన్నీ టి.నాబ్‌లో విలీనం అయ్యాయి. కాగా టి.నాబ్ ఏర్పాటయ్యాక రాష్ట్రంలో ఇప్పటి వరకు వందమందికి పైగా కరుడుగట్టిన డ్రగ్స్ స్మగ్లర్లు పట్టుబడగా ఇందులో పదిమంది వరకు విదేశీయులు కూడా వున్నారు. ఇందులో అనేక మంది ఏళ్ల తరబడి పోలీసులను ముప్పుతిప్పలు పెట్టిన వారు కూడా వున్నారు. ●

డ్రగ్స్ స్మగ్లర్ల విషయంలో టి.నాబ్ కఠినంగానే వుంటున్నా మాదకద్రవ్యాల స్మగ్లింగ్ ఆగకపోవడంతో స్మగ్లర్ల ఆర్థిక మూలాలను ధ్వంసం చేయాలని సర్కారు నిర్ణయించింది. ఇందులో భాగంగానే కేంద్ర నార్కోటిక్ విభాగంలో వున్న స్మగ్లర్స్ అండ్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మానిప్యులేటర్స్ (సఫేమా) చట్టం 1976ను అమలు చేసేందుకు టి.నాబ్ రెడీ అయ్యింది. దీని తరువాత ఇటీవల టి నాబ్ అధికారులు శివార్లలోని నానక్‌రాంగూడకు చెందిన ముగ్గురు గంజాయి స్మగ్లర్లను అరెస్టుచేశారు. వీరివద్దనుంచి సుమారు 50లక్షల రూపాయల గంజాయిజప్తు చేశారు. ఇదే సమయంలో వీరిపై సఫేమా చట్టం అమలుచేసి వారి వద్ద గంజాయి తరలించేందుకు వాడిన స్కార్పియో వాహనంతో పాటు గంజాయి స్మగ్లింగ్‌ద్వారా సంపాదించిన రెండు ద్విచక్ర వాహనాలు, రెండు కోట్లరూపాయల విలువ చేసే రెండుఇళ్లు, 43లక్షల రూపాయల విలువ చేసే ప్లాట్, 16 బ్యాంకుల్లో వున్న 1.53 కోట్ల రూపాయల ఎఫ్‌డిలు జప్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కేసుల్లో పట్టుబడ్డ నేరగాళ్లపై సఫేమా చట్టం అమలు చేయడం ఇదే తొలిసారిగాచెప్పాలి. ఈచట్టంఅమలుతో జప్తు అయిన నేరగాళ్ల స్థిర, చరాస్తులను వారు అమ్మేందుకు వీల్లేదు. ఇళ్లలో వారువుండే అవకాశంవున్నా వీటినిఎవరికీ అమ్మేందుకు కుదరదు. జప్తుఅయిన వాహనాలు సర్కారుపరం అవుతాయి. ఈ ఆస్తులను చెన్నైలోని కేంద్ర నార్కోటిక్ బ్యూరో దక్షిణాది రాష్ట్రాల విభాగానికి దఖలు చేస్తారు. ఈఆస్తులు ఎలాసంపాదించారనే దానిపై డ్రగ్స్ స్మగ్లర్లు నిర్ణీతగడువులోగా ఆ విభాగం అధికారులకు వివరాలుఅందించాల్సి వుంటుంది. ఈ వివరాలతో అధికారులు సంతృప్తి చెందకపోతే ఆ ఆస్తులు నార్కోటిక్ విభాగం అధికారులు అధికారికంగా వేలం వేసి వచ్చిన డబ్బును కేంద్రప్రభుత్వ ఖాతాలో జమాచేస్తారు. అలాగే బ్యాంకుల్లోవున్న ఎఫ్‌డిలపైనా నిందితులు సకాలంలో వివరాలు ఇవ్వకుంటే వీటినికూడానార్కోటిక్ విభాగం జప్తుచేసి కేంద్రంఖాతాలోవేస్తుంది. ఇదంతా ఏడాదికాలంలోనే జరిగిపోతుంది. నిందితులకు కఠిన శిక్షలు కూడా పడతాయి.

# పొలిమేర పేచీ..

అరుణాచల్‌ప్రదేశ్

**ఎ.వి.వి ప్రసాద్**

గిల్లికజ్జాలు పెట్టుకోవడంలో చైనా తర్వాతే ఎవరైనా. ఈ విషయం ప్రపంచంలోని అన్ని దేశాలకు అనుభవంలోకి వచ్చినదే. అది మనకు మరికొంచెం ఎక్కువ. అరుణాచల్ ప్రదేశ్‌ను తమ హద్దులలోని భూభాగంగా పేర్కొంటూ చైనా ప్రభుత్వం గతవారం విడుదల చేసిన అధికారిక మ్యాప్‌ను చూస్తే డ్రాగన్ ఎంత జిత్తుల మారి వైఖరి అవలంభిస్తున్నదో అర్థమవుతుంది. జోహాన్నెస్ బర్గ్‌లో 'బ్రిక్స్' సమావేశాల సందర్భంగా ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ముఖాముఖి చర్చలు జరిపారు. కరచాలనాలు చేసుకొన్నారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అన్నీ బాగానే ఉన్నాయి. కానీ మోడీ తిరిగి ఢిల్లీ చేరుకోగానే, చైనా ఆ మ్యాప్‌ను విడుదల చేయడమే ఆశ్చర్యం కలిగిస్తోంది. అరుణాచల్‌తోపాటు అక్సాయ్‌చిన్ ప్రాంతం కూడా చైనా తమదే అంటోంది. తైవాన్, దక్షిణ చైనా సముద్ర ప్రాంతాలు కూడా తమ దేశ పరిధిలోనివే అని చైనా వాదిస్తోంది. చైనా తనహద్దులు దాటి, విస్తరణ కాంక్షతో అనేక దేశాలలోని ప్రాంతాలను తమవే అని చెప్పుకోవడం కొత్తకాకపోయినా, గతంలో మ్యాప్ విడుదల చేసినప్పుడు కూడా ఇలాగే చేస్తే భారత్ ప్రభుత్వం ఐక్యరాజ్యసమితిలో కూడా తీవ్ర నిరసనను ప్రకటించింది. మోడీ చర్చలు జరిపినప్పుడల్లా తర్వాతి మ్యాప్‌లో సవరణలు చేస్తామని జిన్‌పింగ్ అనడం కూడా జరిగింది. ఇంతకు ముందు నాలుగు మ్యాప్‌లలో ఏవిధంగా అరుణాచల్‌ను చైనా అంతర్భాగంగా ప్రకటించిందో, ఎలాంటి మార్పు చేయకుండా గతవారం విడుదల చేసిన మ్యాప్‌లోనూ ప్రకటించింది. అరుణాచల్ అంతా తనదేనని ప్రకటిస్తున్న చైనా గత ఆరేళ్లుగా అక్కడి 32 ప్రాంతాల పేర్లు కూడా మార్చివేసి, వాటికి చైనీస్ పేర్లు జోడించి మ్యాప్‌లో ప్రకటించడం మొదలుపెట్టింది. భారతీయ పేర్లను మార్చివేసి చైనా పేర్లు పెట్టడం వల్ల ఆ ప్రాంతాలు తమవే అని వాదించడానికి చైనాకు మరింత అవకాశం ఏర్పడుతోంది. అరుణాచల్‌కు ఆవలివైపున సరిహద్దుల వెంబడి సకల సౌకర్యాలతో కాలనీలు ఏర్పాటు చేయడం ద్వారా భారతీయులు అక్కడికి వలస పోయేందుకు వీలు కలిగిస్తోంది. దాదాపు ఆరు దశాబ్దాల క్రితం ఆక్రమించిన అక్సాయ్‌చిన్ ప్రాంతాన్ని ఇప్పుడు చైనా ఒకరణక్షేత్రంలా మార్చివేస్తోంది. అక్కడ సైనిక కార్యకలాపాలు ఉధృతంచేసి, భారీ నిర్మాణాలు చేపట్టినట్లుకూడా ఇటీవల కొన్నిచిత్రాలు అంతర్జాతీయ మీడియాలో రావడాన్ని బట్టి చైనా ఎన్ని కుట్రలకు పాల్పడుతున్నదో అర్థమవుతుంది. అక్సాయ్‌చిన్1950ల నుంచి మన లడఖ్‌లో భాగం గానే ఉంది. 1962 యుద్ధంలో దానిని చైనా ఆక్రమించింది. ఉత్తర లడఖ్‌లోని సరిహద్దు ప్రాంతం శత్రుదుర్భేద్యంగానే చాలాకాలం ఉన్నా, స్నేహం నటిస్తూనే చైనా ఆ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో, అవి వెలుగులోకి వచ్చే సరికి చాలాకాలం పట్టడంతో ఈలోగా జరిగిననిర్లక్ష్యం కారణంగా పరిస్థితి చేయి దాటిపోయింది. అక్సాయ్ చిన్ ప్రాంతంలో ఇప్పుడు చైనా బంకర్లు చాలానే కనిపిస్తున్నట్లు అమెరికా స్పేస్ టెక్నాలజీ కంపెనీ 'మాక్సర్' విడుదల చేసిన శాటిలైట్ చిత్రాల ద్వారా తెలుస్తోంది. చైనా ఆక్రమణలు ఇప్పుడు తేలికగానే బయటపడుతున్నాయి. అయితే వాటిని నిరోధించడానికి భారత ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొంటున్నదా? అన్న విషయంపైనే సందేహాలు ముసురుతున్నాయి. చైనా దురాక్రమణలు ఇవాళ మొదలైనవి కావు. అయిదారు దశాబ్దాలుగా కొనసాగుతూనే ఉన్నాయి. వాటిని మొదట్లోనే సమర్థవంతంగా అడ్డుకొనకపోవడంవల్లనే చైనా మరింతగా రెచ్చిపోవడానికి దారితీస్తోందనవచ్చు. వాస్తవాధీన రేఖ (ఎల్‌ఎసి)కు తూర్పు ప్రాంతంలో చైనా సొరంగాలు తవ్వడాన్ని భారత్ గట్టిగా ప్రతిఘటించకపోతే ముందు ముందు మరిన్ని ప్రమాదాల్లోకి జారిపోవలసి వస్తుంది. దక్షిణ టిబెట్‌లో భాగంగా అరుణాచల్‌ప్రదేశ్ తమదేనంటూ ఇలాంటి మ్యాప్‌లు విడుదల చేయడం ద్వారా చైనా వాదిస్తోంది. గత ఏప్రిల్‌లో 11 ప్రదేశాలకు చైనా పేర్లు పెట్టడా నికి జిన్‌పింగ్ ప్రభుత్వం ప్రయత్నించినప్పుడు భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేయడంతో అప్పటికి ఆ ప్రయ త్నాన్ని విరమించింది గానీ, తాజా మ్యాప్‌లో తిరిగి ఆ 11 ప్రదేశాలకు ఎవరూ ఏమీ చేయలేరనే దురహంకారంవల్లనే చైనా ఈవిధంగా వ్యవహరిస్తున్నదని దీనితో స్పష్టమవుతోంది. 2017, 2021లో విడుదల చేసినమ్యాప్‌లలో 15ప్రదేశాల పేర్లనుమార్చివేసింది. చివరికి అరుణాచల్‌ప్రదేశ్‌నే 'జంగ్నాన్' గా మార్చివేసింది. అధికారిక జాతీయ పటాల జారీలో ఇలా చైనాప్రతీసారి పొలిమేర పేచీలనుపెంచుతున్నా భారత్ ప్రభుత్వాలు మాత్రంవాటిని గట్టిగా ప్రతిఘటించకపోవడం విచిత్రంగా కనిపిస్తుంది. ఆరున్నర దశాబ్దాలుగా చైనా, భారత్ మధ్య నిరంతర ఘర్షణ వాతావరణమే కొనసాగుతోంది. మరోవారం రోజుల్లో ఢిల్లీలో జి-20 సమావేశాలు జరగనున్నతరుణంలో ఈవివాదం పెల్లుబుకడం ఆలోచించవలసిన అంశం. నిరసనలు భారీగా వినిపించడం వల్లనోఏమో! జిన్‌పింగ్ తానుస్వయంగా ఆ సదస్సులకు రావలసిఉన్నా, రారనే అభిప్రాయమే వినిపిస్తోంది. జిన్‌పింగ్ వచ్చినా, రాకున్నా ఆ సమావేశాల్లో చైనా మెడలు వంచడానికి మన ప్రభుత్వం గట్టిచర్యలు తీసుకోవలసి ఉంది. అరుణాచల్, అక్సాయ్ చిన్‌లను చైనా కన్నెత్తి చూడకుండా చేయాలి. చైనాను కట్టడి చేయడానికి కొత్తవ్యూహాలను రూపొందించుకోవాలి. చైనా కుతంత్రాలను కట్టడిచేయడానికి ఐక్యరాజ్య సమితిలోని మెజారిటీ సభ్యదేశాలతో ఏకగ్రీవతీర్మానం చేయించడానికి భారత్ ప్రయత్నిస్తేసమస్య కొంతవరకు దారిలోకిరావచ్చు. గతంలో కొన్నిప్రయత్నాలు జరిగాయి కానీ అవి ఫలించలేదు. వచ్చే సర్వసభ్య సమావేశం నాటికి ఈదిశగా ప్రభుత్వం మరోసారి గట్టిప్రయత్నం చేయవలసిఉంది. అంతర్జాతీయ సమాజం విధించే ఆంక్షలతోనే చైనాదురాక్రమణలకు అడ్డుకట్టపడుతుంది. ●



చైనా డ్రాగన్

# భారత సంతతి వ్యక్తికే పట్టం!

సింగపూర్

**గన్ని మోహన్**

ప్రపంచదేశాల్లో ప్రవాస భారతీయుల పరపతి నానాటికీ పెరిగిపోతోంది. భారతీయ మూలాలున్న వ్యక్తులు అటు రాజకీయంగాను, వాణిజ్యపరంగా కూడా పేరుప్రఖ్యాతులు సంపాదిస్తున్నారు. అమెరికా, లండన్, కెనడా దేశాలు ఇప్పటికే ప్రవాసులకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. అంతేకాకుండా తమ రాజకీయ చాతుర్యం, వ్యూహా త్మక నేపథ్యం కూడా ఇందుకు బాటలు వేస్తున్నాయి. ఇపుడు సింగపూర్‌లో కూడా అదే విధంగా భారతీయ సంతతికి చెందిన మాజీ డిప్యూటి ప్రధానమంత్రి అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. పలు దేశాల వారసులుగా బరిలోకి దిగినప్పటికీ ప్రధానంగా ఈ భారత సంతతి వ్యక్తికే సింగపూర్ ప్రజలు పట్టం కట్టారు. తార్మాన్ షణ్ముగరత్నం ఈవారంలో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో విజేతగా నిలిచారు. దశాబ్దకాలంలో మొట్టమొదటి సారిగా ఎన్నికల్లో పోటీ జరిగింది. సింగ పూర్ ఎన్నికల విభాగం 66 ఏళ్ల ఆర్థికవేత్తను ఇద్దరు ప్రత్యర్థుల కంటే ఎక్కువ ఓట్లు సాధించారని, 70.4 శాతం బాలట్లు రాబట్టుకోగలిగారని ప్రకటించింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి తాన్‌మెంగ్ ద్యూయి తార్మన్ షణ్ముగరత్నం ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించారు. ఇప్పటివరకూ అధ్యక్షుడుగా ఉన్న హాలిమా యాకోబ్ స్థానంలో షణ్ముగరత్నం అధ్యక్ష బాధ్యతలు స్వీకరిస్తారు. 2017 నుంచి ఇప్పటివరకూ కూడా యాకోబ్ పోటీలేని వ్యక్తిగా అధ్యక్షపదవిలో ఆరేళ్లపాటు కొనసాగారు. అధ్యక్షపదవికి ఎన్నికవ్వాలంటే సింగపూర్‌లో కఠిన నిబంధనలు అనుసరించాల్సి ఉంటుంది. అవినీతి నిరోధక దర్యాప్తులను వేగవంతం చేయడం, వాటికి ఆమోదం తెలపడంతో పాటు వీటో అధికారాలు, ఆర్థిక నిల్వలు పరిపుష్టి వంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. అధికారం లో ఉన్న పీపుల్స్ యాక్షన్‌పార్టీకి షణ్ముగరత్నం ఎన్నిక కొంతమేర బూస్ట్ ఇచ్చినట్లయింది. 1959 నుంచి సింగపూర్‌లో పిఎపి పాలన కొనసాగిస్తోంది. సుదీర్ఘ పాలనకాలంలో ఈపార్టీ కూడా రాజకీయ పరంగా కుంభకోణాల్లో చిక్కుకుని ఇపుడు కొత్త అధ్యక్షుడికి అవినీతి కుంభకోణాల దర్యాప్తు చేసేందుకు అధికారాలను కల్పిస్తోంది. కొత్త అధ్యక్షుడు ఇప్పటి వరకూ దీర్ఘకాలంపాటు ఆర్థిక మంత్రిగా కూడా పని చేసారు. పీపుల్స్ యాక్షన్‌పార్టీలో సుదీర్ఘకాలం గుర్తింపు కలిగిన నాయకుడిగా పేరుపొందారు. అధ్యక్షపదవికి ఎలాటి వివాదాలు, విమర్శలు ఎదుర్కొనేందుకు ఆస్కారం ఇవ్వకుండా ముందుగానే ఆయన తన ఉపప్రధాని పదవికి రాజీనామాచేసి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. గత ప్రభుత్వంతో ఆయన కున్న సంబంధాల కారణంగా ఎన్నికల ప్రచారంలో ఆయన స్వతంత్ర భావాలపైనా ప్రత్యర్థులు విమర్శలు సంధించారు. అయినాసరే షణ్ముగరత్నం వీటన్నింటినీ అధిగమించి అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. సింగపూర్ అధ్యక్షపదవికి ఎన్నికవడం అంటే ప్రపంచ దేశాల్లో విజేతకు ప్రతిష్టాక రమైన అంశంగానే భావిస్తారు. రాజకీయేతర పదవిగాను, రాజ్యాంగబద్ధమైన పదవిగాను, నిష్పాక్షిక విధినిర్వహణ చేయాల్సిన పదవిగా సింగపూం ప్రజలు భావిస్తారు. సింగపూర్ ప్రభుత్వం ప్రధానమంత్రి ఆధ్వర్యంలో నడుస్తుంది. ప్రస్తుతం లీహీసెన్‌లూంగ్ ప్రధానిగా కొనసాగుతున్నారు. షణ్ముగరత్నం ఆర్థికమంత్రిగా కొనసాగిన పీపుల్స్ యాక్షన్ పార్టీయే అక్కడ ప్రభుత్వం నడుపుతోంది. శనివారం విడుదలయిన ఫలితాల్లో పిఎపి దీర్ఘకాలిక నేతకే పట్టం కట్టారు. ప్రత్యర్థులు ఎన్జీకాక్‌సాంగ్ కూడా ఆర్థిక నిపుణుడే. సావరిన్ వెల్త్‌ఫండ్ జిఐసిలో చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అధికారిగా పనిచేసారు. ఎన్నికల్లో ఆయనకు 15.7శాతం మాత్రమే ఓట్లు లభించాయి. అలాగే మరో ప్రత్యర్థి బీమా కంపెనీ మాజీ అధిపతి ట్యాన్‌కిన్ లియాన్ సైతం షణ్ముగరత్నాన్ని నిలువరించలేకపోయారు. నేషనల్ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ తరపున పోటీ చేసిన లియాన్‌కు 13.9శాతం ఓట్లు మాత్రమే లభించాయి. 2.5 మిలియన్ల సింగపూర్ ఓటర్లు దశాబ్దం తర్వాత గట్టిపోటీ మధ్య జరిగిన ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకుని తమకు నచ్చిన అభ్యర్థిని ఎన్నుకోగలిగారు. భవిష్యత్తుపట్ల ఎంతో విశ్వాసం ఉంచిన సింగపూర్‌ప్రజలు తనను గెలిపించారని, తనపై ఎంతో నమ్మకంతో తనకు విజయం ఇచ్చారని తార్మాన్ విజయోత్సాహంతో ప్రకటించారు. ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం కొనసాగిన తార్మాన్‌కు ఆర్థికపరంగా మంచి అనుభవం ఉంది. ట్రెజరీ నిల్వలు పెంపునకు ప్రణాళికలు, దేశ ఆర్థికపరిపుష్టిని పెంచడంలో ఆయనకే సామర్థ్యం మెండు అని అటు అధికార పార్టీ నాయకులేకాకుండా సింగపూర్ ఓటర్లు కూడా విశ్వసించారు. విదేశీ ప్రముఖులతో భేటీ పరంగాను, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్రపతి చేసే ప్రసంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తారు. ఎలాంటి నిధులు డ్రా చేయాలన్నా కూడా సింగపూర్‌లో అధ్యక్షుడి ఆమోదం తప్పనిసరి అవుతుంది. అందువల్లనే ఆర్థిక నిల్వలకు దేశ అధ్యక్షుడు గేట్‌కీపర్‌గా వ్యవహరిస్తారని ఇప్పటికీ చెపుతుంటారు. ఇపుడు కొత్త అధ్యక్షుడుతోపాటు ఇప్పటివరకూ పనిచేసిన హాలిమా యాకోబ్, టోని టాన్‌లు కూడా పిఎపి పార్టీనుంచి వచ్చినవారే కావడంతో ఆరుదశాబ్దాలుగా సింగపూర్‌లో పీపుల్స్ యాక్షన్‌పార్టీ అప్రతిహతంగా కొనసాగుతున్నదని స్పష్టం అవుతోంది. సింగపూర్‌లో భారతీయ మూలాలున్న వ్యక్తులు అత్యధికంగా ఉన్నారు. దక్షిణభారత్ నుంచి వెళ్లినవారే ఎక్కువమంది ఉన్నారు. వీరంతా వాణిజ్యరంగాల్లో స్థిరపడి అటు రాజకీయంగా కూడా నిలదొక్కుకుంటున్నారు. అలాంటి వారిలో ప్రముఖుడుగా ఇపుడు షణ్ముగరత్నం నిలిచారనడంలో ఎలాంటి సందేహంలేదు. ●



షణ్ముగరత్నం

# ఎన్నికల ముందైనా సీమ ప్రాజెక్టులకు మోక్షం లేదా?



వి.శంకరయ్య

తెలుగుదేశం హయాంలో రాయలసీమలోని పెండింగ్ ప్రాజెక్టులపై అటూ ఇటూగా బడ్జెట్ కేటాయింపుల మేరకు నిధులు వ్యయం చేస్తూ చివరదశలో కొన్ని కొత్త ప్రాజెక్టులకు పరిపాలనా అనుమతులు ఇచ్చి టెండర్లు కూడా పిలిచారు. వీటిలో కొన్ని పనులుకూడా మొదలైనవి. సీమలో బాగా వెనుకబడిన ప్రాంతంగా పరిగణించే ఉమ్మడి అనంతపురం జిల్లా ఉమ్మడి కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతానికి చెందిన భైరవానితిప్ప పేరూరు ఎత్తిపోతలు వేదవతి ఆర్డీయస్ కుడికాలువ కొంత మేర గుండ్రేవుల పథకాలు ఈ లిస్ట్‌లో ఉన్నాయి. దురదృష్టమేమంటే రాయలసీమ బిడ్డ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత ఒక్క కలంపోటుతో అన్నీ అటకెక్కాయి. తర్వాత ఏం జరిగింది. వివరించనక్కర్లేదు. అయితే ఇటీవల టిడిపి అధినేత చంద్రాబాబు నాయుడు తన హయాంలో రాయలసీమ ప్రాజెక్టులపై వ్యయం చేసిన నిధులు వైసిపి పాలనలో చేసి ఖర్చు గణాంకాలతోసహా తన పర్యటనలో వివరించడం సీమలో ఆసక్తికర చర్చకు దారితీసింది. నాలుగున్నరేళ్లు గడచిపోయి ఎన్నికలు ముంచుకొస్తున్న ఈ తరుణంలో ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తుదకు తను పునాది రాళ్లు వేసిన పథకాలైనా నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించి ఉండాలి. ఆ జాడ కన్పించడం లేదు. ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు ఎన్ని అమలు చేసినా కొన్ని దశాబ్దాలుగా రాయలసీమలో నీళ్ల కోసం తపించే సెంటిమెంట్ ముందు దిగదుడుపనే అంశం గుర్తించినట్లు లేదు. రాయలసీమలో కర్నూలు కడప, అనంతపురం జిల్లాల వాసులు డిమాండ్ చేస్తున్న సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం గురించి కనీసం కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయలేదంటే ఏమని భావించాలి? సీమకు చెందిన ఎమ్మెల్యేలకు అంతకన్నా పట్టడం లేదు. గతంలో ఈ సెంటిమెంట్ ఒడిసిపట్టుకోవడమే కాకుండా పెంచి పోషించిన డాక్టర్ వైయస్ రాజశేఖం రెడ్డి జలయజ్ఞం మొదలుపెట్టి మంచి పేరు సంపాదించుకున్నారు. ఆయన వారసత్వం ఉందని భావించే 2019 ఎన్నికల్లో సీమ ప్రజలు ఏకపక్షంగా తీర్పుఇచ్చారు. తదనంతర పరిణామాలతో జగన్మోహన్‌రెడ్డి నేడు ఏ మేరకు నష్టపోతారో 2024 ఎన్నికల్లో తేలవలసి ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతులు పొందింది. నేడో రేపో సీతమ్మసాగర్‌కు లభించనున్నది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కన్నా మెరుగైన అనుకూలతలున్న రాయలసీమ ఎత్తిపోతలతోపాటు పలు సీమ పథకాల గురించి రాష్ట్రప్రభుత్వం మరిచిపోయింది. యేటా కోట్లాది రూపాయలు బటన్ నొక్కి ఉచితాలు పంపకం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తనకు రాజకీయ జన్మఇచ్చి తరతరాలుగా నిత్యక్షామపీడిత ప్రాంతంగా ఉన్నరాయలసీమ ప్రాజెక్టుకు యేటాపదివేల రూపాయలు వ్యయం చేయలేదనే వ్యధ అసంతృప్తి నేడు సగటు సీమవాసుల్లో బలంగా ఉంది. దక్షిణ తెలంగాణ యెడల తెలం గాణ ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధాశక్తులు ఆంధ్రప్రదేశ్‌లో కరవైం దని వాపోతున్నారు. తుదకు కేంద్రప్రభుత్వం నుండి పలు పథకా లకు నిధులు రాబట్టడంతో వైఫల్యం చెందుతున్నదనే భావన సర్వత్రా ఉంది. 2022లో కర్ణాటకలో బిజెపి ప్రభుత్వం ఉన్న సమయంలో అప్పర్ భద్ర ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రక టించే సమయంలో కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖల వద్ద ఫైల్ కదిలిన తీరు పరిశీలించితే ఎవరైనా ముక్కుమీద వేలు వేసుకోవలసినదే? కాని నేటి పరిస్థితుల్లో రాజ్యసభలో కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం గట్టెక్కాలంటే వైసిపి పార్టీ సభ్యుల అండ తప్పనిసరి. కాని ఈ సదవకాశాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గొంతెండిపోతున్న రాయలసీమ లాంటి మెట్ట ప్రాంతంలో ప్రాజె క్టులకు నిధులు వివిధ రకాల అనుమతులు పొందటానికి ఉప యోగించడం లేదు. తుదకు చట్టబద్ధత గల ప్రత్యేక ప్యాకేజి గల్లంతైంది. పలు రకాలుగా అప్పులు పొందడం కేంద్రం నుండి వచ్చే నిధులు



దారి మళ్లించితే అభ్యంతరాలు లేకుండా చూసు కోవడానికి ఉపయోగించుకొనే పనిలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మునిగి తేలుతున్నారనే అభిప్రాయం సీమలో క్రమేణా బల పడుతోంది. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తన హయాంలో ప్రతిపాదించిన దుమ్ముగూడెం సాగర్ టెయిల్ పాండ్ అటకెక్కించి దాని స్థానంలో నిర్మిస్తున్న సీతమ్మ సాగర్‌కు రేపోమాపో పర్యావరణ అనుమతులు లభించనున్నాయి. పక్క రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ కేంద్ర ప్రభుత్వంపై నిత్యం విమర్శనాస్త్రాలు సంధించుతూనే మరోవైపు బేరసారాలతో లాబీ చేయించుతూ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ఆంధ్రప్రదేశ్ కన్నా ముందున్నారు. వాస్తవంలో కేంద్రం జలవనరుల శాఖలో తెలంగాణకున్న బలమైన లాబీ ఆంధ్రప్రదేశ్‌కు లేదు. రాయలసీమ ఎత్తిపోతల లాంటి పథకాలకు పర్యావరణ అనుమతులు లభించితే పాక్షికంగానైనా వెంటనే నిర్మాణం సాగించవలసి ఉంటుంది. అందుకు ప్రభుత్వం వద్ద పైసలు లేవనీ ఫలితంగా కాలయాపన చేస్తున్నారనే భావన లేకపోలేదు. ఇంతకీ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కొత్త ప్రాజెక్టు. అపెక్స్‌కౌన్సిల్ అనుమతి అవసరం. ముఖ్యమంత్రి కెసిఆర్ పాతజీవోలు చూపెట్టి కొత్తగా పరిపాలన అనుమతులు ఇచ్చి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు బదులు కాళేశ్వరం నిర్మిస్తున్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కూడా ఆ కోవకు చెందినదే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జూరాల రిజర్వాయర్ నుండి 70 టియంసిల జలాలు ఎత్తిపోతలకు 'డిపిఆర్' తయారు చేయమని జీవో నెంబరు 72తో 2013 ఆగస్టు 8వ తేదీ ఆదేశాలు ఇచ్చారు. ఈ లోపు రాష్ట్ర విభజన జరిగింది. తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ జీవో నెంబర్ 105తో 2015 జూన్ 10వ తేదీ పరిపాలనలో అనుమతి ఇచ్చారు. అది కూడా జురాలకు 180 కిలోమీటర్ల కింద భాగంలో 90 టియంసిలు లిఫ్టును ప్రతిపాదించారు. కృష్ణ యాజమాన్య బోర్డు నెలకొల్పి నోటీపై చేసిన తర్వాత కేంద్ర జలవనరుల శాఖ ఇచ్చిన ఆదేశాలు ఏమంటే ఏ పథకమైనా స్థలం మార్చినా ప్రాజెక్టుల నీటి నిల్వ సామర్థ్యం మారినా కొత్త ప్రాజెక్టుగానే భావించబడుతుందని స్పష్టత ఇచ్చారు. కానీ ఈ అవకాశాన్ని కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం న్యాయపరంగా సాంకేతికంగా తుదకు రాజకీయంగా ఏమాత్రం ఉపయోగించుకోవడం లేదు. ఈ ప్రమాదం ముందుగానే పసిగట్టిన కెసిఆర్ 2019 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు తిరిగి అధికారంలోకి రాకుండా జగన్మోహన్ రెడ్డికి అన్ని విధాలా అండదండలిచ్చారు. ఈ వ్యూహం కెసిఆర్‌కు బాగా కలిసొచ్చింది. ముఖ్యమంత్రి కెసిఆర్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో ఎన్ని జిమ్మిక్కులు చేసినా నీటివాటా విడుదల యాజమాన్యబోర్డు పరిధిలో ఉన్నందున ఈ వైతరణి నదిదాటడం అంత సులభం కాదు. కాగా టిడిపి హయాంలో 2016 సెప్టెంబర్ 21వ తేదీ జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో అప్పట్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కొత్తదని వాదించడం ఈ పథకంతోపాటు దిండిఎత్తిపోతల పథకం నిర్మాణం నిలుపుదల చేయాలని తీర్మానించడం జరిగింది. కాని ఈ పథకాల నిర్మాణాన్ని తెలంగాణ ప్రభుత్వం కొనసాగించింది. తదుపరి కేంద్రమంత్రి షెకావత్ ఆధ్వర్యంలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంగురించి పెద్దగా పట్టుబట్టలేదు. తదుపరి ఈ అంశం గ్రీన్‌ట్రిబ్యునల్‌కు వెళ్లింది. గమనార్హమైన అంశమేమంటే గ్రీన్ ట్రిబ్యునల్ పర్యావరణ అనుమతులు లేవనిఆదేశాలు ఇచ్చినతర్వాత కూడా తెలంగాణ ప్రభుత్వం ఈ పథకం నిర్మాణం సాగించింది. మరీ అన్యాయమే మంటే క్యారీ ఓవర్ కింద ఉన్న 150 టియంసిల్లో 125 టియం సిలు కేటాయించాలని ఆ మధ్య బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌ముందు అఫిడవిట్ వేసింది. తుదకు గోదావరి ట్రిబ్యునల్ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌కు కేటాయించిన 1480 టియంసిల్లో ఎపి వాటా కేవలం 510 టియంసిలుగా వాదన మొదలుపెట్టింది. కేంద్రంతో ఒకవైపు పోరాటం సాగిస్తూ గోదావరిలో నీటిలభ్యతపై కేంద్ర జలసంఘం నుండి తనకు అనుకూలంగా నివేదిక తెప్పించుకోవడం కొసమెరుపు. ●



# బైడెన్-మోడీ భేటీ ఖరారు

## జి20 సదస్సుకు ఒక రోజు ముందే రానున్న అగ్రనేత

**వాషింగ్టన్, సెప్టెంబరు 2:** ప్రతిష్ఠాత్మక జీ20 శిఖరాగ్ర సదస్సుకు భారత్ ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. ఈ సదస్సుకు సభ్య దేశాల అధినేతలతోపాటు ఇతర దేశాల అగ్రనేతలూ హాజరుకానున్నారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సదస్సుకు రెండు రోజుల ముందే భారత్‌కు బయల్దేరనున్నారు. వైట్ హౌస్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. 8న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారని వెల్లడించింది. ఢిల్లీలో ఈ నెల 9, 10 తేదీల్లో జీ20 సదస్సు నిర్వహించనున్న విషయం విదితమే. జీ20 సదస్సులో పాల్గొనేందుకు అధ్యక్షుడు జో బైడెన్ సెప్టెంబరు 7న ఢిల్లీకి బయల్దేరి వెళ్తారు. 8న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొంటారు. 9, 10 తేదీల్లో జి0 సదస్సులో భాగమవుతారు. వాతావరణ మార్పులు, క్లీన్ ఎనర్జీ వంటి అంశాలతో పాటు ఉక్రెయిన్ సంక్షోభం వంటి అంతర్జాతీయ సమస్యలపై ఈ సందర్భంగా సభ్య దేశాల ప్రతినిధులతో చర్చిస్తారు. జి20 అధ్యక్షతపై ప్రధాని మోడీ అభినందిస్తారు' అని అధ్యక్షుడి షెడ్యూల్‌లో వైట్ హౌస్ పేర్కొంది. అనంతరం బైడెన్ వియత్నాం పర్యటకు వెళ్తారని తెలిపింది. ఇదిలా ఉండగా, ఈ సదస్సుకు తాను రాలేకపోతున్నానని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇప్పటికే సమాచారమిచ్చారు. రష్యా విదేశాంగ శాఖ మంత్రి సెర్గీ లావ్రోవ్ హాజరవుతారని చెప్పినట్లు సమాచారం. మరోవైపు చైనా అధినేత షీ జిన్‌పింగ్ రాకపైనా ఎటువంటి అధికారిక సమాచారం లేదు.

# సింగపూర్ ఎన్నికల్లో షణ్ముగరత్నం ఘన విజయం



**సింగపూర్, సెప్టెంబరు 2:** భారతీయ సంతతికి చెందిన ఆర్థికవేత్త థర్మన్ షణ్ముగరత్నం (66) సింగపూర్ అధ్యక్ష ఎన్నికల ఫలితాల్లో ఘనవిజయం సాధించారు. శుక్రవారం వెల్లడైన ఎన్నికల ఫలితాల్లో 70 శాతానికి పైగా ఓట్లు ఆయనకు దక్కటం విశేషం. పోలైన 20,48,000 ఓట్లలో మాజీ మంత్రి షణ్ముగరత్నంకు మద్దతుగా 70.4 శాతం ఓట్లు వచ్చాయి. ఆయన ప్రత్యర్థులైన చెనా సంతతి అభ్యర్థులు ఎన్జీకాక్ సాంగ్, టాన్ కిన్ లియాన్‌లకు వరుసగా 15.72 శాతం, 13.88 శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల విభాగం తెలిపింది. రిటర్నింగ్ అధికారి ప్రకటించిన ఈ ఫలితాలతో సింగపూర్‌కు భారతీయ సంతతికి చెందిన మూడో అధ్యక్షుడిగా షణ్ముగరత్నం ఎన్నిక ఖరారైంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి లీ సీన్ లూంగ్ ఆయనను అభినందించారు. ప్రధాని లీ సారథ్యంలోని పీపుల్స్ యాక్షన్ పార్టీ ఈ ఎన్నికల్లో షణ్ముగరత్నంకు అండగా నిలిచింది. గతంలో భారతీయ సంతతికి చెందిన ఎస్.రామనాథన్, దేవన్ నాయర్ సింగపూర్ అధ్యక్షులుగా పనిచేశారు. సింగపూర్‌కు 9వ అధ్యక్షుడిగా ఎన్నికైన థర్మన్ షణ్ముగరత్నం 2011 నుంచి 2019 దాకా సింగపూర్ ఉప ప్రధానిగా సేవలందించారు. 2019, 2023 మధ్యకాలంలో సీనియర్ మంత్రిగా కేబినెట్‌లో విధులు నిర్వహించారు. ప్రముఖ ఆర్థిక వేత్తగా అంతర్జాతీయంగా పేరున్న షణ్ముగరత్నం సింగపూర్‌లో స్థిరపడ్డ తమిళ కుటుంబంలో 1957లో పుట్టారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి పట్టా పొందారు. తర్వాత కేంబ్రిడ్జి యూనివర్సిటీ నుంచి ఆర్థికశాస్త్రంలో మాస్టర్ ఆఫ్ ఫలాసఫీ, హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి మాస్టర్ ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ చేశారు. విద్యార్థి దశలో క్రీడల్లో చురుగ్గా ఉండేవారు. ఫాదర్ ఆఫ్ పాథాలజీ ఇన్ సింగపూర్‌గా పేరున్న వైద్య శాస్త్రవేత్త ప్రొఫెసర్ కె.షణ్మురత్నం కుమారుడే థర్మన్ షణ్ముగరత్నం . స్థానిక న్యాయవాది జేన్ యుమికో ఇట్టోగిని ఆయన పెళ్లాడారు.

# ఢిల్లీ ఐఐటిలో ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** దేశ రాజధానిలో విషాదం చోటు చేసుకుంది. ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఓ ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన హాస్టల్ గదిలో ఉరేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మృతుడిని 21 యేళ్ల అనిల్ కుమార్‌గా గుర్తించారు. అనిల్ మాథ్స్ అండ్ కంప్యూటింగ్‌లో బీటెక్ చదువుతున్నాడు. అతడు క్యాంపస్‌లోని వింద్యాంచల్ హాస్టల్‌లో నివసిస్తున్నాడు. హాస్టల్ నిబంధనల ప్రకారం అనిల్ గత జూన్‌లో రూమ్‌ను ఖాళీ చేయాల్సి ఉంది. కానీ కానీ కొన్ని సబ్జెక్టులు తప్పడంతో అవి క్లియర్ చేసేందుకు మరో ఆరు నెలల సమయం ఇచ్చారు. ఈ క్రమంలో అనిల్ గదిలోకి వెళ్లి ఎంతకీ బయటకు తిరిగి రాకపోవడంతో హాస్టల్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చి తలుపులు బద్దలు కొట్టి చూడగా, అనిల్ ఫ్యాన్‌కు ఉరేసుకొని విగత జీవిగా కనిపించాడు. అయితే సబ్జెక్టులు తప్పడంతోనే తీవ్ర ఒత్తిడికి లోనై ఆ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. విద్యార్థి గదిలో ఎలాంటి సూసైడ్ నోట్ లభ్యం కాలేదు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# భవిష్యత్ ప్రయోజనాలకే భానుడిపై పరిశోధనలు

# సూర్యుడికి కోపం వచ్చిందా?

## - ముందుగా పసిగడితే అనర్థాలను తట్టుకోవచ్చు

## - అంతరిక్షంలోని శాటిలైట్లతో పాటు భూమి మీద ప్రజలను రక్షించుకోవచ్చు

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** విశ్వంలోనే అత్యంత శక్తివంతమైన గ్రహం సూర్యుడు. మానవాళికి వెలుగులు ప్రసాదించే దేవుడు. సూర్య భగవానునికి నిద్రలేస్తూనే సూర్య నమస్కారాలు చేసేవారు ఇప్పటికీ ఎంతోమంది ఉన్నారు. అందులోనూ భక్తిప్రపత్తులకు, సాంప్రదాయాలకు నిలయమైన మన భారతదేశంలో సూర్యుడికి ఇచ్చే స్థానం ఎంతో గొప్పది. సప్తాశ్వ రథ మారుఢన్ అంటూ సూర్యుని రథ సప్తమి రోజున పూజిస్తారు. సూర్యుడికి ఎంతో ఇష్టమైన రథసప్తమి హిందువులకు అత్యంత పవిత్రమైన రోజు. ఇన్ని ప్రత్యేకతలు ఉన్న ఆదిత్యునిపై మనకు పరిశోధనలు అవసరమా అంటూ కొంతమంది ప్రశ్నిస్తున్నారు. అయితే సూర్యునిపై పరిశోధనలు ఎంతో అవసరమని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. భూమికి, సూర్యునికి మధ్య ఏకంగా 15 కోట్ల కిలోమీటర్ల దూరం ఉంది. అంత దూరం నుంచి వస్తున్న కిరణాలు మనకు వెలుగును ఇవ్వడమే కాకుండా అప్పుడప్పుడు ఎండ వేడిమిని పెంచుతున్నాయి. ఇది ఒక సౌర తుపానుగా ఇటీవల బాగా ప్రచారంలో ఉంది. ఈ కారణం చేత ప్రపంచ అంతరిక్ష శాస్త్రవేత్తలు కూడా సూర్యుడి వేడి ప్రభావం, అది ఏ ఏ సమయాల్లో భూమిని ప్రచండ వేడితో తాకుతుందో అనే పరిశోధనలు అవసరమని ప్రయోగాలు చేపట్టారు. ప్రస్తుతం ఈ వంతు మన ఇస్రోకు వచ్చింది. అసలే చంద్రయాన్-3 ప్రయోగంలో మన విక్రమ్, ప్రజ్ఞాన్‌లు ఎంతో విలువైన పరిశోధనలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో సూర్య పరిశోధనలు చేసే అర్హత భారత్‌కు ఉందని ప్రపంచ మేధావులు తలపోస్తున్నారు. అంతరిక్షంలో ఇప్పటికి కొన్ని వేల ఉపగ్రహాలు పరిభ్రమిస్తూ ప్రపంచ దేశాలకు సమాచారాలు అందిస్తున్నాయి. అయితే వాటి ఉనికి ఇటీవల ప్రశ్నార్థకమైంది. ఒకవైపు అంతరిక్షంలో వ్యర్థాలు పేరుకుపోవడం, మరోవైపు విపరీతమైన వేడికి ఉపగ్రహాలు పాడైపోయే ప్రమాదం ఉండటం వంటివి దీనికి కారణాలు. కమ్యూనికేషన్, వాతావరణం, మిలటరీ, నావిగేషన్ వంటి అవసరాలకు పంపిస్తున్న ఉపగ్రహాలు ఇప్పటికి 50వేల కోట్ల వ్యయంతో రూపొందించి అంతరిక్షంలోకి చేర్చి ఉన్నారు. అంటే ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు అంతరిక్షంలో అన్ని కోట్ల రూపాయలు పెట్టుబడులు ఉన్నాయి. సూర్యుడికి కోపం వస్తే ఈ శాటిలైట్లకు కూడా ముప్పు తప్పదని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే సూర్య పరిశోధనలు అవసరమయ్యాయి. భారత్ ప్రస్తుతం పంపిస్తున్న ఆదిత్య ఎల్1 ఒక వినూత్నమైనది. ఇది శాటిలైట్ కాదు. టెలిస్కోప్ అంతకన్నా కాదు. స్పేస్ క్రాఫ్ట్ కూడా కాదు. అందుకనే దీన్ని స్పేస్ వర్క్ స్టేషన్‌గా కొందరు పేర్కొంటున్నారు. ఈ వర్క్ స్టేషన్‌లో పంపిస్తున్న ఆదిత్య ఎల్1 కార్బన్ టు కార్బన్ కోటింగ్‌తో అత్యంత క్షేమంగా రూపొందించారు. ఇందులో ఏడు సాంకేతిక ఉపకరణాలు అమర్చి ఉన్నారు. ఈ కారణం చేతనే భూమికి, సూర్యుడికి మధ్యలో 15 లక్షల కిలోమీటర్ల భూమికి దూరంలోని ఎల్1 పాయింట్‌లో ఈ స్పేస్ వర్క్ స్టేషన్‌ను చేర్చి ప్రయోగాలు చేపడుతున్నారు. ముఖ్యంగా సూర్యుడి నుంచి వచ్చే అధిక వేడి ఏఏ సమయాల్లో ఎలాంటప్పుడు వస్తుందన్నది ముందుగానే తెలుసుకోగలిగితే కొంత అవాంతరాలను ఎదుర్కోవచ్చని కొందరి నమ్మకం.

ప్రస్తుతం ముందుగానే వాతావరణ హెచ్చరికలు చేస్తున్న ఉపగ్రహాలలాగా ఆదిత్య ఎల్1 నుంచి కూడా ముందుగా సమాచారం అందితే ముందుజాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుందని వీరి నమ్మకం.

అందుచేత ఇస్రో శాస్త్రవేత్తలు ఈ ప్రయోగాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. నిన్న లూనార్ మిషన్‌ను విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో నేడు సోలార్ మిషన్‌ను అదే రీతిలో ప్రయోగించడంతో ఇక 125 రోజుల ప్రయాణంలో ఎల్1 అనే లాంగ్ రేంజ్ పాయింట్‌కు చేరి సుదీర్ఘకాలం సూర్యునిపై పరిశోధనలు చేస్తుందని నమ్ముతున్నారు.

# ప్రాణం తీసిన పిండిమర - నలుగురు దుర్మరణం!

**జైపూర్, సెప్టెంబరు 2:** రాజస్థాన్‌లోని బాడ్మేర్‌లో విద్యుదాఘాతానికి నలుగురు బలయ్యారు. పిండిమరకు విద్యుత్ ప్రవహించిన నేపథ్యంలో వీరు ఒకరిని కాపాడబోయి మరొకరు మృతి చెందారు. మృతులలో ఇద్దరు చిన్నారులతో పాటు ఒకే కుటుంబానికి చెందిన నలుగురు సభ్యులున్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టంనకు తరలించి, ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునే పనిలో పడ్డారు. మీడియాకు అందిన వివరాల ప్రకారం బాడ్మేర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆరంగ్ గ్రామంలో చోటు చేసుకుంది. ఈ ప్రాంతానికిచెందిన అర్జున్ సింగ్ ఇంటిలో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ఘటన జరిగిన సమయంలో ఇంటిలో అర్జున్‌సింగ్ లేడు. అతని భార్య పిండిమరలో గోధుమలను ఆడిస్తుండగా ఆమె విద్యుదాఘాతానికి గురయింది. బాధతో తల్లి విలవిలలాడుతుండగా, వారి ఇద్దరి పిల్లలను ఆమెను పట్టుకుని కాపాడే ప్రయత్నం చేశారు. అయితే వారు కూడా విద్యాదాఘాతానికి గురయ్యారు. బాధితుల అరుపులు విన్న అర్జున్ సింగ్ బంధువు హాకెసింగ్ అక్కడికి వచ్చి, వారిని కాపాడేందుకు ప్రయత్నించాడు. అయితే అతను కూడా విద్యుదా ఘాతానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో మొత్తం నలుగురు



మృత్యువాత పడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృత దేహాలను పోస్టు మార్టం కోసం తరలించారు. ఈ ఘటన గురించి జిల్లా కలెక్టర్ అంజుమ్ తాహిర్ సమా మాట్లాడుతూ, పిండిమరకు విద్యుత్ ప్రవాహం జరిగి, దానిని ముట్టుకున్న నలుగురు మృతి చెందారని తెలిపాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

# మాజీ ప్రధాని థక్సిన్ శిక్ష యేడాదికి తగ్గింపు



**బ్యాంకాక్, సెప్టెంబరు 2:** మాజీ ప్రధాని థక్సిన్ షినవత్ర జైలు శిక్షను ఎనిమిదేళ్ల నుంచి ఏడాదికి తగ్గిస్తూ థాయ్‌లాండ్ రాజు మహా వజిరాలోంకర్న్ కీలక నిర్ణయం తీసుకున్నారు. 74 ఏళ్ల థక్సిన్ 2006లో సైనిక తిరుగుబాటు కారణంగా ప్రధాని పదవి నుంచి వైదొలిగారు. 2008లో రాజకీయ ప్రేరేపిత ఆరోపణలపై జైలు శిక్ష విధించిన కారణంగా థక్సిన్ దేశం నుంచి పారిపోయారు. విదేశాల్లో ఉంటున్న షినవత్ర 15 ఏళ్ల తర్వాత థాయ్‌లాండ్‌కు తిరిగొచ్చారు. ఇటీవల ఆయన థాయ్‌లాండ్ చేరుకోవడంతో పోలీసులు అరెస్టు చేశారు. వివిధ కేసుల్లో ఆయనకు సుప్రీంకోర్టు 8 యేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే థక్సిన్ అనారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శిక్షను ఏడాదికి తగ్గిస్తూ రాజు నిర్ణయం తీసుకున్నట్లు న్యాయ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

# భార్యను వివస్త్రనుచేసి గ్రామంలో ఊరేగించిన శాడిస్టు కుటుంబం



**జైపూర్, సెప్టెంబరు 1:** పక్కింటియువకుడితో వివాహేతర సంబంధం కలిగి ఉందన్న అనుమానంతో ఏకంగా భార్యను పూర్తిగా వివస్త్రనుచేసి కొడుతూ వీధుల్లో ఊరేగించిన శాడిస్టు భర్త ఉదంతంతో పోలిసులు రంగప్రవేశంచేసి ఆరుగురిని అరెస్టుచేసారు. ప్రతాప్‌ఘర్ జిల్లాలోజరిగిన ఈ సంఘటన కలకం సృష్టించింది. 21 ఏళ్ల గిరిజన యువతికి ముందే పెళ్లి అయింది. ఆమె పక్కింటియువకుడితో సంబంధం ఉందన్న అనుమానం అత్త మామలకు వచ్చింది. ఆమెభర్త అత్తమామలు ఆగ్రహించి మహిళను కిడ్నాప్‌చేసి వారి గ్రామానికి తీసుకొచ్చిచ ఆమెపై దాడిచేసారు. ఆమె ఒంటిపై ఉన్న దుస్తులు తొలగించి వీధుల్లో నగ్నంగా ఊరేగించారు. మహిళ సాయం కోసం అరిచినా సాయంచేసేందుకు ముందుకురాకపోగా ఈ సన్నివేశాన్ని వీడియోతీసి వైరల్‌చేసారు. అందరిముందే మహిళను ఆమె భర్త దుస్తులు విప్పేందుకు ప్రయత్నించడం ఈ విడియోలో కనిపిస్తోంది. మొత్తం పది మందిపై కేసులునమోదుచేసిన పోలీసులు ఆరుబృందాలుగా ఏర్పడి దర్యాప్తుచేసారు. ప్రతాప్‌ఘడ్ ఎస్పీ అమిత్‌కుమార్‌గ్రామంలోనే ఉండి విచారణచేస్తున్నారు. ఈకేసులో ఇప్పటివరకూ నలుగురిని అదుపులోకి తీసుకున్నామని మొత్తం అందరినీ అరెస్టుచేస్తామన్నారు. సీఎం అశోక్‌గెహ్లోత్ ఈఘటనపై తీవ్రంగా స్పందించారు. కుటుంబ కలహాలతో ఒక మహిళను ఆమె భర్త అత్తమామలు వివస్త్రనుచేసిన విడియోకలవరానికి గురిచేస్తోంది. ఎడిజిపిని సంఘటన స్థలానికి పంపించి కఠిన చర్యలు తీసుకోవాలని డిజిపిని ఆదేశించాం. నీచమైన చర్యకు పాల్పడిన ఇలాంటి వారికి సమాజంలో చోటులేదని వీరిని వీలైనంత త్వరగా కటకటాల వెనక్కినెట్టి విచారణచేస్తామని చెప్పారు.



# సర్టిఫికెట్లపై ఆధార్ నంబర్ వద్దు

## వర్సిటీలకు యుజిసి లేఖ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ యుజిసి కీలక నిర్ణయం తీసుకుంది. డిగ్రీలు, ప్రొవిజన్ సర్టిఫికెట్లపై పూర్తి ఆధార్ నంబర్ ముద్రించవద్దని వర్సిటీలకు సూచించింది. వ్యక్తిగత వివరాలు బయటకు వెళ్లే అవకాశముందన్న ఆందోళనలను పరిగణలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వర్సిటీలకు రాసిన లేఖలో పేర్కొంది. ఉడాయ్ నిబంధనల ప్రకారం ఆధార్ నంబర్‌ను కలిగి ఉన్న ఏ సంస్థ కూడా వ్యక్తి పూర్తిఆధార్ నంబర్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ బయటపెట్టరాదు. డిగ్రీలు, ప్రొవిజన్ సర్టిఫికెట్లపై ఆధార్‌నంబర్ ముద్రించటాన్ని అనుమతించం. భారత విశిష్ట ప్రాధికార సంస్థ నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలి అనియూజిసి సెక్రెటరీ మనీష్‌జోషి వర్సిటీలకు రాసిన లేఖలో తెలిపారు. డిగ్రీ మార్కుల మెమోలపై పూర్తి ఆధార్ నంబర్ ముద్రిస్తే అడ్మిషన్ వెరిఫికేషన్ సమయంలో సాయపడుతుందని కొన్ని రాష్ట్రప్రభుత్వాలు సూచిస్తున్నాయి. ఈ సమయంలో యుజిసి ఈ ఆదేశాలను జారీ చేయడం గమనార్హం.

# అంతరిక్ష పరిశోధనలో సత్తా చాటుతున్న మహిళా శాస్త్రవేత్తలు



**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** అంతరిక్ష పరిశోధనలో మహిళా శాస్త్రవేత్తలు ఇటీవల రాణిస్తున్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న భారత మహిళామణులు కీలక ప్రయోగాల్లో భాగం పంచుకుంటున్నారు. ప్రారంభం నుంచి అంతరిక్ష పరిశోధన సంస్థలో అంచలంచెలుగా మహిళలు ఎదుగుతున్నారు. నాసా వారి అంతరిక్ష యాత్రలో పాలుపంచుకున్న కల్పనాచావ్లా మన భారతీయురాలు కావడం గర్వకారణం. ఆమెతో పాటు గతంలో ఎంతోమంది ఇచ్చిన స్ఫూర్తితో ఇటీవల ఇస్రోలో పనిచేసే వారి సంఖ్య 30 శాతానికి పెరిగింది. అయితే కేవలం కంప్యూటర్ల వద్ద కూర్చొని పనిచేసే వారే కాకుండా కొన్ని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు నాయకత్వం వహించే స్థాయికి మహిళలు చేరుకున్నారు. శనివారం జరిగిన ఆదిత్య ఎల్1 ప్రాజెక్టుకు డైరెక్టర్‌గా నిగర్‌షాజీ వ్యవహరించారు. ఈమె తమిళనాడులోని శంగోట్టై పట్టణానికి చెందిన వారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి అనంతరం ఇస్రోలో చేరి ప్రస్తుతం ఏకంగా సూర్య పరిశోధనలకు ప్రయోగించిన ఆదిత్య ఎల్1కు ప్రాజెక్టు డైరెక్టర్‌గా ఎదగడం ఆమె కృషికి తార్కాణం. అసలు చంద్రయాన్-2, చంద్రయాన్-3 ప్రయోగాల్లోనూ మహిళా శాస్త్రవేత్తల పాత్ర చిన్నది కాదు. చంద్రయాన్-2లో వనితా ముత్తయ్య కీలక పాత్ర పోషించారు. ఈమె కూడా తమిళనాడుకు చెందినవారు. చంద్రయాన్-3లో అసోసియేట్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా చిత్తూరు జిల్లా నగరి మండలం తడుకుపేటకు చెందిన కాళహస్తి కల్పన వ్యవహరించారు. గతంలో జరిగిన ఓషన్ శాట్3 శాటిలైట్ నిర్మాణంలో తేన్‌మొళి సెల్వి కీలక పాత్ర పోషించగా, ఇటీవల భూటాన్ గ్రౌండ్ స్టేషన్‌కి సారథిగా షాద్‌నగర్‌కు చెందిన గొట్టిముక్కల ఉమాదేవి ఎంపికయ్యారు. భారత శాస్త్రవేత్తలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని కొన్నేళ్లుగా శ్రమిస్తున్న గగన్‌యాన్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా డాక్టర్ విఆర్ లలితాంబిక వ్యవహరిస్తున్నారు. ఇది సుదీర్ఘకాలం చేసే పరిశోధన అసలు ఇస్రోలో మొట్టమొదటిగా ఒక మహిళా శాస్త్రవేత్త ప్రాజెక్టు డైరెక్టర్‌గా కొనసాగిన సంఘటన టికె అనురాధతో ప్రారంభమైంది. మొత్తంమీద మహిళలకు ఇటీవల ఇస్రోలో ప్రాధాన్యం పెరిగింది. దీనికి తగ్గట్లే చంద్రయాన్-3 ప్రయోగ విజయం తర్వాత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రత్యేకంగా మహిళా శాస్త్రవేత్తలతో సమావేశమై ముచ్చటించారు. ఇస్రో చేపట్టిన పలు కీలక అంతరిక్ష ప్రయోగాల్లో తమిళ శాస్త్రవేత్తలు ప్రాజెక్టు డైరెక్టర్లుగా వ్యవహరించారు. చంద్రయాన్-1లో మైల్‌సామి అన్నాదొరై, చంద్రయాన్-2కు వనితా ముత్తయ్య, చంద్రయాన్-3 ప్రాజెక్టులో వీరముత్తువేల్, ఆదిత్య ఎల్1 ప్రాజెక్టులో నిగర్‌షాజీలు ప్రాజెక్టు డైరెక్టర్లుగా వ్యవహరించి తమిళనాడులో అంతరిక్ష పరిశోధన శాస్త్రవేత్తలకు కొదవ లేదని నిరూపించారు.

# ఇండియాకాదు భారత్ అని పిలవండి

## ఆర్ఎస్ఎస్ చీఫ్ భగవత్ పిలుపు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ఇండియా ఒక హిందూ దేశమని, అందువల్ల ఇకపై ఇండియా పేరును కాకుండా భారత్ అని పిలుచుకోవాలని ఆర్ఎస్ఎస్‌చీఫ్ మోహన్‌భగవత్ తెలిపారు. నాగ్‌పూర్,గౌహతిల్లో జరిగిన కార్యక్రమాల్లో మాట్లాడుతూ భారతీయులందరూ హిందువులేనని అందువల్లనే హిందూ అంటేనే అందరు భారతీయులను స్ఫురింపచేస్తుందని పేర్కొన్నారు. హిందూస్థాన్ అనేది ఒక హిందూ దేశమని అది వాస్తవమని, సిద్ధాంతపరంగా భారతీయులందరూ హిందువులేనని, హిందువులు అంటే భారతీయులని ఆయన పేర్కొన్నారు. భారత్‌లో ఉన్నవారంతా కూడా హిందూ సంస్కృతి, ప్రాచీన హిందూ కుటుంబాలకు చెందినవారేనని, హైందవ భూమిలో జీవిస్తున్నవారేనని ఆయన నాగ్‌పూర్‌లోజరిగిన సభలో వెల్లడించారు. కొందరు ఈ వాస్తవాన్ని అంగీకరించారని, అయితే ఆచరణలో పెట్టడంలేదని, వారి అలవాట్లు, స్వార్థం కోసమే వీటిని ఆచరించడంలేదన్నారు. సంఘ్ సిద్ధాంతాల్లో మాత్రం ఎలాంటి మార్పులుండవని, ప్రపంచం మొత్తం ఒక్కటేవిధంగా ఉంటుందని అన్నారు. ఎవరు అంగీకరించినా అంగీకరించకపోయినా భారత్ హిందూదేశమని అన్నారు. స్వదేశీ కుటుంబ విలువలు, క్రమశిక్షణకు సమిష్టి కృషిజరగాలన్నారు. ఇందుకోసం ప్రజలు ఇండియాకు బదులు భారత్ అన్న పదాన్ని అలవాటుగా మార్చుకోడాలని అన్నారు. భారత్ అనేపదాన్ని ప్రాచీనకాలంనుంచి వినియోగిస్తున్నారన్నారు. ప్రపంచంలోని అన్నిదేశాల్లో భారత్ శక్తివంతమైనదిగా మారిందని, భారత్ లేకుండాప్రపంచం ముందుకు వెళ్లేదిలేదని అన్నారు. ప్రపంచానికి యోగాతో అనుసంధానం అయ్యామని భగవత్ అన్నారు. తల్లితండ్రులు తమ పిల్లల సంస్కృతి, సాంప్రదాయాలు, కుటుంబ విలువలపై అవగాహన పెంచాలనిసూచించారు.

# న్యాయవ్యవస్థపై వివాదాస్పద వ్యాఖ్యలు

## రాజస్థాన్ సిఎంకు షోకాజ్ నోటీసులు

**జైపూర్, సెప్టెంబరు 2:** న్యాయవ్యవస్థపై రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ చేసిన వ్యాఖ్యలు ఇటీవల వివాదాస్పదమయ్యాయి. ఈ క్రమంలోనే రాజస్థాన్ హైకోర్టు శనివారం సిఎం గెహ్లాట్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. వివాదాస్పద వ్యాఖ్యల విషయంలో గెహ్లాట్‌పై సుమోటోగా క్రిమినల్ ధిక్కార చర్యలు తీసుకోవాలని కోరుతూ ఓ న్యాయవాది హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై శనివారం విచారణ చేపట్టిన జస్టిస్ ఎంఎం శ్రీవాస్తవ, జస్టిస్ అశుతోష్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లోగా జవాబు ఇవ్వాలని సిఎం గెహ్లాట్‌ను ఆదేశించింది. ఇటీవల జైపూర్‌లో మీడియాతో మాట్లాడిన గెహ్లాట్ ఈ రోజుల్లో న్యాయవ్యవస్థలో అవినీతి పెచ్చరిల్లిపోయిందని ఆరోపిస్తూ తీర్పుల విషయంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీనిపై పెద్దఎత్తున విమర్శలు రావడంతో తాను చెప్పింది వ్యక్తిగత అభిప్రాయంకాదన్నారు.



# మణిపూర్‌లో న్యాయవాది ఇల్లు దగ్ధం

**ఇంపాల్, సెప్టెంబరు 2:** మణిపూర్ హైకోర్టులో కుకనఈ జో తెగకు సంబంధించి వాదిస్తున్న మైయిటీ న్యాయవాది ఇంటిని దుండగులు తగులబెట్టారు. న్యాయవాది సోరైషామ్ చిత్తరంజన్ ఇంటిని పూర్తిగా దుండగులు తగులబెట్టినట్లు అధికారులు తెలిపారు. ఆయనతోపాటు మరో ఇద్దరు న్యాయవాదులు హైకోర్టులో పిటిషన్ దాఖలుచేయడంవల్లనే దుండగులు ఆగ్రహించి ఇంటిని తగులబెట్టారని తెలుస్తోంది. కుకీజో విద్యావేత్త ప్రొఫెసర్ ఖామ్‌ఖాన్‌సువాన్ హాసింగ్ తరపున వాదించేందుకు ఉసంహరించుకుంటున్నట్లు పిటిషన్ దాఖలుచేయడంతో ఆగ్రహావేశాలతో ఆగంతకులు రగిలిపోయారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గుణేశ్వర్ శర్మ వారి విజ్ఞప్తిని ఆమోదించారు. ఈ విద్యావేత్తపై క్రిమినల్‌కేసులు నమోదయ్యాయి. మణిపూర్‌లో హింసపై ఆయన చేసిన వ్యాఖ్యలు ఆధారంగా కేసులు నమోదుచేసారు. హైకోర్టులోని కొందరు న్యాయవాదులు మాట్లాడుతూ సీనియర్ న్యాయవాది ఆనంద్‌గ్రోవర్ ఈకేసును పర్యవేక్షిస్తున్నారని, న్యాయవాది చిత్తరంజన్‌పాత్ర ఈకేసులో అతితక్కువ మాత్రమేనని వెల్లడించారు. ఐటిఎల్ఎఫ్ ఈ సంఘటనపట్ల తీవ్ర నిరసన వ్యక్తంచేసింది. హాసింగ్‌తరపున వాదించే న్యాయవాదులందరికీ హెచ్చరికలు అందుతున్నాయని ఆందోళన వ్యక్తంచేసారు. మైయిటీ రాడికల్స్ నుంచి విపరీతమైన బెదిరింపులు రావడంతో ఇద్దరు న్యాయవాదులు జింగో , సిహెచ్ విక్టర్, చిత్తరంజన్‌లు తాము ఉపసంహరించుకుంటున్నట్లు పిటిషన్ దాఖలుచేసారు.

# బాలాసోర్ ప్రమాదంలో ముగ్గురు అధికారులపై సిబిఐ ఛార్జిషీట్



**బాలాసోర్, సెప్టెంబరు 2:** ఒడిశాలోని బహనాగ బజార్‌స్టేషన్‌వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదంలో సిబిఐ అరెస్టుచేసిన ముగ్గురు అధికారులపైనా ఛార్జిషీటు దాఖలుచేసింది. ఐపిసి 304, సెఉక్షన్ 34 రెడ్‌విత్ 201, రైల్వే చట్టం 153 ప్రకారం కేసులునమోదుచేసి అభియోగపత్రం దాఖలుచేసింది. హత్యచేయాలన్న ఉద్దేశ్యం లేకపోయినా నిర్లక్ష్యపూరిత నేరం, సాక్ష్యం తారుమారుకు ప్రయత్నించారని వీరిపై అభియోగాలున్నాయి. ఈ ఏడాది జూన్‌లోనే ఈ ప్రమాదంజరిగింది. సుమారు 300 మందికిపైగా చనిపోగా 1200 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. రైల్వేలోని ముగ్గురు అధికారులనున సిబిఐ అరెస్టుచేసింది. సెక్షన్ విభాగం సీనియర్ ఇంజనీర్ అరుణ్‌కుమార్ మహంతా, సెక్షన్ ఇంజనీర్ అమీర్‌ఖాండ్, టెక్నీషియన్ పప్పుకుమార్‌లను అరెస్టులుచేసింది. ప్రమాదం జరిగిన జూన్ నెలలోనే మూడురోజుల తర్వాత సిబిఐ ఈకేసు దర్యాప్తును చేపట్టింది. ప్రస్తుతం వీరంతా జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. సిబిఐ తన దర్యాప్తులో లెవెల్‌క్రాసింగ్ గేట్ 94 వద్ద మరమ్మతులు బహనగ బజార్‌వద్ద మహంతా పర్యవేక్షణలో జరిగాయని, ట్రాక్ టెస్టింగ్‌కు బాధ్యత మహంతాదేనని సిబిఐ వాదించింది. ఓవర్‌హాల్, మార్పులు, మరమ్మతులు చేయడం, సిగ్నల్, ఇంటర్‌లాకింగ్ వ్యవస్థల ఏర్పాటు, మరమ్మతులు, సర్దుబాట్లు మొత్తం అన్నింటికీ మహంతా బాధ్యులని తేల్చారు. అయితే అధీకృత ప్రణాళికతో చేయలేదని సిబిఐ ఆరోపించింది. కోరమాండల్‌ఎక్స్‌ప్రెస్ రవాణా గూడ్సు రైలును బహనాగ బజార్‌స్టేషన్‌లో ఢీకొనడంద్వారా ఈ ప్రమాదం సంభవించింది. పట్టాలు తప్పిన కోచ్‌లు కొన్ని సమీప ట్రాక్‌లపై పడటంతో అటుగా వస్తున్న యశ్వంతపూర్ హైరా ఎక్స్‌ప్రెస్ ఢీకొనడంతో ప్రమాద తీవ్రత మరింతపెరిగింది. సిగ్నలింగ్ సర్క్యూట్ ఆల్టరేషన్ వ్యవస్థలో కొన్ని లోపాలవల్లనే ఈప్రమాదం జరిగిందని గూంటీ స్టేషన్‌వద్ద ఉత్తర సిగ్నల్ వ్యవస్థలో లోపాలున ఎలకొన్నట్లు గుర్తించింది. దీనివల్లనే కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ లూప్‌లైన్‌లోకి వచ్చి గూడ్స్ రైలును ఢీకొట్టినట్లు వెల్లడించారు.


డబుల్ ఇల్లు లబ్దిదారులకు ఇంటిపట్టాను అందచేస్తున్న మంత్రి తన్నీరు హరీష్‌రావు

# బిఆర్ఎస్ చేతల ప్రభుత్వం

## రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్‌రావు

**రామచంద్రాపురం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని కార్యక్రమాలను అమలు చేసి చూపించిన రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూర్‌లో కట్టిన డబుల్ బెడ్ రూం ఇండ్లలో మొదటి విడతగా 3500 ఇండ్లను స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి ఇండ్లలో గృహ ప్రవేశం చేసి లబ్ధిదారులకు ఇంటి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ 9వేల కోట్ల రూపాయలతో హైదరాబాద్‌లో 1 లక్ష డబుల్ ఇండ్లు నిర్మించామని పేర్కొన్నారు. లబ్ధిదారులకు 2 బిహెచ్‌కే కట్టించిన ప్రభుత్వం భారత దేశంలో ఒక్క తెలంగాణ మాత్రమే అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఖైరతాబాద్, నాంపల్లి, జూబ్లిహిల్స్, కార్వాన్, శేరిలింగంపల్లి, పటాన్‌చెరు, గోషామహల్ నియోజకవర్గ లబ్ధిదారులకు ఒక్కొనియోజకవర్గానికి 5వందల ఇండ్లచొప్పున ఇండ్లపట్టాలను మంత్రి అంద చేశారు. కార్యక్రమంలో ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యే లు గూడెం మహిపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, రాజాసింగ్, దానం నాగేందర్, ప్రకాష్‌గౌడ్, మాగంటి గోపీనాథ్, శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌కుమార్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే కుర సత్యనారాయణ, తెల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మల్లెపల్లి లలిత సోమిరెడ్డి వైస్ చైర్మన్ రాములు గౌడ్, కార్పోరేటర్లు పుష్పనగేష్, సింధు ఆదర్శ్‌రెడ్డి, జిహెచ్ఎంసి అధికారులు, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆయా మున్సిపల్ కమిషనర్లు, జిల్లాఅధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేలతో కలిసి లబ్దిదారులకు ఇంటి పత్రాలను పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌యాదవ్

# పేదలు ఆత్మగౌరవంతో బతకాలన్నదే సిఎం ఆశయం: మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

## బహదూర్‌పల్లిలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ప్రారంభం

## ఎమ్మెల్యేలతో కలిసి 1700మంది లబ్దిదారులకు ఇంటిపత్రాలు పంపిణి

**దుండిగల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** పేదలు ఆత్మగౌరవంతో బ్రతకాలన్న ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆశయం మేరకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించి ఉచితంగా అం దజేస్తుం దని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బహదూర్‌పల్లిలో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్, మాధవరం కృష్ణారావు లతో కలిసి ప్రారంభించి కాలనీలో మొక్కలు నాటారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బహాదూర్‌పల్లిలో రూ,76.50కోట్లతో 900 ఇండ్లు, దొమ్మరపోచం పల్లిలో రూ,140కోట్లతో 1620 ఇండ్లు, గాజులరామారంలో రూ,11కోట్లతో 144 ఇండ్ల సమూదాయాలను నిర్మించారు. ర్యాండోమైజేషన్ పద్దతిలో డ్రా నిర్వహించి సనత్‌నగర్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, కంటోన్మెంట్ నియోజకవర్గాలకు చెందిన 1700మంది లబ్దిదారులకు ఇండ్లను కేటాయిస్తూ లబ్దిదారులకు మంత్రి ఇంటి పత్రాలను పంపిణీ చేశారు. పేద ప్రజల సొంత ఇంటి కల నేరవేర్చాలనే సదుద్దేశ్యంతో జిహెచ్ఎంసి పరిధిలో 109 ప్రాంతాల్లో రూ,10వేల కోట్ల రూపాయల వ్యయంతో లక్ష నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఇందులో 73 ప్రాంతాల్లో 69,532 ఇండ్ల నిర్మాణం పూర్తవగా మరో 36 ప్రాంతాల్లో 30,468 ఇండ్లు నిర్మాణ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మొదటి విడతలో జిహెచ్ఎంసి పరిధిలోని 8 ప్రాంతాల్లో ఒక్కరోజే నియోజకవర్గానికి 500మంది చొప్పున 11,700 మంది లబ్దిదారులకు ఇండ్లు పంపిణీ చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో జిహెచ్ ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రాస్, కలెక్టర్లు అనుదీప్ దూరిషెట్టి, అమోయికుమార్, అడిషినల్ కలెక్టర్ ఆగస్త్యన్, విజయేందర్‌రెడ్డి, హౌసింగ్ సిఇ సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అధికార పార్టీ వారికే కేటాయించారని ఆందోళన:** కాగా అధికార పార్టీకి చెందిన వారికే ఇండ్లను కేటాయించారని ఆరోపిస్తూ దరఖాస్తుదారులు పెద్ద ఎత్తున్న ఆందోళనకు దిగారు. దీంతో మంత్రి కలుగజేసుకొని సముదాయించిన ఆందోళన విరమించలేదు. దీంతో పోలీసులు జోక్యం చేసుకొని ఆందోళనకారులను చెదరగొట్టారు. అయితే ప్రతిపక్షపార్టీలు, ప్రభుత్వఆదరణను ఓర్వలేని కొందరూ దుర్మార్గులు, కొన్ని మీడియాసంస్థలు పనిగుట్టుకొని రెచ్చగొడుతున్నారని మంత్రిఆగ్రహంవ్యక్తం చేశారు.

**స్థానిక ప్రజాప్రతినిధులు గైర్హాజరు..** ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుల వర్గపోరు మరోసారి డబుల్ బెడ్‌రూమ్‌ల సాక్షిగా వెల్లడైంది. ఈకార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, జిహెచ్‌ఎంసి కార్పొరేటర్లు, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలారెడ్డి, కార్పొరేటర్లు, దుండిగల్ మున్సిపల్ చైర్మన్ క్రిష్ణవేణి, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, కౌన్సిలర్లు ఎవరు హాజరుకాకపోవడం చర్చనీయాంశంగా మారింది. కుత్బుల్లాపూర్ టికెట్ ఎమ్మెల్యే వివేకానంద్‌కు కేటాయిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికి స్థానిక నేతలు సహకరించేందుకు ససేమిరా అంటున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# రామగుండంలో 1,18,335 టన్నుల యూరియా ఉత్పత్తి

## ఫ్యాక్టరీ చీఫ్ జనరల్ మేనేజర్ సుధీర్

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ (ఆర్ఎఫ్‌సీఎల్)లో గతనెలలో 1,18,335 టన్నుల యూరియాను ఉత్పత్తి చేసింది. ఈ మేరకు దీనికి సంబంధించిన వివరాలను రామగుండం ఎరువులప్లాంట్ చీఫ్ జనరల్ మేనేజర్ సుధీర్‌కుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు. నీమ్ కోటెడ్ యూరియా ఉత్పత్తి చేసినట్లు చెప్పారు. ఆగస్టు నెలలో ఉత్పత్తి చేసిన యూరియాలో 25,208.55 టన్నులు తెలంగాణకు, 29,208.96 టన్నులు ఆంధ్రప్రదేశ్‌కు, 33,222.06టన్నులు కర్నాటకకు,10,846.35 టన్నులు మహారాష్ట్రకు, 8,177.76టన్నులు చత్తీస్‌గఢ్‌కు, 11,672.10టన్నులు తమిళనాడు రాష్ట్రాలకు యూరియాను సరఫరా చేసినట్లు వివరించారు. కాగా రామగుండం ఎరువుల ప్లాంట్‌లోని యూరియా ఉత్పత్తి జరిగేందుకు కీలకమైన హీట్‌ఎక్స్ఛేంజర్ లోట్యూబ్‌జాయింట్ లీకేజీకావడంతో శుక్రవారంనుండి షట్‌డౌన్‌చేసినట్లు వెల్ల డించారు.దీంతో దాదాపువారంరోజులపాటు యూరియాఉత్పత్తి నిలిచిపోతుందన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు మరో డిఎ, త్వరలో పెండింగ్ బకాయిలు కూడా చెల్లింపు

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ఆర్టీసీ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 8వ విడత కరువు భత్యం (డిఎ) ఇవ్వాలని ఆ సంస్థ యాజమాన్యం నిర్ణయించింది. అంతేకాకుండా త్వరలోనే పెండింగ్ బకాయిలను కూడా ఉద్యోగులకు ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తోంది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ఏడాది జనవరి నుండి ఉద్యోగులకు ఇవ్వాల్సి ఉన్న 5 శాతం డిఎను మంజూరు చేస్తున్నట్లు సంస్థ ఎండి సజ్జనర్ తెలిపారు.

# చర్లపల్లి శాటిలైట్ టెర్మినల్‌ను తనిఖీ చేసిన జిఎం

**హైదరాబాద్ (తార్నాక), సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** జంటనగరాలకు కొత్త ప్రత్యామ్నాయ కోచింగ్ టెర్మినల్ గా అభివృద్ధి చేయబడుతున్న చర్లపల్లి రైల్వే స్టేషన్ శాటిలైట్ టెర్మినల్ పనుల పురోగతిని దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మౌలిక సదుపాయాల పనులు, ప్రయాణికుల సౌకర్యాలకు సంబంధించిన పనుల పురోగతిని జనరల్ మేనేజర్‌కు అధికారులు వివరించారు. జనరల్ మేనేజర్ బృందాన్ని అభినందించి పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న స్టేషన్ నూతన భవనాన్ని జీఎం అరుణ్ కుమార్ జైన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జీఎం అరుణ్‌కుమార్ మాట్లాడుతూ జంట నగరాల్లో చర్లపల్లి రైల్వే స్టేషన్ నాలుగో అతిపెద్ద ప్యాసింజర్ టెర్మినల్‌గా అవతరించనుందన్నారు. అభివృద్ధి కోసం రైల్వే బోర్డు రూ.221 కోట్లను సవరించి అంచనా వ్యయంతో మంజూరు చేసిందన్నారు. ఈ అభివృద్ధి పనులు ఈ సంవత్సరం చివర నాటికి పూర్తి కానున్నాయని వెల్లడించారు. ఎంఎంటీఎస్ స్టేషన్ రెండవ దశ ప్రాజెక్టులో భాగంగా అనేక సౌకర్యాలు అందు బాటులోకి వస్తాయని చెప్పారు. ఈ ఏడాది బడ్జెట్‌లో చర్లపల్లి శాటిలైట్ టెర్మినల్ అభివృద్ధికి రూ. 82 కోట్లను కేటాయించిందన్నారు. చర్లపల్లి పిట్ లైన్ల కోసం ఆల్ వెదర్ కవర్ షెడ్ నిర్మించాలని ప్రతిపాదించడం జరిగిందన్నారు. జీఎం వెంట చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.నాగ్యా, రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్, డిఆర్ ఎంలు పాల్గొన్నారు.


శనివారం చర్లపల్లి టెర్మినల్ పనులను పరిశీలిస్తున్న జీఎం అరుణ్‌కుమార్ జైన్

# వర్షాభావంతో నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవాలి

## జాతీయ కిసాన్ సెల్ కాంగ్రెస్ వైస్ ప్రసిడెంట్ కోదండరెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 2ప్రభాతవార్త :** వర్షాభావంతో రాష్ట్రంలో నష్టపోతున్న రైతాంగంను తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆదుకోవాలని జాతీయ కిసాన్ సెల్ కాంగ్రెస్ వైస్ ప్రసిడెంట్ కోదండరెడ్డి డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో కోదండరెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ కెసిఆర్ వరి, పత్తి పంటలు కాకుండా ఇరత పంటలు వేయమంటేనే రైతులు సాగు చేశారని వర్షాభావం కలగడం వల్ల రైతాంగం అగమౌతున్నారని ఆవేదన చెందారు. నల్లగొండ మహబూబ్‌నగర్ రంగారెడ్డి జిల్లాలో దయనీయంగా వుంది. మేము ఎండోమెంట్ డిపార్టుమెంట్‌తో మాట్లాడి దేవాలయాల్లో పూజలు చేయమని చెప్పాం అని ఆయన అన్నారు. కెసిఆర్ ఫాంహౌజ్‌కు కెటిఆర్ విదేశాలో విహారయాత్రకు పరిమితమైనారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయమంత్రి వ్యవసాయశాఖ అధికారులు ఎక్కడ వున్నారో తెలియడంలేదని విమర్శించారు. తెలుగురాష్ట్రాల్లో ఒకే రీతిలో వాతావర్ణ పరిస్థితులు వున్నాయని కానీ అక్కడి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రివ్యూచేసి ఎప్పటి కప్పుడు వ్యవసాయం పై ఆరా తీస్తున్నారు. కానీ చంద్రశేఖర్‌రావు రివ్యూచేయడంలేదు ఏమంటే మాదీ కిసాన్ సర్కార్ అని నినదిస్తాడు అని ఎద్దేవా చేశారు. జులైలో అధిక వర్షాలతో పంట నష్టపోయినా కెసిఆర్ పట్టించుకోలేదని పంటనష్టపరిహారం అందించలేదని ఆరోపించారు. రైతుకు బిఆర్ఎస్‌పాలకువల్ల ప్రకృతి వైపరిత్యాలతో తీవ్రనష్టం కలుగుతోన్నది రుణమాఫీతో సంబంధంలేకుండా రైతును ఆదుకోవాలని ఆయన కోరారు. కిసాన్‌స్టేట్ సెల్ ప్రసిడెంట్ అన్వేషన్‌రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ఏమైనా మూడు గంటల కరెంటు కావాలా మూడు పంటలకు నీరు కావాలా అని ప్రశ్నిస్తుంటారు కానీ ప్రాజెక్టులు ఎండిపోతున్నా కృత్రిమవర్షాల కోసం ఆలోచించడంలేదని ఆవేదన చెందారు. గతంలో ఇలాంటి పరిస్థితి వస్తే కృత్రిమ వర్షాల కోసం యాగాలు చేసేది అనిగుర్తుచేశారు. దక్షిణతెలంగాణ ఎండి పోతుంది. ప్రాజెక్టుల్లో ఎక్కడ ఎనీరు పారుతున్నాయి వెంటనే సమీక్ష చేయాలని ఆయన కోరారు.


## కాంగ్రెస్‌ను విమర్శించడం కాదు..

# కెసిఆర్ ఎస్సీలకు చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నించు: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త: ఎస్సీ,మైనార్టీ ,వృద్దుల సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కాంగ్రెస్‌ను విమర్శించడం కాదు ముందు కెసిఆర్ దళిత గిరిజనలకు చేస్తున్న అన్యాయాలను ప్రశ్నించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హితవు చెప్పారు. శనివారం హైదరాబాద్ గాంధీభవన్‌లో జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ దళిత డిక్లరేషన్‌పై మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శలు చేయడం హాస్యాస్పదం అని అన్నారు. దళితుల సంక్షేమం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అని ఆయన అన్నారు. కెసిఆర్ సర్కార్ దళితులకు మూడెకరాల భూమి అని ఆశచూపారు ఎక్కడ పంచారని ఆయన ప్రశ్నించారు. ఇందిరమ్మ హయాంలో అసైన్డ్‌భూములు ఇచ్చామని అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ళుఇచ్చామని కానీ కెసిఆర్ ఎంత మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇచ్చారని ప్రశ్నించారు. దళితబంధు అర్హులైన లబ్దిదారులకు కాకుండ మీ పార్టీ ఆశ్రితులకు మాత్రమే పంచుతున్నారని అందులో పారదర్శకత లేనే లేదని ఆవేదన చెందారు. గత మూడేళ్ళలో దళితులకు బిసిలకుమైనార్టీలకు మీరు ఇచ్చి ఆర్థిక సహాయంపై శ్వేతపత్రం విడుదలచేయాలని ఆయన డిమాండ్ చేశారు. కెసిఆర్ మొదటి నాలుగు సంవత్సరాల పాలన కల్వకుంట్ల కుటుంబం కోసం కొనసాగించారని ఆఖరు సంవత్సరం ప్రజల కోసం పనిచేశారని ఆయన ఆరోపించారు.ఎన్నికల ముందు హడావిడిగా నోటిఫికేషన్లు పథకాలు ప్రకటిస్తూ వాటిని కూడా లోపభూయిష్ఠంగా నిర్వహిస్తూ అనేక మంది అక్రమార్కులకు అవకాశాలు కల్పిస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్ ఒక కొత్త రేషన్‌కార్డులు ఇవ్వలేదు. మేం దళితులకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ పెంచితే మీకు ఎందుకు ఉలికిపాటు అని జీవన్‌ప్రశ్నించారు. దళిత బంధువును ఏప్రాతిపదికన ఎంపిక చేస్తారో వివరించడంలేదని ఆరోపించారు.

# బయోటెక్నాలజీలో అమెరికాతో పరస్పర సహకారం

## వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** బయోటెక్నాలజీ రంగంలోని జీనోమ్ ఎడిటింగ్, ఇతర జన్యు సాధానాల వంటి పరిశోధన విషయాలల్లో అమెరికా, తెలంగాణ మధ్య పరస్పర సహకారాలు ఉంటాయని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. వాషింగ్టన్ డీసీలోని ఇంటర్నేషనల్ ఫుడ్ పాలసీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులతో శనివారంమంత్రితో కూడిన బృందం భేటీ అయింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెరుగైన వ్యవసాయ ఉత్పత్తుల కోసం కృషి చేయాలన్నారు. వ్యవసాయ అభివృద్ధికి వినూత్న సాంకేతికత ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం అవసరమని చెప్పారు. అంతేకాకుండా నేల నిర్వహణ, దాని ఆరోగ్య సంరక్షణ, మెరుగుదలకు సంబంధించిన విషయాల్లో సహాయ సహకారాలు తీసుకోనున్నట్లు తెలిపారు. అలాగే పశువుల ఆరోగ్య సమస్యలు, పశు పోషణకు సంబంధించిన అంశాలపై అవగాహన చేసుకోనున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో మరింత వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని తెలిపారు.

# పంటలకు విద్యుత్ ఇవ్వాలని రైతులచే సబ్‌స్టేషన్ ముట్టడి

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:**విద్యుత్‌సరఫరా సక్రమంగా చేయక పోవడంతో వానాకాలం పంటలు ఎండిపోతున్నాయంటూ రైతులు విద్యుత్ సబ్ స్టేషన్‌ను ముట్టడించారు. వివిధ ప్రాంతాల్లో గత వారంరోజుల నుండి వ్యవసాయానికి 6గంటలకు మించి విద్యుత్ సరఫరా ఇవ్వకపోవడంతో ప్రధానంగా పొట్ట దశలో ఉన్న పంటలు ఎండిపోతున్నాయి. దీనికి తగినట్లుగా ఉష్ణోగ్రతలు పెరగడంతో పంట పొలాలు నెర్రెలు తీస్తున్నాయి. విద్యుత్ సరఫరాను సక్రమంగా చేయడంలేదనే విషయాన్ని విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళదామంటేవారు ఫోన్లను సైతం లిఫ్ట్ చేయకపోవడంతో రైతాంగం లో ఆగ్రహావేశాలు పెల్లుబుకుతున్నాయి.ఈ నేపథ్యంలో ఆదిలాబాద్‌జిల్లా లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని రైతులు సబ్ స్టేషన్‌లో ఆందోళన కార్యక్రమనఖలను నిర్వహించారు. వ్యవసాయానికి పూర్తి స్థాయిలో కరెంటు సరఫరా చేయడం లేదని, కేవలం 6 గంటలకు మించి ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. కాగా దీనిపై స్పందించిన ఎఈ మాట్లాడుతూ పై అధికారుల నుండి వచ్చే ఆదేశాల ప్రకారమే వ్యవసాయ పంటలకు కరెంట్‌ను సరఫరా చేస్తున్నట్లు స్పష్టం చేశారు.అయితే సాంకేతిక సమస్య కారణంగా ఒక్కరోజు మాత్రమేవిద్యుత్‌సరఫరా సక్రమంగా చేయలేక పోయినట్లు తెలిపారు. ప్రణాళిక ప్రకారం విద్యుత్ సరఫరా చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు.

# 28న మిలాద్ ఉన్ నబీ సెలవు

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిలాద్ ఉన్ నబీ రోజైన సెప్టెంబరు 28వ తేదీని సాధారణ సెలవు దినంగా ప్రకటించింది. ఈ మేరకు శనివారం దీనికి సంబంధించి నిర్ణయం తీసుకుంది. కాగా నెల వంక ఆధారంగా ముస్లిం మత పెద్దలు మహమ్మద్ ప్రవక్త జయంతిని నిర్ణయిస్తారు. ప్రస్తుతానికి ఈ నెల 28వ తేదీని ప్రవక్త జయంతి రోజుగా ప్రకటించినా, నెలవంక ఆధారంగా సెలవు రోజు మారే అవకాశం ఉంటుందని ముస్లిం మత పెద్దలు చెబుతున్నారు. మహమ్మద్ ప్రవక్తను విశ్వ శాంతి కోసం అల్లాహ్ నియమించారని, అందుకే ఆయన జన్మించిన రోజు స్మరించుకుంటూ ఈద్ ఎ మిలాద్ ఉన్ నబీ పండుగను జరుపుకొంటారని పేర్కొంటున్నారు.


శనివారం సింహగర్జన పోస్టర్ ఆవిష్కరిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, బాలరాజుగౌడ్, శ్రీశైలం యాదవ్ తదితరులు

# దొరల గడీల పాలనకు అంతిమ ఘడియలు..

## 10న సరూర్‌నగర్ స్టేడియంలో బిసిల సింహగర్జన సభ: జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 2,ప్రభాతవార్త:** రాష్ట్రంలో దొరల గడీల పాలనకు అంతిమ ఘడియలు దగ్గర పడ్డాయని బిసిలకు రాజ్యాధికారమే లక్ష్యంగా ఈనెల 10న సరూర్‌నగర్ స్టేడియంలో బిసిల సింహగర్జన సభ నిర్వహిస్తున్నట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసి కులసంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గౌడసంఘాల జేఏసీ సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజుగౌడ్, యాదవసంఘూల జేఏసీ నేత చిన్నశ్రీశైలం యాదవ్‌తో కలిసి సింహాగర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా జాజుల మాట్లాడుతూ ప్రధాన పార్టీలన్నీ బిసిలకు 60టికెట్లు కేటాయించడంతో పాటు బిసిలకు ముఖ్యమంత్రి పదవి ఇస్తామనేలా ఈసింహాగర్జన సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. 10న సరూర్‌నగర్‌లో జరిగే సింహగర్జన సభకు వివిధ పార్టీల్లోని బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ ప్రతినిధులను ఆహ్వానిస్తున్నట్లు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. కావున రాష్ట్రంలోని బిసిలంతా ఇంటికొక్కరుగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో యువజన సంఘం అధ్యక్షులు కనకాలశ్యాంకురుమ, విద్యార్థిసంఘం అధ్యక్షులు విక్రంగౌడ్, మధు యాదవ్,భాస్కర్‌మేరు, మహిళాఅధ్యక్షురాలుమణిమంజరి తదితరులు పాల్గొన్నారు.


ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

# పార్లమెంట్‌లో వర్గీకరణబిల్లు పెట్టి , తమచిత్తశుద్ధిని నిరూపించుకోవాలి

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్, సెప్టెంబరు 2,ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకు అనుకూలమని చెబుతున్న బిజెపి ప్రభుత్వం వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగల చిరకాల స్వప్నమైన వర్గీకరణ కోసం ఈనెల 6నుంచి 22వరకు తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ తీసుకుంటున్న భవిష్యత్ కార్యాచరణను ఆయన ప్రకటించారు. ఆరో తేదీన రౌండ్‌టేబుల్ సమూవేశం నిర్వహిస్తామని, 7,8 తేదీల్లో అన్ని జిల్లా, మండల స్థాయిల్లో నిరసన దీక్షలు, 18,19 తేదీల్లో ఛలోఢిల్లీ కార్యక్రమంలో భాగంగా జంతర్‌మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఐదురోజులపాటు జరిగే పార్లమెంట్ సమూవేశాల్లో అనేక బిల్లులు ఆమోదించుకునే అవకాశం ఉందని అందులో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధ కల్పించేందుకు సైతం బిల్లు ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై బిజెపిపార్టీతో పాటు కాంగ్రెస్ తన చిత్తశుద్ధి నిరూపించుకునేందుకు ఇదే చివరి అవకాశం అని మందకృష్ణ పేర్కొన్నారు.

# పార్లమెంట్‌లో మహిళా బిల్లు పెట్టాలంటూ 21న ఛలో ఢిల్లీ

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య



**హైదరాబాద్, సెప్టెంబరు 2,ప్రభాతవార్త:** ఒకే నేషన్,ఒకే ఎలక్షన్‌కు ప్రాధాన్యత నిస్తూనే ఈప్రత్యేక పార్లమెంట్ సమూవేశంలో మహిళా బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ ఈనెల 21నఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం కాచిగూడలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమూవేశానికి కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిసిల నుంచి తిరుగుబాటు రాకముందే డిమాండ్లు నెరవేర్చాలన్నారు. కేంద్రం తెచ్చిన మహిళా బిల్లులో బిసి మహిళలకు ప్రాతినిథ్యం కల్పించకపోతే మహిళ బిల్లుకు సార్థకత ఉండదన్నారు. ఇప్పటికే ఈబిల్లు రాజ్యసభలో ఆమోదం పొందిందని లోక్‌సభలో కకూడా పెట్టి పూర్తిచేయాలన్నారు. మహిళా బిల్లుగురించి గొంతులు చించుకుని మాట్లాడే పార్టీలు బిసి మహిళలు గురించి, వారికి జరుగుతున్న అన్యాయం, అత్యాచారాల గురించచి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. వచ్చే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలోన్ల బిసిలకు అన్ని రాజకీయ పార్టీలు 50శాతం టికెట్లు ఇవ్వాలని లేదంటే ఆయా పార్టీల బరతం పడతామని కృష్ణయ్య హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పాల్వాయి శ్రీనివాస్, నీలం వెంకటేష్, నందగోపాల్, వేముల రామకృష్ణ, సతీష్,మధు, రాందేవ్, రవమేష్,సుశ్మిత, మేఘనా, శివ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ ముఠా అరెస్టు

## కొత్తదారులు వెతుక్కుంటున్న స్మగ్లర్లు

## వేటాడి పట్టుకుంటున్న రాచకొండ పోలీసులు

**హైదరాబాద్ (మన్సూరాబాద్), సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** సులువుగా డబ్బులు సంపాదించాలనే అత్యాశతో గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న అంతరాష్ట్ర ముఠా సభ్యులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు 45 లక్షల రూపాయిల విలువగల 200 కిలోల గంజాయితో పాటు కారు, నగదును ఎల్‌బినగర్ ఎస్‌ఓటి పోలీసులు, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు సంయుక్తంగా పాల్గొని స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వివరాలను ఎల్‌బినగర్‌లోని సిపి క్యాంపు కార్యాలయంలో రాచకొండ సిపి డిఎస్ ఛౌహాన్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. రాజస్థాన్‌లోని బకవీర్‌కు చెందిన రాకేష్ చౌహాన్, పవన్, ఫతేపూర్‌కు చెందిన భజరంగ్ సింగ్, వాగౌర్‌కు చెందిన సమీర్‌రాంలు కలిసి ఒక ముఠాగ ఏర్పడ్డారు. కాగా రాకేష్ చౌహాన్ గతంలో ఇదే గంజాయి కేసులో పాత నేరస్థుడు. వీరందరూ కలిసి చాలా ఈజీగా డబ్బులు సంపాదించాలనే కోరికతో గంజాయి విక్రయాలు చేస్తే డబ్బులు ఎక్కువగా వస్తాయనే ఆశతో ఆంధ్ర, ఒడిస్సా బోర్డర్లో గంజాయి కిలో 9 వేలకు కొనుగోలు చేసి రాజస్థాన్ కిలో 20 వేల రూపాయిలకు విక్రయించడానికి పన్నాగం చేశారు. ఇందులో భాగంగా సుమారు 200 కిలోల గంజాయిని ఒడిస్సా వద్ద కొనుగోలు చేసి రాజస్థాన్ వెళ్లే క్రమంలో శనివారం ఉదయం ఎల్‌బినగర్ ఎస్‌ఓటీ , అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు సంయుక్తంగా జరిపిన దాడిలో నిందితులు దొరికిపోయారు. వారి వద్ద నుండి ఒక ఐ 20 కారుతో పాటు 200 కిలోల గంజాయి, రూ. 50 వేల నగదు, 5 సెల్‌ఫోన్‌లను స్వాదీనం చేసుకున్నారు. కాగా గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడేవారు పోలీసులకు దొరకకుండా కొత్త దారులు వెతుకుతున్నారని, అందులో భాగంగా ఈ గ్యాంగ్ సభ్యులు ఒడిస్సా బోర్డర్ నుండి పీలేరు, ఖమ్మం, సూర్యపేట, నగరంలోని ఔటర్ రింగ్ రోడ్ మీదుగా మేడ్చల్, కామారెడ్డి, నాగపూర్ మీదుగా అజ్మీర్‌కు చేరుకునే విధంగా పన్నాగం పన్నారు. ఐనా కానీ తమ పోలీసులు బృందం చాకచక్యంగా వ్యవహరించి అంతరాష్ట్ర గంజాయి ముఠాను పట్టుకున్నామని, ఈ సందర్భంగా ఆయన పోలీస్ బృందాన్ని అభిందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటీ డిసిపి మురళీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

**మరో కేసులో..**మహారాష్ట్రకు చెందిన దేవరాజ్ తేజ్ పవార్, సచిన్ సుభాష్ షీండే లు కలిసి గంజాయి విక్రయాలు జరిపి ఈజీగా డబ్బులు సంపాదించాలనుకున్నారు. కాగ గతంలో ఇదే తరహా కేసులోదేవరాజ్ పై కేసులు నమోదు అయ్యాయి కాగా విశాఖలోని అరకు ప్రాంతంలో 70 కేజీల గంజాయిని కొనుగోలు చేసి అట్టి గంజాయిని హైద్రాబాద్ సమీపం వరకు తీసుకురావాలని కోరారు. ఐతే దానికి ఒప్పుకున్న గుర్తుతెలియని వ్యక్తులు అరకు నుండి నగర శివారులోని జూలురు చౌరస్తా వద్దకు శనివారం తెల్లవారిఝామున గంజాయిని అక్కడ వదిలి వెళ్లిపోయారు. దీంతో అక్కడే ఉన్న దేవరాజ్, సుభాష్‌లు అట్టి గంజాయిని తీసుకుని మహారాష్ట్రకు తరలించే ప్రయత్నాలు చేస్తుండగా పోచంపల్లి పోలీసులతో పాటు ఎల్‌బినగర్ ఎస్‌ఓటీ పోలీసులు అనుమానం వచ్చి అదుపులోకి తీసుకోగా గంజాయి దొరికింది.

నిందితుల నుండి రూ.15 లక్షల విలు వచేసే 70 కేజీల గంజాయితో పాటు రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ తెలిపారు.





నిందితుల వివరాలను వెల్లడిస్తున్న సిపి చౌహాన్, గంజాయిని స్వాధీనం చేసుకున్న రాచకొండ పోలీసులు

# ఎపి ప్రభుత్వం పై కృష్ణా బోర్డుకు తెలంగాణ సర్కార్ ఫిర్యాదు

**హైదరాబాద్, సెప్టెంబర్ 2ప్రభాతవార్త :**ఎపి ప్రభుత్వంపై కృష్ణా బోర్డుకు తెలంగాణ సర్కార్ ఫిర్యాదు చేసింది. కెఆర్ఎంబి చైర్మన్‌కు మురళీధర్‌లేఖ రాశారు. అనుమతి లేకుండా శ్రీశైలంకుడికాల్వకు లైనింగ్ పనులుచేస్తున్నారని ఆరోపించారు. ఎన్‌జిటి ఉత్తర్వులు తుంగలోకి తొక్కుతున్నారని తెలంగాణ సర్కార్ ఆరోపించింది. లైనింగ్‌వల్ల కృష్ణాబెసిన్ వెలుపలికి నీరు తరలించే అవకాశంవుంటుందని తెలంగాణ ఆరోపించింది. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలని కోరారు.

# కాంట్రాక్ట్ ఎఎన్‌ఎంల క్రమబద్ధీకరణకు ముగ్గురు సభ్యుల కమిటీ ఏర్పాటు

## వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని ఉత్తర్వుల్లో ఆదేశం

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్‌ఎంల క్రమబద్ధీకరణ కోసం కమిటీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేస్తూ వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వీ మెమో నంబర్ 7716ను శనివారం జారీ చేశారు. కమిటీలో తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ(టీశాక్స్) ప్రాజెక్ట్ డైరక్టర్ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తుండగా డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డీఎంఈ) సభ్యుడిగా ఉంటూ డైరక్టర్ ఆఫ్ పబ్లిక్‌హెల్త్ మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. కమిటీ డిటెయిల్డ్ నివేదికను అందజేయాలని మెమోలో ఆదేశించింది. తగిన సిఫారసులను ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా అందించాలని మెమో ఆదేశించారు. గత నెల 15 నుంచి రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలు తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. అయితే వారి సమ్మె విరమింప చేయడం కోసం శుక్రవారం యూనియన్లతో డైరక్టర్ ఆఫ్ పబ్లిక్‌హెల్త్ చర్చలు జరిపారు. చర్చల్లో కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయడానికి కమిటీని ఏర్పాటు చేయాలని యూనియన్లు ప్రతిపాదించాయి.. అందుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేయడంతో శనివారం నుంచి ఏఎన్‌ఎంలు సమ్మె విరమించి విధుల్లో చేరారు. దీంతో శనివారం సాయంత్రం ఇందుకు సంబంధించిన కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# దేశంలో కరోనా తాజా కేసులు-50

## మరో 93 మంది మృతి

**హైదరాబాద్,సెప్టెంబర్2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 50 కేసులు నమోదయ్యాయి. మృతి 93 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,97,266కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,64,751మంది కోలుకోగా 492 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,023కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,772కి చేరగా,80,22,021 మంది వరకు కోలుకున్నారు.1,48,557 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,218కి చేరింది.అందులో 68,35,152మంది కోలుకున్నారు.72,042మంది మరణించారు.

# ఢిల్లీలో, గల్లీలో మోకరిల్లడమే కాంగ్రెస్ పార్టీ నైజం: కల్వకుంట్ల కవిత

## గల్లీలో సవాళ్లు..ఢిల్లీలో వంగి వంగి మోకరిల్లి వేడుకోళ్లు: రేవంత్‌రెడ్డి

### కవిత వర్సెస్ రేవంత్... ట్విట్టర్ వేదికగా కామెంట్ల యుద్ధం,ట్వీట్ ఫైట్‌పై నెటిజన్ల ఆసక్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్2:** ట్విట్టర్ వేదికగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మధ్య కామెంట్ల యుద్ధం జరిగింది. ఒకరినొకరు పోటీ పడి విమర్శలు చేసుకున్నారు. తొలుత తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని డికెతో రేవంత్ ఉన్న ఫోటోను కవిత పోస్ట్ పెడితే... ఎవరు తాకట్టు పెట్టారో అందరికీ తెలుసునంటూ మోడీకి కెసిఆర్ వంగి నమస్కరిస్తున్న ఫోటోను రేవంత్ పోస్ట్ చేశారు. ట్విట్టర్ ద్వారా మొదట కవిత స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజలను నిలువునా మోసం చేస్తున్న హస్తం పార్టీపై ఆమె నిపులు చెరిగారు. తెలంగాణ అభివృద్ధికి అడ్డుగా మారిన కాంగ్రెస్ నాయకులపై విరుచుకుపడ్డారు. అప్పుడు ఢిల్లీ... ఇప్పుడు ఢిల్లీ.. కానీ ఇప్పుడు వయా బెంగుళూరు అంటూ కవిత తన ట్వీట్‌లో పేర్కొన్నారు. బెంగళూరు కేంద్రంగా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తుందని పేర్కొంటూ డికె శివకుమార్,రేవంత్‌రెడ్డి కలిసి ఉన్న ఫోటోను కవిత షేర్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడం అని ధ్వజమెత్తారు. ఢిల్లీ,గల్లీలలో మోకరిల్లడం కాంగ్రెస్ పార్టీ నైజం అంటూ ఆమె నిప్పులు చెరిగారు.

దీనికి కౌంటర్‌గా రేవంత్ ట్విట్టర్ ద్వారా స్పందిస్తూ గల్లీలో సవాళ్ళు ఢిల్లీలో వంగి వంగి మోకరిల్లి వేడుకోలు ఇదీ కెసిఆర్ మ్యాజిక్ అంటూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. నిక్కర్ లిక్కర్ లాజిక్కు జగమెరిగిన కెసిఆర్ మ్యాజిక్ అని కామెంట్ పెట్టారు. ఈ ఇద్దరు నేతల మధ్య జరిగిన ట్వీట్ ఫైట్‌ను నెటిజన్లు ఆసక్తిగా తిలకించారు.

# మెరుగైన విద్యలో న్యాయవర్సిటీల కీలకపాత్ర

## నల్సార్ 20వ స్నాతకోత్సవంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి సంజయ్ కౌల్



శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్,పాల్గొన్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి పిఎస్ నర్సింహ్మన్, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాదే, నల్సార్ వైస్‌చాన్స్‌లర్, రిజిస్ట్రార్, పలువురు న్యాయమూర్తులు, తదితరులు

**శామీర్‌పేట,(మేడ్చల్ జిల్లా ప్రతినిధి), సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** మూడు దశాబ్దాలలో న్యాయవిద్య బోధన, అభ్యసనలలో అనేక మార్పులు వచ్చినట్లు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ పేర్కొన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో 20వ స్నాతకోత్సవ కార్యక్రమం హైకోర్టు ప్రధానన్యాయమూర్తి, నల్సార్ చాన్స్‌లర్, జస్టిస్ అలోక్ అరాదే అధ్యక్షతన జరిగింది. ఈ స్నాతకోత్సవ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ విచ్చేసి ప్రారంభించారు. నల్సార్‌లో న్యాయవిద్యను అభ్యసించి ఉత్తీర్ణులైన విద్యార్థులకు డిగ్రీపట్టాలు, గోల్డ్‌మెడల్స్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్‌కుమార్ కౌల్, జస్టిస్ నర్సింహ్మన్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాదే పాల్గొని అందజేశారు. ఈ స్నాతకోత్సవంలో న్యాయవిద్య పిహెచ్‌డి, ఎల్ఎల్ఎం, ఎంబిఎ, బిఎఎల్ఎల్‌బి ఆనర్స్, పిజి, డిగ్రీ, వివిధ డిప్లొమాలను పూర్తి చేసుకున్న సుమారు 1,100 మందికి పైగానే డిగ్రీ,పిజి డిప్లొమాలను విద్యార్థులు పట్టాలు అందుకున్నట్లు వివరించారు. విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటిన వారికి 58బంగారు పతకాలను వారు అందజేశారు. ఈ సందర్భంగ జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ మాట్లాడుతూ జాతీయ న్యాయ విశ్వ విద్యాలయాలు న్యాయవిద్యను మెరుగా అందించటంలో ఎంతో కీలక పాత్రను పోషిస్తున్నట్లు తెలిపారు. న్యాయవిద్య బోధనలో పాత లెక్చర్ ఇచ్చే పద్ధతిని దాటి కేస్ స్టడీ, సోక్రటిక్ పద్ధతి అనుభవాధ్యర్య పద్ధతుల ద్వారా న్యాయవిద్యను నేర్చుకోవటం జరుగుతుందన్నారు. ఆ తరువాత సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ నల్సార్‌లో న్యాయ లీగల్ ఎయిడ్ కేంద్రంను ప్రారంభించారు.ఈ స్నాతకోత్సవ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, విశ్రాంత న్యాయమూర్తులు, నల్సార్ కార్యనిర్వాహక మండలి సభ్యులు, ఇతర విశ్వవిద్యాలయాల సంస్థల సభ్యులు, ప్రభుత్వ అధికార ప్రముఖులు, న్యాయవాదులు, విద్యారంగ నిపుణులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌తో పాటు మరో 6 చోట్ల సైబర్ సెక్యూరిటీ బ్యూరోలు

## సైబర్ నేరాల కట్టడికి వర్క్‌షాప్

**హైదరాబాద్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సైబర్ నేరాల కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో శనివారం నాడు రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ జరిగింది. డిజిపి కార్యాలయం నుంచి ఆన్‌లైన్‌లో జరిగిన ఈ వర్క్‌షాప్‌లో అన్ని జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పా ల్గొన్నారు. ఈ సందర్భంగా వర్క్‌షాప్‌ను ప్రారంభించిన డిజిపి అంజనీ కుమార్ మాట్లాడుతూ సాంకేతిక విని యోగం పెరిగిన ప్రస్తుత తరుణంలో సైబర్ నేరాల అదు పు, సైబర్ సమస్యల పరిష్కారానికి సాంకేతిక విజ్ఞానం, నేర పరిశోధనా విధానంపై పూర్తి అవగాహన అవసరమని అన్నారు. సైబర్ నేరాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, ఎక్కడైనా సైబర్ నేరం జరిగితే తీసుకోవాల్సిన చర్యల గురించి డిజిపి వివరించారు. సైబర్ భద్రత అనేది నిరంతర ప్రక్రియగా అభివర్ణించారు. ఈ విషయంలో నిరంతరం అప్రమత్తంగా వుండడంతో పాటు నేరగాళ్లపై నిఘా వుంచాలని, ఎప్పటికప్పుడు ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా వుండాలని డిజిపి సూచి ంచారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో డిప్యూటేషన్‌పై వచ్చిన సిబ్బంది అందరు తప్పనిసరిగా శిక్షణ పొందాలని ఆయన సూచించారు. సుశిక్షతులైన సిబ్బంది మాత్రమే సైబర్ నేరగాళ్ల ఆగడాలను ఎదుర్కొనగలరని ఆయన అన్నారు. ఇదే సమయంలో సైబర్ నేరాల నివారణలో శిక్షణ పొందిన వారు నిరంతరం అప్‌గ్రేడ్ అవ్వాలని డిజిపి కోరారు. సైబర్ నేరగాళ్ల అరెస్టుతో పాటు వారంట్ల అమలులో ఏమాత్రం తాత్సారం చేయరాదని ఆయన కోరారు. పిటి వారంట్ల అమలులో మహబూబ్‌నగర్‌లో 50 శాతం అమలవగా నారాయణపేటలో 40 శాతం, హైదరాబాద్‌లో ఆరు శాతం మాత్రమే అమలయ్యాయని డిజిపి తెలిపారు. హైదరాబాద్‌లో వున్న సైబర్ సెక్యూరిటీ బ్యూరోతో పాటు వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, సిద్ధిపేట, రామగుండం, ఖమ్మం జిల్లాలలో సైబర్ క్రైం, జిల్లా సైబర్ క్రైం కో..ఆర్డినేషన్ సెల్‌లు వున్నాయని డి జిపి తెలిపారు. క్రిప్టో, ఇంటర్నెట్ సంబంధిత సమస్యలు, విఓఐపి వంటి సవాళ్లను పరిశీలించడానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ స్టీఫెన్ రవీంద్ర, మల్టీ జోనల్ ఐజిలు షా నవాజ్ ఖాసీం, చంద్రశేఖర్ రెడ్డి, శిక్షణా విభాగం ఐజి డాక్టర్ తరుణ్ జోషి తదితరులు పాల్గొన్నారు.

# వర్షంతో భారత్ పాక్ మ్యాచ్ రద్దు

## చెరొక పాయింట్ కేటాయింపు: సూపర్‌ఫోర్‌కు పాక్

**పల్లెకెలె(శ్రీలంక):** వర్షం కారణంగా ఆసియాకప్‌లో భారత్ పాక్ జట్లమధ్య జరిగిన మ్యాచ్ రద్దయింది. దీనితో ఇరుజట్లు చెరొక పాయింట్ పంచుకున్నాయి. మ్యాచ్ ఆరంభంనుంచి వరుణుడు ఆటంకం కలిగిస్తూనే ఉన్నాడు. తొలుతభారత ఇన్నింగ్స్‌కు వర్షం రెండుసార్లు అంతరాయం కలిగించింది. మొత్తంగా టీమిండియా 48.5 ఓవర్లలో 266 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ తర్వాత మళ్లీ వర్షం ప్రారంభం అయింది. దీనితో మైదానాన్ని కవర్లతో కప్పి ఉంచగా ఆటగాళ్ల డగౌట్‌కే పరిమితం అయ్యారు. వర్షం తగ్గడంతో మ్యాచ్‌నిర్వహణకు మైదానాన్ని సిద్ధంచేసారు. ఆటగాళ్లగ్రౌండ్‌లోకిప్రవేశిస్తుండగా మళ్లీ వర్షం ప్రారంభం అయింది. దీనితో ఆటగాళ్ల డగౌట్‌లోకి వెళ్లిపోయారు. ఈ క్రమంలో వర్షంమరింత పెద్దది అయింది. మైదానం మొత్తం తడిసి ముద్దయిపోయింది. దీనితో మ్యాచ్‌ను రద్దుచేస్తున్నట్లుప్రకటించారు. తొలిమ్యాచ్‌లో నేపాల్‌పై విజయం ఈ మ్యాచ్‌లో ఒక పాయింట్‌తోకలిపి మూడు పాయింట్లు దక్కించుకున్న పాకిస్థాన్ సూపర్‌ఫోర్‌కువెళ్లింది. భారత్ తన తదుపరి మ్యాచ్ నేపాల్‌తో ఈనెల 4వ తేదీ ఆడుతుంది. ఆమ్యాచ్‌కూడా వర్షం కారణంగా రద్దయినా టీమిండియా కూడా సూపర్‌ఫోర్‌కు చేరుతుంది. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ బ్యాటింగ్‌లో 266 పరుగులుసాధించింది. హార్దిక్‌పాండ్యా 90 బంతుల్లో 87 పరుగులుచేసాడు. ఏడుఫోర్లు, ఒక సిక్స్ కూడా సాధించాడు. ఇషాన్‌కిషన్ 81 బంతుల్లో 82 పరుగులుచేసాడు. తొమ్మిది ఫోర్లు రెండు సిక్స్‌లు సాధించి టీమిండియా పరువు నిలిపారు. వీరిద్దరూ రాణించడంతో భారత్ 50 ఓవర్లలో 48.5 ఓవర్లకుగాను 266 పరుగులుచేసింది. పాక్ బౌలర్లలో షాహీన్ అఫ్రిది నాలుగు వికెట్లతో మెరిసాడు. హ్యారిస్‌రవూఫ్ మూడు వికెట్లు తీసాడు. భారత్ జట్టును ఒక విధంగా పాకిస్తాన్ పేసర్లు హడలెత్తించారు. షాహీన్‌అఫ్రిది నిప్పులు చెరిగే బంతులతో ఉక్కిరిబిక్కిరిచేసాడు. దాంతో 11 వ బంతికి శుభ్‌మన్‌గిల్ పరుగుల ఖాతా తెరిచాడు. మధ్యలో వర్షం అంతరాయం కలిగించింది. మళ్లీ మ్యాచ్‌ప్రారంభం కాగా రోహిత్‌శర్మను 11 పరుగులవద్ద ఔట్‌చేసాడు.కాసేపటికే విరాట్‌కోహ్లీకూడా షాహీన్ బంతికే ఔట్ అయ్యాడు. దాంతో 66 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈదశలో ఇషాన్‌కిషన్, హార్దిక్ పాండ్యాలు జట్టును ఆదుకున్నాడు. దాంతోభారత స్కోరు బోర్డురన్‌రేట్ ఐదుకు తగ్గకుండా వెళ్లింది. సింగిల్స్‌కు ప్రాధాన్యతనిస్తూనే వీలుచిక్కినపుడల్లా బౌండరీలు బాదారు. ముఖ్యంగా పాక్ స్పిన్నర్లపై ఎదురుదాడికి దిగారు. ఈ క్రమంలోనే ఇద్దరూ అర్థసెంచరీలు సాధించారు. సెంచరీకి చేరువగా వస్తున్న ఇషాన్‌కిషన్ భారీ షాట్‌యత్నించి క్యాచౌట్ అయ్యాడు. దాంతో 138 పరుగులవద్ద ఐదవ వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. కాసేపటికే హార్దిక్‌కూడా ఔట్ అయ్యాడు. చివరిలో బుమ్రా అడపాదడపా బౌండరీలు సాధించడంతో భారత్ భారీ స్కోరును సాధించింది.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో కమీషన్లు, బిఆర్ఎస్ వాటాల ప్రభుత్వం

## సెప్టెంబరు 17న మోడీ జన్మదిన ఉత్సవాలు, తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

### బిజెపిలో చేరిన జహీరాబాద్ నేతలు

**హైదరాబాద్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వ గతంలో కమిషన్ ప్రభుత్వం ఉంటే, బిఆర్ఎస్ ప్రభుత్వం వాటాల ప్రభుత్వంగా మారిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జహీరాబాద్‌కు చెందిన పలువురు మాజీ ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, పలువురు ప్రజాప్రతినిధులు చేరారు. ఉమ్మడి మెదక్ మాజీ డిసిసిబి చైర్మన్ జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో చేరినందుకు సంతోషంగా ఉందన్నారు. మెదక్ జిల్లాకు బాగారెడ్డికి విడదీయరాని సంబంధం ఉందన్నారు. ఇందిరాగాంధీ మెదక్ జిల్లా నుంచి పోటీ చేసినప్పుడు కీలకంగా పనిచేశారని, ఆయన కుమారుడు జైపాల్‌రెడ్డి ఇటీవల బిజెపిలో చేరారన్నారు. బాగారెడ్డి, జైపాల్‌రెడ్డి అనుచరులు పార్టీలో బాగా చేరుతున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రకటించిన ఎమ్మెల్యేలందరూ తెలంగాణాను పూర్తిగా దోచుకున్నారని, ఈ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పేరుతో దోచుకున్నారన్నారు. ధరణి పేరుతో చిన్న, సన్నకారు రైతులను ఇబ్బంది పెడుతున్నారనన్నారు. బిజెపి ఆధ్వర్యంలో ఈనెల 17న ప్రధాని మోడి జన్మదిన ఉత్సవాలను నిర్వహించబోతున్నామన్నారు. సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాలను గ్రామగ్రామాన నిర్వహిస్తామన్నారు. నిజాం మతతత్వ రాజ్యం నుంచి తెలంగాణ విముక్తిపొంది 75 సంవత్సరాలు కావొస్తుందని, బిజెపి అధికారికంగా తెలంగాణ అమృత్‌మహోత్సవాలను నిర్వహిస్తామన్నారు. రజాకార్ల దాడులకు గురైన గ్రామాలకు వెళ్లి స్వాతంత్ర్యం సమరయోధులను సన్మానిస్తామన్నారు. వారి స్ఫూర్తితో బిజెపి తెలంగాణాను ముందుకు తీసుకెళ్తామన్నారు.



# వైఎస్సార్ ఉండి ఉంటే తెలుగు రాష్ట్రాలు మరోలా ఉండేవి

## పుస్తకావిష్కరణ సభలో మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్‌సింగ్

**హైదరాబాద్,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:** వైఎస్ఆర్‌తో నా అనుబంధం విడదీయరానిది ఆయన ముక్కుసూటి మనిషి, పార్టీ నిర్మాణంలో యుక్త వయస్సు నుంచే కీలకంగా పనిచేశారు. ఉచిత విద్యుత్ వైఎస్ఆర్ మానసపుత్రిక ఇందిరమ్మ ఇళ్ళు వైఎస్ఆర్ చలువే అని మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్‌సింగ్ అన్నారు. వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లో మాజీ రాజ్యసభ సభ్యుడు కెవిపిరాంచందర్‌రావు, మాజీ మంత్రి రఘువీరారెడ్డి కలిసి రూపొందించిన ' రైతేరాజైతే' పుస్తకావిష్కరణకార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దిగ్విజయ్‌సింగ్ హాజరైనారు. వైఎస్ఆర్ బతికి వుండివుంటే తెలుగురాష్ట్రాలు ఇప్పటిలా కాకుండా మరోలా వుండేవని ఆయన అన్నారు. వైఎస్ఆర్ కారణంగానే 2004, 2009లో యుపిఏ ప్రభుత్వం ఏర్పడింది. నక్సలైట్లను జనజీవనస్రవంతిలోకి తీసుకొని రావడంలో వైఎస్ ఆర్ కీలక భూమిక పోషించారు. 40లక్షల ఎకరాలకు సాగునీరు అందించే కీలకమైన జలయజ్ఞం ఆయన శ్రీకారంచుట్టారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ సిఎంగా రాజశేఖర్‌రెడ్డి విపక్షనేతలకు చిరునవ్వుతో సమాధానంఇచ్చేవారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రాజశేఖర్‌రెడ్డి వలే కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొస్తామని ఆయన తెలిపారు. రాజశేఖర్‌రెడ్డి ఒక తరం ఒక అనుభవం అని ఆయన అన్నారు రాజశేఖర్‌రెడ్డిఒక తరం ఒక అనుభవం ' అని రేవంత్ కీర్తించారు. వైఎస్ యువతను ప్రోత్సహించేవారు 21శతాబ్దంలో ఇలాంటి ఆలోచనలు కలిగినది వైఎస్‌కు మాత్రమే ఉంది. వైఎస్ ఆలోచనా విధానం ఆచరణలో నేటికి కెవిపి లోనే కొనసాగిస్తున్నారు.సిఎల్‌పి నేత భట్టీవిక్రమార్క మాట్లాడుతూ ఇందిరాసాగర్,రాజీవ్‌సాగర్ అతితక్కువ ఖర్చుతో రాజశేఖర్‌రెడ్డి నిర్మించతలపెట్టారు. ఆయన మరణంతో అవి నిలిపివేయబడినాయి. వైఎస్ అభిమానులు తెలంగాణలో అత్యధికంగావున్నారు. ఆయనను ఎన్నటికి ఏ తరం కూడా మరవదు. మాజీ రాజ్యసభ సభ్యుడుపుస్తకరచయిత కెవిపి మాట్లాడుతూ రేవంత్‌నుచూస్తే మళ్ళీ వైఎస్ తరహా ప్రభుత్వం తీసుకొస్తాడని అనిపిస్తుంది. రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి, రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేసి వైఎస్‌కు నిజమైన నివాళి తెలుపాలని అన్నారు.నేను తెలంగాణ వాడినే నేను నలభై ఏళ్ళ క్రితం ఆంధ్రనువదిలి పెటట్టాను అని కెవిపి రామచందర్‌రావు అన్నారు.జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ ఆర్థిక విధానాలు అందరికి ఆదర్శం అని అన్నారు.

# వైఎస్సార్ మాట తప్పని మహానాయకుడు

## సిఎల్‌పి నేత భట్టీ విక్రమార్క

**హైదరాబాద్,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:** దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్‌వైఎస్ రాజశేఖర్ రెడ్డి మాటతప్పని మహనీయుడు, వ్యవసాయరంగం అభివృద్ధికి కృషి చేసిన గొప్పవ్యక్తిఅని సిఎల్‌పి నేత భట్టీవిక్రమార్క నివాళ్ళు అర్పించారు. రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీనాయకులునివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీభవన్‌లో రాజశేఖర్‌రెడ్డి చిత్రపటంకు పూలదండ వేసి సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే ఉచిత కరెంటు ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నది వాస్తవానికి దాని పేటెంట్ హక్కు కేవలం వైఎస్‌కు మాత్రమే వుందని ఆయన తెలిపారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ఎన్నో సేవలు చేశారని తెలిపారు.విద్యార్థులకు ఫీజులు రీయింబర్స్‌మెంట్ చేశారు. వైద్యం ఖర్చులు పేదలవి రాజశేఖర్ భరించారు. మహిళలకు పావలవడ్డీ ఇచ్చారు.రైతులకు రుణమాఫీ చేశారు. వాటిని తలుచుకుంటే మంచి అనుభూతి ఇస్తోందని హర్షం వ్యక్తం చేశారు. టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవిమాట్లాడుతూ జలయజ్ఞంతో అద్భుతం చేశారు అని అన్నారు. ప్రజానేత దివంగత వైఎస్ సంక్షేమపథకాలు నేటికి అనేక మందికి మార్గదర్శకాలుఅనిఆయనఅన్నారు.శనివారం దివంగత నాయకుడి పంజాగుట్ట లోని రాజశేఖర్‌రెడ్డి విగ్రహంకు కాంగ్రెస్ నేతలు పూల మాలవేసి నివాళ్ళుఅర్పించారు.

# కాంగ్రెస్‌తో చర్చలు కొలిక్కి

## కెసిఆర్ అవినీతి పాలన అంతమే లక్ష్యం

### వైఎస్సాఆర్ అంటే సోనియా, రాహుల్‌కు అపారమైన గౌరవం

### వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో చర్చలు జరపడాన్ని తమ పార్టీ నాయకులే కొందరు తప్పు పడుతున్నారని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. రాజకీయం అంటే వండినట్లు, తిన్నట్లు కాదని, చిత్తశుద్ధి ఉండాలన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల బరిలో తాను నిలబడతానని తమ పార్టీ కార్యకర్తతో పేర్కొన్నారు. శనివారం వైఎస్సాఆర్ జయంతి సందర్భంగా పంజగుట్ట సర్కిల్‌లో ఉన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కెసిఆర్ అవినీతి పాలన అంతం కోసమే సోనియా, రాహుల్‌గాంధీని కలిసినట్లు తెలిపారు. తాను తెలంగాణలో 3800 కిలోమీటర్ల పాదయాత్ర చేసినట్లు తెలిపారు. ప్రతిచోట ప్రజలు చెప్పిన సమస్యలు సామన్యమైనవికావని అన్నారు. ఇచ్చిన ఒక్క హామి కూడా అమలు కాలేదన్నారు. కెసిఆర్ పందికొక్కలా రాష్ట్ర సంపద తిన్నారంటూ విమర్శించారు. ఇప్పటి వరకు 30వేల ఎకరాల ప్రభుత్వం భూమిని అమ్మేశారన్నారు. సోనియా, రాహుల్‌గాంధీతో తన చర్చలు సుదీర్ఘంగా జరిగాయన్నారు. కొంత మంది తమ పార్టీ లీడర్లు తనపై తప్పుడుప్రచారం చేస్తున్నారన్నారు. వాళ్ల అందరికి మీ చెల్లిగా, అక్కడగా ఒకమాట చెప్తున్న రాజకీయం అంటే వండినట్లు, తిన్నట్లు కాదు. రాజకీయాలు చేయడం అంటే చిత్తశుద్ధి ఉండాలన్నారు. ముందు చూపు ఉండాలి, ఓపిగా ఉండాలి అన్నారు. ఈ రెండేళ్లలో నాతో కలిసిన ప్రతి నాయకుడిని, కార్యకర్తకు మాట ఇస్తున్న నేను నిలబడుతా, మిమ్మల్ని నిలబెడతానన్నారు. నాపై నిందులు వేసే వాళ్లు కూడా బాగుండాలి అని కోరుకుంటున్నా అన్నారు. వైఎస్సాఆర్ తనకు అపారమైన గౌరవం ఉందని సోనియాగాంధీ అన్నారు. ఆయన లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. నేను నిర్ధారనకు వచ్చిన తరువాతే సోనియాతో రాహుల్‌లో చర్చలుజరిపానన్నారు. పాలేరులో పోటీ చేసే అంశంపై త్వరలో వెల్లడిస్తానన్నారు.

# నిర్మల్ ప్లాన్‌పై విచారణ జరిపించాలి

## గవర్నర్‌ను కలిసిన బిజెపి నేతలు

**హైదరాబాద్, సెప్టెంబరు 2 ప్రభాతవార్తం** నిర్మల్ జిల్లా కేంద్రం అభివృద్ధి మాస్టర్ ప్లాన్ ముసుగులో బిఆర్ఎస్‌లో నేతలు రూ.2000 కోట్ల రూపాయల కుంభకోణానికి తెర తీసినట్లు మాజీ ఎమ్మెల్యే, బిజెపి నేత మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. మాస్టర్ ప్లాన్‌ఐ విచారణజరపాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబరు 2న హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌ల మహేశ్వర్‌రెడ్డి, పార్టీ నేతలతో కలిసి గవర్నర్ తమిళిసై కలిశారు. విచారణ జరిపించాలని గవర్నర్‌ని కోరి వినతి పత్రాన్ని అందజేశారు.

## రాష్ట్రంలో మూడు రోజులు వర్షాలు, 20 జిల్లాలకు ఎల్లో అలర్ట్

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణలో గత కొన్ని రోజులుగా భానుడి భగభగలు సెగలు పుట్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ చల్లటి కబురు అందించింది. ఈ నెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకూ ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రధానంగా రాష్ట్రంలోని ఉత్తర తెలంగాణ, దక్షిణతెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలకు వీలుందని వెల్లడించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని 20 జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. ఈ నెల 3వతేదీన కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలియచేశారు.

# తిరుమలేశునికి తొమ్మిదిరోజుల ఉత్సవాలు

## 18న సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేషవాహనం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శ్రీవేంకటేశ్వర స్వామిని ఎన్నిసార్లు దర్శించినా మళ్లీమళ్లీ చూడా లనే తపన భక్తులకు కలుగుతుంది.స్వామివారి ముగ్ధమనోహర రూపాన్ని దర్శించుకుంటున్న లక్షలాదిమంది భక్తులు మరోసారి నీ దర్శనభాగ్యం కల్పించవా అంటూ మనసులోనే ప్రార్థిస్తుంటారు. ఏడుకొండలస్వామికి ప్రతి రోజూ ఎన్నో రకాల సేవలు, కైంకర్యాలు జరుగుతుంటాయి. వీటిల్లో సంవత్సరానికోసారి జరిగే తొమ్మిదిరోజుల బ్రహ్మో త్సవాలకు ఎంతో ప్రాముఖ్యత వుంది. సాక్షాత్తు బ్రహ్మదేవుడే కలియుగానికి విచ్చేసి దేవదేవునికి ఉత్సవాలు నిర్వహిస్తాడని ప్రతీతి.భక్తులు కూడా లక్షలాదిమంది ఈతొమ్మిదిరోజులు తిరుమలలోనే వుండి వాహనసేవల్లో పాల్గొంటూ ముక్తికోసం తపిస్తుంటారు.

ఈ ఏడాది అధికమాసం రావడంతో తిరుమలేశునికి రెండు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. చాంద్ర మానం ప్రకారం ప్రతి మూడవసంవత్సరం అధికమాసం వస్తుంది.ఇలా వచ్చిన సందర్భంలో కన్యామాసం(భాద్రపదంలో) సాలకట్ల వార్షిక బ్రహ్మో త్సవం, ఆశ్వయుజంలో దసరా నవరా త్రుల్లో నవరాత్రి బ్రహ్మోత్సవాలు వుంటాయి. సెప్టెంబర్ 18వతేదీ సోమవారం నుంచి 26వతేదీ మంగళవారం వరకు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్స వాలు, అక్టోబర్ 15వతేదీ నుంచి 23వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిం చేలా తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి, ఆగమ సలహామండలి,అర్చకులు నిర్ణయించారు.

**"బ్రహ్మోత్సవ వైభవం...భక్తులకు పుణ్యపావనం":4**

కొండలలో నెలకొన్న కోనేటిరాయుడు,దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామికి తొమ్మిదిరోజులపాటు జరగ నున్న సాలకట్ల బ్రహ్మోత్సవాలకు 17వతేదీ సాయంత్రం అంకురార్పణం, 18న సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతారు.

ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభమవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు జరిపిస్తారు. తొలివాహనసేవగా 18వతేదీ రాత్రి పెద్దశేషవాహన సేవ మొదలవు తుంది. అదే రోజురాత్రి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలు తీసుకు వచ్చి సమర్పిస్తారు.

తొమ్మిదిరోజులపాటు జరిగే వాహనసేవల వివరాలు:


| తేదీ | | ఉదయం | రాత్రి |
|---|---|---|---|
| 18 | సోమవారం | ధ్వజారోహణం | పెద్దశేషవాహనం |
| 19 | మంగళవారం | చిన్నశేషవాహనం | హంస వాహనం |
| 20 | బుధవారం | సింహవాహనం వాహనం | ముత్యపుపందిరి |
| 21 | గురువారం | కల్పవృక్షవాహనం | సర్వభూపాలవాహనం |
| 22 | శుక్రవారం | మోహినీఅవతారం | గరుడవాహనం |
| 23 | శనివారం | హనుమంతవాహనం, స్వర్ణరథం | గజవాహనం |
| 24 | ఆదివారం | సూర్యప్రభవాహనం | చంద్రప్రభ వాహనం |
| 25 | సోమవారం | రథోత్సవం | అశ్వవాహనం |
| 26 | మంగళవారం | పల్లకీ ఉత్సవం, చక్రస్నానం | ధ్వజావరోహణం |

**"వాహనసేవల వీక్షణతో ముక్తిప్రాప్తి":**

ఏడుకొండలపై ఏడాదికోసారి జరిగే బ్రహ్మోత్సవాల్లో రోజుకు రెండు వాహనాలపై దేవుడు ఊరేగుతారు. లక్షలాదిమంది భక్తులు దర్శించుకుని తరిస్తారు.ఒక్కో వాహనంద్వారా ఒక్కో ముక్తిప్రాపిస్తుంది.

| వాహనసేవ | దర్శనంద్వారా ప్రాప్తి |
|---|---|
| 1.హంసవాహనం | అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని కలిగిస్తుంది |
| 2.సింహవాహనం | భీతిబాధలు తొలగుతాయి |
| 3.కల్పవృక్షవాహనం | కోర్కెలు నెరవేరుతాయి |
| 4.హనుమంతవాహనం | మంచి స్నేహితులు లభ్యమవుతారు. |
| 5.గరుడవాహనం | దివ్యమైన వైకుంఠప్రాప్తి శుభదర్శనం |
| 6.సూర్యప్రభవాహనం | రాజ్యాంగపరమైన అధికారుల వల్ల కార్యాలు సిద్ధిస్తాయి. |
| 7.చంద్రప్రభవాహనం | మంచి ఆరోగ్యం |
| 8.సర్వభూపాలవాహనం | సమాజంలో పేరుప్రతిష్టలు, పదవులు లభిస్తాయి. |
| 9.రథోత్సవం | పునర్జన్మరాహిత్యం కలిగి శాశ్వత పరమపదం ప్రాప్తిస్తుంది. |
| 10.అశ్వవాహనం | భౌతికమైన జ్ఞానేంద్రియాలను కట్టుదిట్టంచేసి దివ్యమైన జ్ఞానం సిద్ధిస్తుంది. |
| 11.చిన్నశేషవాహనం | మానవుడు మాధవుడికి నిజమైన సేవకుడవుతాడు. కుండలినీ యోగసిద్ధి ఫలం లభిస్తుంది. |

## పవర్‌స్టార్ ప్రాజెక్టుల సందడి



# ‘ఉస్తాద్ భగత్‌సింగ్’ పోస్టర్

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా శనివారం పవన్‌కల్యాణ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన తాజా చిత్రం ఉస్తాద్ భగత్‌సింగ్ మేకర్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఖాకీ చొక్కా, గళ్ల లుంగీ ధరించి,స్పోర్ట్స్ షేడ్స్‌తో పవన్ కల్యాణ్ మాస్ స్వాగత్ పోస్టర్‌లో కన్పిస్తున్నారు. మాస్ పల్స్ తెలిసిన దర్శకుడు హరీష్ శంకర్ ఈసినిమాలోపవన్ కల్యాణ్‌ను మునుపెన్నడూ లేని మాస్ క్యారెక్టర్‌లోచూపిస్తున్నారు.. పోస్టర్‌లో పవన్‌కల్యాణ్ రక్తంతో తడిసిన కత్తినిపట్టుకుని ఉండగా, అతని వెనుక కొంత మంది వ్యక్తులు నిలబడి ఉన్నారు. ఈ ప్రత్యేక రోజున ఇది అభిమానులకు బిగ్ ట్రీట్ వచ్చింది.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్‌యెర్నేని , వై.రవిశంకర్ ఉస్తాద్ భగత్‌సింగ్‌ను గ్రాండ్‌గా నిర్మిస్తు న్నారు.ఈనెల5నుంచి సినిమా షూటింగ్ తిరిగి ప్రారంభం కానుంది.ఈచిత్రం శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది..దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# ‘హరిహర వీరమల్లు’ అప్‌డేట్స్



పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 2న క్రిష్ జాగర్లమూడి రచించి, దర్శకత్వం వహిస్తున్న భారీ హిస్టారికల్ డ్రామా హరిహర వీరమల్లు నుంచి అద్భుతమైన బహుమతిలభించింది. ఏ దయాకర్‌రావునిర్మిస్తున్న ఈచిత్రాన్ని మెగా సూర్య ప్రొడక్షన్స్‌పై ఎఎం రత్నం ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం నుంచి అద్భుత మైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో కూడిన ఒక కొత్త పోస్టర్‌ను శనివారం విడుదల చేశారు. శక్తివం తమైన పోస్టర్‌లో గడ్డంతో ఉన్న పవన్‌కల్యాణ్ ఎరుపు సాంప్రదాయ దుస్తులు, నలుపు పైజమా ధరించి ఉన్నారు.ఆయన చేతిలో దెబ్బలు తిన్న శత్రువులు నేల మీద పడి ఉండ టం , మట్టి, దుమ్ము లేవటం మనం గమనించవచ్చు... హ్యాపీ బర్త్‌డే పవన్‌కల్యాణ్ గారూ.. అని యూనిట్ శుభాకాంక్షలు తెలిపింది.. నేపథ్యసంగీతం పోస్టర్‌ను మరింత శక్తిమం తంగా మార్చింది.. తెలుగు,హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానున్న ఈపాన్‌ఇండియన్ చిత్రం 17వ శతాబ్దానికి చెందిన చట్టవిరుద్ధ కార్యక్రమాలకు పాల్పడిన ఒక వ్యక్తి కథను చెబుతుంది.. ఈ ఈచిత్రంలో నిధి అగర్వాల్, హీరోయిన్‌గా నటిస్తోంది.. మొఘ లులు,కుతుబ్‌షాహీ రాజుల కాలం నాటికథాంశంతో రూపొందుతున్నఈచిత్రంప్రేక్షకులకు కొత్త అనుభూతిని కల్గించనుంది. ఆస్కార్ విజేత కీరవాణి సంగీతం అందిస్తున్నారు. పవన్‌కల్యాణ్ తొలిసారిగా చారిత్రక చిత్రంలోకన్పించనుండటం ఈచిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనుంది..

# ఓజీ : వాడు నరికిన మనుషుల రక్తాన్ని మాత్రం ఇప్పటికీ ఏ తుఫాన్ కడగలేక పోయింది...

పవన్‌కల్యాణ్ భారీయాక్షన్ డ్రామా ‘ఓజీ’ కోసం దర్శకుడు సుజీత్‌తో చేతులు కలిపారు.. ఆస్కార్ విజేత ఆర్‌ఆర్‌ఆర్ చిత్రాన్ని నిర్మించిన ప్రముఖ నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్ మెంట్ పతాకంపై డివివి దానయ్య ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. అర్జున్ దాస్, శ్రీయారెడ్డి, ప్రకాష్‌రాజ్ వంటి భారీ తారాగణం ఉన్న ఈచిత్రంలో ప్రియాంక మోహన్ కథానాయికగా నటిస్తు న్నారు. ప్రముఖ హిందీ నటుడు ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నారు. పవన్‌క ల్యాణ్ పుట్టినరోజును పురస్కరిం చుకుని ఈచిత్రం నుంచి శనివారం అదిరిపోయే గ్లింప్స్‌ను విడుదల చేశారు. దర్శకుడు సుజీత్, స్వరకర్త థమన్, నిర్మాత డివివి దానయ్య తనయుడు కళ్యాణ్ దాసరి అభిమానులతో కలిసి గ్లింప్స్‌ను వీక్షించారు. పెద్ద తెరపై తమ అభిమాన హీరోని చూడటం కోసం అభిమానులు తరలిరావటంతో థియేటర్ల వద్ద పండుగ వాతావరణం నెలకొంది.. ఈ గ్లింప్స్‌లో పవన్‌కల్యాణ్ అభిమానులను సంతృప్తి పరి చిందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. హంగ్రీ చీతా నటుడు అర్జున్‌దాస్ వాయిస్ ఓవర్‌తో పవన్‌కల్యాణ పాత్రను ప్రేక్షకులకు పరిచయం చేస్తూ ప్రారంభమ వుతుంది.. పదేళ్ల క్రితం బొంబాయిలో వచ్చిన తుఫాన్ గుర్తుందా? అది మట్టి, చెట్లతో పాటు సగం ఊరిని ఊడ్చేసింది..కానీ వాడు నరికిన మనుషుల రక్తాన్ని మాత్రం ఇప్పటికీ ఏ తుఫాన్ కడగలేక పోయింది..అదొక భయంకరమైన రక్తపు స్నానం అలాంటోడు మళ్లీ తిరిగి వస్తు న్నాడు.. అంటే.. అతను సైతాను అవుతాడు.. అంటూ ఒక్క డైలాగ్‌తోపవన్‌కల్యాణ్ పాత్ర ఏస్థాయిలో ఉండబోతుందో చెప్పారు. పవన్‌కల్యాణ్‌ను మునుపెన్నడూ చూడని అవతార్‌లో చూపిస్తే ఓజీ చిత్రం యాక్షన్ ప్రియులను కనువిందుచేయనుంది. ఈసినిమా చిత్రీకరణ వేగవంతంగా జరుగు తోంది.. ఈ నెలలో కొత్త షెడ్యూల్ ప్రారంభంకానుంది..



# ‘టైగర్ నాగేశ్వరరావు’ ఫస్ట్‌సింగిల్



టైగర్ నాగేశ్వరరావు సూపర్ ఎంటం టైనింగ్, ఎనర్జిటిక్ అవతార్‌ను పెప్పీ నంబర్‌లో చూడటానికి సిద్ధంగా ఉండండి . మాస్‌మహరాజా రవితేజ నటించిన ఈ చిత్రానికి సంబంధించిన మ్యూజికల్ ప్రమో షన్‌లు మరో నాలుగు రోజుల్లో స్టార్ట్ కానున్నాయి. ఫస్ట్ సింగిల్ ఏక్ ధమ్ ఏక్ ధమ్ ఈనెల 5న విడుదల కానుంది. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో రవితేజ, నూపూర్ సనన్ రెట్రో అవతార్‌లో కన్పించటం ఆకట్టుకుంది. నుపుర్ తన చేతుల్లో పుస్తకాలు పట్టుకుని కాలేజీ విద్యార్థినిగా కన్పిస్తోంది. రవితేజ ఆమెను ఆటపట్టించటం, బ్యాగ్రౌండ్‌లో డ్యాన్సర్లను కూడ గమనించవచ్చు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. ఈ క్రేజీ పాన్‌ఇండియా ప్రాజెక్టుకు వంశీ దర్శక త్వం వహిస్తున్నారు. టైగర్ దండయాత్ర గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. వరుసగా పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్లు ది కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ 2 చిత్రాలను రూపొందించిన అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ గ్రాండ్‌గా నిర్మిస్తున్న ఈచిత్రంలో గాయత్రి భరద్వాజ్ మరో హీరోయిన్‌గా నటిస్తున్నారు. రవితేజ కెరీర్‌లో అత్యధిక బడ్జెట్‌తో తెరకెక్కించిన చిత్రమిది., కథకు యూనివర్సల్ అప్పీల్ ఉన్నందున మేకర్స్ దీన్ని పాన్‌ఇండియా స్థాయిలోవిడుదల చేస్తున్నారు. దసరా కానుకగా ఈచిత్రాన్ని అక్టోబర్ 20న విడుదల చేస్తున్నారు.

# నాని ‘హాయ్ నాన్న’ కొత్త షెడ్యూల్



నాచురల్ స్టార్ నాని ప్రస్తుతం నూతన దర్శకుడు శౌర్యున దర్శకత్వంలో హాయ్ నాన్న అనే పాన్‌ఇండియా చిత్రంచేస్తున్నారు. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి , డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల ప్రతిష్టా త్మకంగా నిర్మిస్తున్నారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈసినిమాలో నాని కూతురుగా బేబీ కియారా ఖన్నా కన్పిం నుంది.. తాజాగా ఈచిత్రం కొత్త షూటింగ్ షెడ్యూల్ కూనూర్‌లో పచ్చని అందాల్లో ప్రారం భమైంది.. నాని లొకేషన్ నుంచి హాయ్ చెబుతూ ఎక్సో టిక్ లొకేషన్‌ను ఎంజాయ్ చేస్తూ కన్పిం చారు.. హాయ్ నాన్న మ్యూజికల్ ఫెస్ట్ కోసం సిద్ధంగా ఉండండి.. త్వరలోనే ఈసినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ ప్రారంభం కానున్నా యని తెలిపారు.హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. ఈ ఏడాది డిసెంబర్ 21న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ప్రేక్షకులముందుకు రానుంది.



న్యూ ఫొటో షూట్ సిమ్రాన్ చౌదరి

# ‘రాక్షస కావ్యం’ రిలీజ్‌కు రెడీ

అభయ్ నవీన్, అన్వేష్ మైఖేల్, పవన్‌రమేష్, దయానంద్‌రెడ్డి , కుశాలిని, రోహిణి ప్రధాన పాత్ర ల్లో నటిస్తున్న చిత్రం రాక్షస కావ్యం. ఈచిత్రాన్ని గరుడ ప్రొడక్షన్స్, పింగో పిక్చర్స్ , సినీవ్యాలీ మూవీస్ బ్యానర్లపై దామురెడ్డి , శింగనమల కల్యాణ్ నిర్మిస్తున్నారు. నవీన్ రెడ్డి,వసుంధర దేవి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఉమేష్ చిక్కు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూ సర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఈచిత్రం రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు. అక్టోబర్ 6న రాక్షస రాజ్యం విడుదల చేయ నున్నారు. ఇప్పటికే ఈచిత్రం నుంచి రిలీజ్ అయిన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. గతవారం విడుదల చేసిన విలన్స్ అంథెమ్ సాంగ్ ఇన్‌స్టంట్ హిట్‌అయ్యింది. మైథాలజీని నేటి సామాజిక పరిస్థితులకు అన్వయించి తెరకెక్కించిన ఒక కొత్త తరహా సినిమాగా రాక్షస కావ్యం రూపొందుతుంది.



# బ్లాక్‌బస్టర్ టాక్‌తో బాక్సాఫీసు వద్ద భారీ కలెక్షన్లు



టాలీవుడ్ తాజా చిత్రం ఖుషి వసూళ్లు సర్‌ప్రైజ్ చేస్తున్నాయి..విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటించిన ఈసినిమా ప్రేక్షకుల ముందు కొచ్చింది. లవ్,ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా అందరినీ ఆకట్టుకున్న ఈసినిమా వసూళ్లు పెరుగుతూ తొలి రోజు ప్రపంచ వ్యాప్తంగా 30.1 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది.. విజయ్ కెరీర్‌లో ఇలా తొలిరోజు ఇంత భారీ వసూళ్లు రావటం ఇదే తొలిసారి.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో దర్శకుడు శివ నిర్వాణ రూపొందించిన ఖుషి మూవీ ఫస్ట్‌షో నుంచే సూపర్‌హిట్ టాక్ తెచ్చుకుంది. ఇలాంటిక్లీన్ లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మూవీ ఇటీవల కాలంలో రాలేదనే ప్రశంసలు ఈమూవీకి దక్కాయి.. పాజిటివ్ టాక్ రావటంతో యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ సినిమాకు వెళ్తునానరు. ఉదయంనుంచి షోస్ చూస్తే ఫస్ట్‌షోకు ఫ్యామిలీస్‌తో ప్రతి చోటా హౌస్‌ఫుల్స్ కన్పించాయి.. ఇక యుఎస్ బాక్సాఫీసు వద్ద ఖుషి జోరు కని ్పస్తోంది.. లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం ఈసినిమా యుఎస్ బాక్సాఫీసు వద్ద 8 లక్షల డాలర్లు కలెక్షన్స్ అందుకుంది..వన్ మిలియన్ మార్క్‌వైపు నకు పరుగులు పెడుతోంది..

# కిచ్చా సుదీప్ భారీపాన్ ఇండియా మూవీ



మంచి చిత్రాలతో టాలీవుడ్‌లోగుర్తింపు తెచ్చుకున్నారు కన్నడ హీరో కిచ్చాసుదీప్.. ఆయన నటిం చిన ప్రతి కన్నడ మూవీ తెలుగులోడబ్ అయి రిలీజ్ అవుతుం టుంది.. రీసెంట్‌గా పాన్ ఇండియా మూవీ విక్రాంత్ రోణ తెలుగులో మంచి విజయం అందుకుంది.. కిచ్చాసుదీప్ పుట్టినరోజు సందర ్భంగా ఆయన మరో కొత్త ప్రాజెక్టు అనౌన్స్ అయ్యింది.. దర్శకుడు ఆర్ చంద్రూ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. వి.విజయేంద్ర ్రపసాద్ ఈసినిమాకు స్క్రిప్టు సూపర్ విజన్ చేస్తున్నారు. కన్నడలోపలు సూపర్‌హిట్ చిత్రాలను రూపొందించిన ఆర్‌సి స్టూడియోస్ సంస్థ ప్రతిష్టాత్మకంగా ఈ భారీపాన్ ఇండియా చిత్రాన్ని నిర్మిస్తోంది.. ఆర్ చంద్రూ, కిచ్చా సుదీప్ కాంబినేషన్‌లోవస్తున్న ఈచిత్రం ప్రేక్షకులను మెస్మరైజ్ చేసి మేకింగ్‌తో తెరపైకి రాబోతోంది.. త్వరలో ఈచిత్రాన్ని సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నారు. ఇతర వివరాలు త్వరలో తెలియ జేయనున్నారు.

# ‘ప్రేమదేశపు యువరాణి’ ప్రీరిలీజ్ ఈవెంట్

యామిన్ రాజ్, విరాట్ కార్తిక్, ప్రియాంక రేవ్రి కీలక పాత్రధారులుగా పవన్ కళ్యాణ్ వీరాభిమాని సాయిసునీత్ నిమ్మల దర్శకత్వం వహించిన చిత్రం ప్రేమదేశపు యువరాణి’ .ఏజీఈ క్రియేషన్స్ ఎస్2మెచ్2 ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఆనంద్ వేమూరి, హరిప్రసాద్ సిహెచ్ నిర్మిం చిన ఈచిత్రం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 2న విడుదల కానుంది.. ఈసంద ర్భంగా ప్రీరిలీజ్ వేడుకలో హీరో అరవింద్ కృష్ణ, శివారెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. దర్శకుడు సాయి సునీల్ మాట్లాడుతూ, ఎంతో కష్టపడితే దర్శకుడిగా నాకు ఈ అవకాశం వచ్చిందన్నారు. వారి కోసం కష్టపడి ఈసినిమాను చేశానన్నారు,కార్యక్రమంలో హీరోయిన్ ప్రియాంక, యామిన్‌రాజ్ తదితరులు మాట్లాడారు.




# ‘తురమ్‌ఖాన్‌లు’ ప్రీరిలీజ్ ఈవెంట్



స్టార్‌ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్‌పై ఎండీ అసిఫ్ జానీ నిర్మాతగా శివ కళ్యాణ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం తురుమ్ ఖాన్‌లు. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను తాజాగా నిర్వహించారు. ఎస్సీఐటి కాలేజీ లో ఘనంగా జరిపారు. అత్యంత వైభవంగా జరిగిన కార్యక్రమంలో రీల్ అండ్ రియల్ హీరో బాలీవుడ్ స్టార్ సోనూసూద్ ముఖ్యఅతిథిగా వచ్చి మరింత సందడి చేశారు. వెండితెర హీరో సోనూసూద్ ముఖ్య అతిథిగా అంబేద్కర్ శంకర్,చీకోటి ప్రవీణ్, చిన్నశ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు. పల్లెటూ రు రివెంజ్‌లో కామెడీ జానర్‌లో తొలిసారి మహబూబ్ నగర్ స్లాంగ్‌లో తెరకెక్కిన చిత్ర మిదని తెలిపారు. అన్ని కార్యక్రమాలు ముగించుకుని ప్రపంచ వ్యాప్తంగా సెప్టెంబర్ 8న విడుదల చేయను న్నారని తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత ఎండి ఆసిఫ్ జానీ, తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ ఇస్కమ్ కమిషనర్ జీవన్‌లాల్, హీరో సోనూసూద్, అవినాష్ ఐశ్వర్య తదితరులు మాట్లాడారు.

# ఒక గొప్ప ఉద్దేశ్యంతో చేసిన ‘111 గ్రీన్‌జోన్’

సినిమా బండి క్రియేషన్స్, యుపిక్ క్రియేషన్స్ బ్యానర్లపై రూపొందుతున్న చిత్రం 111 గ్రీన్ జోన్. విజయ రాఘవేంద్ర దర్శకత్వంలో రాబోతున్న చిత్రం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించ బో తోంది..ఈసినిమా టైటిల్ టీజర్, పోస్టర్ లాంచ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. రైతు భూమి ఉన్నంత వరకే రాజు. ఒక్కసారి ఆ భూమి అమ్ముకున్నామో. అదే భూమికి కూలీలు అయిపోతాం.. అనే వాయిస్ ఓబర్‌తో మొదలైన టైటిల్ టీజర్ ఆకట్టుకుంది. 111 గ్రీన్ జోన్ కథను ప్రజెంట్ చేసేలా చాలా ఎక్స యిటింగ్‌గా టీజర్‌ను డిజైన్ చేశారు. లియాం డర్ లీ సంగీతం ప్రత్యేకంగా నిలిచింది. దర్శకుడు విజయ రాఘవేంద్ర మాట్లాడుతూ, ఈచిత్రాన్ని మంచి ఉద్దేశ్యంతో తీశామన్నారు. మంచి బడ్జెట్ ఉంటే పాన్‌ఇండియా రేంజ్‌లో చేసే చిత్రమన్నారు. గ్రీన్ జోన్ అనేది మనదగ్గరే కాదు. ఇండియా అంగా ఉందన్నారు. ఈ మంచి సినిమా ను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో లియాండర్ లీ, విఎఫ్‌ఎక్స్ చందూ, చిత్రన్ తదితరులు మాట్లాడారు



# ఆరోగ్యానికి వాటర్ థెరపీ



**అందం.. నిండైన ఆరోగ్యం మన సొంతంకావాలంటే పోషకాహారంతోపాటు రోజుకి ఆరేడుగ్లాసుల నీటిని తాగాలని చెబుతున్నారు వైద్యనిపుణులు. ఆ నీటికి పలు రకాల పోషకాలను కలిపి తాగితే అందానికి సంబంధించి మరిన్ని ప్రయోజనాలు మన సొంతమవుతాయట**

**జీలకర్ర..** ఆరు గ్లాసు నీటికి రెండు చెంచాల జీలకర్ర వేసి పదినిమిషాలు మరిగించి చల్లార్చి తాగితే శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపి, అధికబరువుకు దూరంగా ఉంచరుతుంది. చర్మాని ఆరోగ్యంగా మెరిసేలా మారుస్తుంది. జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. నెలసరి సమయంలో కావాల్సిన ఐరన్ను అందిస్తుంది. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ను దూరం చేస్తుంది.

**పుదీనా...** లీటరు నీటిలో 15-20 పుదీనా ఆకులను వేసి రాత్రంతా నాననిచ్చి మరుసటి రోజు తాగితే చాలు ముఖంపై పిగ్మంటేషన్, నల్లని మచ్చలు కంటి చుట్టూ ఏర్పడే నల్లని వలయాలను దూరం చేస్తుంది. ముఖచర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అధిక బరువు సమస్యను దరిచేరనివ్వదు. చర్మం పనొడారంకుండా పరిరక్షిస్తుంది. శిరోజాలు రాలే సమస్య ఉండదు. ఆందోళన, ఒత్తిడి నుంచి దూరంగా ఉంచొచ్చు. జీర్ణశక్తిని పెంచుతుంది.

**అల్లం..** అయిదారు గ్లాసుల నీటిలో 10 గ్రాముల అల్లాన్ని మెత్తగా చేసి వేసి పావుగంట మరిగించి చల్లార్చి రోజంతా తాగాలి. దీనివల్ల జలుబు, దగ్గు, తలనొప్పి, నెలసరినొప్పి వంటివి దరిచేరవు. అధికబరువు సమస్యను రానివ్వదు. రక్తపోటును సమన్వయం చేయడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను పెరగకుండా చూస్తుంది.

**తేనె....** గోరువెచ్చని గ్లాసు నీటిలో రెండు చెంచాల ఆర్గానిక్ తేనె కలిపి తాగితే గొంతుకు సంబంధించిన అనారోగ్యాలు దరిచేరవు. పొత్తికడుపుతో కొవ్వును తగ్గిస్తుంది. ఎటువంటి ఇన్ఫెక్షన్లు రాకుండా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ చర్మకణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. తేనెలోని ఫ్రీరాడికల్స్ వృద్ధాప్యఛాయలను త్వరగా దరిచేరనివ్వవు.

**సోంపు..** రెండు చెంచాల సోంపును కప్పు వేడినీటిలో పది నిమిషాలు నాననిచ్చ చల్లార్చి తాగాలి. నెలసరి నొప్పుల నుంచి ఉపశమనం అందుతుంది. నోటి దుర్వాసనను దూరం చేస్తుంది. శిరోజాలు రాలే సమస్య ఉండదు. అధిక రక్తపోటును నియంత్రిస్తుంది. జీర్ణశక్తిని మెరుగుపరిచి, రక్తాన్ని శుభ్రపరుస్తుంది. నేత్ర సమస్యలను దరిచేరనివ్వదు. ❑

# వేలమందిని విద్యావంతులను చేస్తూ..

**రాజ వంశంలో పుట్టిన తనకే చదువుకోవడం కష్టమైంది. మరి.. పేద పిల్లల సంగతేంటి? వాళ్ల కోసం ఓ బడి కట్టించాలన్న తపన పెళ్లైన తర్వాత నెరవేర్చుకున్నారామె. వినూత్న విద్యా విధానాలతో వేలమందిని విద్యావంతులు చేస్తున్న శైలజాకటోచ్ సూర్ఫి కథనమిది..**

హిమాచల్ప్రదేశ్లోని దలైలామా హోమ్గా పిలిచే ధర్మశాలలో.. కొండల మధ్య ఉంటుంది పాఠశాల. ఉదయం పూట బెల్ కొట్టేసరికి 300 మందికి పైగా పిల్లలు ప్రార్థనాహాలుకు బిలబిలమంటూ చేరుకుంటారు. ప్రశాంతమైన ఆ వాతావరణంలో, అత్యున్నత సౌకర్యాలతో ఉండే ఆ స్కూలు విద్యార్థులంతా సంపన్న కుటుంబాలకు చెందినవారు అనుకుంటే పొరపాటు. వారంతా పేద కుటుంబాలవారే. విద్య చేరువకాని ఆ చిన్నారులకు చదువుకొనే సౌకర్యాన్ని శైలజా కటోచ్ కల్పించారు. తను పుట్టి పెరిగిన సైలానాలో చదువుకోవడానికి ఒక స్కూల్ కూడా ఉండేది కాదు. మాలాంటి పిల్లలంతా హిమాచల్ప్రదేశ్లోని బోర్డింగ్ స్కూల్స్కు స్కూల్స్కు వెళ్లేవాళ్లం. అలా నా నాలుగోఏటనే అక్కడికి చదువుకోవడానికి వెళ్లిపోయా. ఉపాధ్యాయులు, నర్సులు, హెల్పర్స్ చాలామంది నన్ను పర్యవేక్షించేవారు. సెలవులకు ఇంటికొస్తే, షికార్లు, సొంత సినిమా థియేటర్లో సినిమాలు, రకరకాల రుచికరమైన పిండివంటలతో బాల్యమంతా అద్భుతంగా గడిచింది. నా అంత అదృష్టవంతురాలు మరెవరూ ఉండరనిపించేది. పేద పిల్లలను చూసేటప్పుడు వారెందుకలా ఉన్నారని పెద్దవాళ్లని అడిగితే సరైన సౌకర్యాల్లేక అని చెప్పేవారు. అప్పట్లో లేనివాళ్లకు అమ్మానాన్న సాయమందించేవారు. కానీ పిల్లలను చదివించుకునే స్తోమత ఆ పేదవాళ్లకు ఉండేది కాదు. ఎప్పటికైనా అటువంటివారికి ఉచిత విద్యను అందించాలని అనుకొనేదాన్న'ని గుర్తు తెచ్చుకుంటారీమె.



**ప్రోత్సాహంతో...** సిరిసంపదల్లో ఉన్నాకూడా.. శైలజాకటోచ్ తన కలను మర్చిపోలేదు. పేద పిల్లలకు స్కూల్ ఏర్పాటు చేయాలనే లక్ష్యం ఆమెను వెంటాడుతూనే ఉంది. అత్తారింట అడుగు పెట్టాక తన లక్ష్యాన్ని భర్తతో చెప్పారీమె. భర్త ఐశ్వర్య చంద్ర కటోచ్ ఆమె ఆశయానికి తోడుగా నిలిచారు. నా ఆలోచన మావారికీ నచ్చింది. తన ప్రోత్సాహంతో అంబికా ఎడ్యుకేషనల్ సొసైటీ స్థాపించి, 2000లో నర్సరీ నుంచి పదోతరగతి వరకు ఉండేలా 'హ్యాపీ అవర్స్' స్కూల్ ప్రారంభించా. స్థానిక పేద కుటుంబాల పిల్లల ప్రవేశానికి ప్రాముఖ్యతనిచ్చా. ఇక్కడ చాలామంది మొదటి తరం పిల్లలే ఎక్కువగా చేరారు. 350 మందికి ఇక్కడ అవకాశం ఉంది. లింగబేధం లేదు. సిసి కెమెరాల ఏర్పాటు, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్ వంటి సౌకర్యాలన్నీ ఉన్నాయి. మహిళా సాధికారత దిశగా ఇక్కడ 30మంది ఉపాధ్యాయినులున్నారు. ప్రతి ఒక్కరినీ నేనే ఎంపిక చేశా. అలాగే ప్రతి విద్యార్థినీ నా పిల్లల్లా చూస్తా. వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటా. క్రీడల్లోనూ ప్రోత్సహిస్తా. ఇంటర్ పోటీలు సహా డిబేట్స్, కాంటెస్ట్లు వంటివి హాజరుయ్యేలా చేస్తాం. విదేశీ వల్లంటీర్లను రప్పించి ఆంగ్ల భాష, తదితర పాఠ్యాంశాల్లో శిక్షణనిప్పిస్తాం. ఇక్కడి నుంచి వెళ్లిన వేలమంది ఉన్నత విద్యాభ్యాసం చేస్తుండటం గర్వంగా అనిపిస్తుందని చెబుతున్న ఈ మహారాణి దాతృత్వం అభినందనీయం కదూ... ❑



# ఇవి తింటే బరువు తగ్గొచ్చు



**శరీరంలో క్యాలరీలు పెరగాలంటే ప్రత్యేకంగా ఆహారం తీసుకుంటాం. కొన్ని రకాల ఆహారంతో క్యాలరీలు తగ్గుతాయంటున్నా నిపుణులు. ఈ నెగెటివ్ క్యాలరీ ఫుడ్..**

**రెండు రకాలు..** క్యాలరీలు రెండు రకాలు. ఆహారం ద్వారా పెరిగే క్యాలరీల్లో మొదటి రకంలో పోషక గుణాలు తక్కువగా ఉండి బరువును మాత్రమే పెంచడానికి సహకరిస్తాయి. రెండో రకంలో పీచు, నీరు అత్యధికంగా ఉంటాయి. ఇవి జీర్ణం కావడానికి ఎక్కువ శక్తి అవసరం. శరీరానికి వచ్చే క్యాలరీల కన్నా జీర్ణమవడానికి ఎక్కువ ఖర్చు అవుతాయి. ఈ నెగెటివ్ క్యాలరీ ఫుడ్ మాత్రమే బరువు సమస్యను దూరంగా ఉంచుతుంది.

**ఆకుకూరలో..** సెలరీ ఆకు కూరలో పీచు ఎక్కువ. ఎ,సి విటమిన్లు, ఫోలేట్ పుష్కలం. జీర్ణం కావడానికి ఎక్కువ శక్తి ఖర్చు అవుతుంది. తద్వారా శరీరం అతితక్కువ క్యాలరీలు పొందుతుంది. అలాగే బ్లూ, స్ట్రా, రాస్బెర్రీస్ను అరకప్పు తీసుకుంటే వీటిలోని తక్కువస్థాయి గ్లైసెమిక్ ఇండెక్స్ (జిఐ), ప్రొటీన్లుక్యాలరీలను పెంచవు. వీటిలోనియాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కారకాలను దరిచేరనివ్వవు.

**కాయగూరలు..** పీచు, పొటాషియం, సి విటమిన్, లైకోపిన్ యాంటీ ఆక్సిడెంట్లు ఉండే టొమాటోతో బరువు తగ్గొచ్చు. క్యారట్లో పీచు అధికం, తక్కువ తీసుకున్నా కడుపు నిండినట్లుంది. ఎక్కువ ఆకలి వేయదు. బ్రకలీలోని క్యాల్షియం, ఫాస్ఫరస్, విటమిన్ కె.ఐరన్ ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఐరన్, ఫోలిక్ యాసిడ్ రక్తహీనత రాకుండా కాపాడతాయి. మెదడును చురుకుగా ఉంచుతాయి. ముఖ్యంగా బరువు సమస్యను దూరం చేస్తుంది. కీరదోసలో నీటిశాతంతోపాటు విటమిన్లు, ఖనిజాలు, పీచు ఎక్కువ. ఇది జీర్ణమవడానికి అధిక శక్తి అవసరం.

**పండ్లు :** పుచ్చకాయలో నీటిశాతం ఎక్కువ ఎ, బి6, సి విటమిన్లు లైకోపిన్ ఉండా వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. హృద్రోగాలను దరి చేరనివ్వదు. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. ❑

## చెలి చిట్కా

పావుకప్పు గులాబీ నీళ్లలో చెంచా బేకింగ్ సోడా కలిపి అందులో ముంచిన దూదితో హ్యాండ్బ్యాగ్ లోపల తుడవండి. క్రిములు దూరమవుతాయి. మంచి సువాసనా వస్తుంది. ❑

# పుట్టగొడుగుల రుచులు

**వర్షాకాలంలో దొరికే పుట్టగొడుగుల గురించి ఎంత చెప్పినా తక్కువే రుచితో నాన్ వెజ్‌క పోటినిస్తాయి. పోష్కఆల్లో సూపర్ఫుడ్ హోదాని సొంతం చేసుకున్నాయి. కొవ్వు, సోడియం ఉండని ఈ పుట్టగొడుగులతో పిల్లలు, పెద్దలకిష్టన వంటకాలు ఏం చేసుకోవచ్చు తెలుసుకుందాం..**

## చిల్లీ మష్రూమ్ ..




**కావాల్సినవి :** పుట్టగొడులులు 600గ్రా, మైదా 5 చెంచాలు, మొక్కజొన్నపిండి-ఐదు చెంచాలు, ఉప్పు-తగినంత, కారం-అరచెంచా, నూనె-తగినంత, ఉల్లిపాయలు-మూడు పెద్దముక్కలు తరగాలి), క్యాప్సికమ్-రెండు మిరియాలపొడి-రెండు చెంచాలు, అల్లం వెల్లులు పేస్ట్ -మూడు చెంచాలు. సోయాసాస్-రెండు చెంచాలు, చిల్లీసాస్-రెండు చెంచాలు, టొమాటోసాస్- రెండు చెంచాలు, చిల్లీఫ్లేక్స్- పావుచెంచా, కార్న్ఫ్లోర్ స్లరీఒక కప్పునీళ్లలో, ఒక చెంచా మొక్కజొన్న పిండి కలుపుకొని సిద్ధం చేసు కోవలి. అల్లం వెల్లుల్లి పేస్ట్ మూడు చెంచాలు.



**తయారీ :** ముందుగాపుట్ట గొడుగులని పసుపు వేసి కడిగి, నిలువుగా తరిగి పెట్టుకోవాలి. ఒక పాత్రలో పుట్టగొడుగులు కూడా వేసుకుని బాగా కలిపి.. నూనెలో కరకరలాడేలా వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. అదే పాన్లో కొద్ది నూనె తీసుకొని అల్లంవెల్లుల్లి పేస్ట్ వేసి బాగా వేయించుకోవాలి. ఉల్లిపాయలు, క్యాప్సికమ్ముక్కలు కూడా వేయించుకుని ఆ తర్వాత మిరియాలపొడి, ఉప్పు, సోయాసాస్, చిల్లీసాస్, టొమాటోసాస్, కారం కూడా వేసి బాగా కలిపి అప్పుడు మొక్కజొన్న పిండి కలిపిన నీళ్లను వేసుకోవాలి. ఇందులో వేయించిన పుట్టఒడులు వేసుకుని రెండు నిమిషాలు కలిపితే చాలు చిల్లీ మష్రూమ్ సిద్ధం.


## మటర్ మష్రూమ్ సూకే

**కావాల్సినవి :** పచ్చి బఠాణీలు కప్పు, పుట్ట గొడుగులు-పావుకేజి, నెయ్యి-రెండు చెంచాలు, ఇంగువ-చిటికెడు, జీలకర్ర-పావుచెంచా, సన్నగా తరిగిన అల్లం-అరచెంచా, గరం మసాలా- రెండు చెంచాలు, ధనియాలపొడి రెండు చెంచాలు, ఉప్పు-రుచికి తగినంత చిల్లీఫ్లేక్స్- అరచెంచా, పసుపు-తగినంత, పెరుగు- అరకప్పు, పచ్చిమిర్చి నాలుగు, కొత్తిమీర తరుగు చెంచాన్నర.



**తయారీ :** పాన్లో నెయ్యివేడి చేసుకుని ఇందులో జీలకర్ర, ఇంగువ, అల్లం తరుగు వేసి వేయించుకోవాలి. మంట తగ్గించుకుని అందులో పెరుగువేసి గరిటెతో కలియ తిప్పుకోవాలి. పెరుగు నుంచి నెయ్యి వేరయ్యేంతవరకూ వేడిచేయాలి. అప్పుడు గరంమసాలా కొత్తిమీర, పసుపు ఉప్పు చిల్లీఫ్లేక్స్ వేసుకోవాలి. ఆ తర్వాత పచ్చిమిర్చి పిచ్చి బఠాణీలు, శుభ్రం చేసిన పుట్టగొడుగులు వేసి అన్నింటినీ బాగా ఉడకనిచ్చి దింపుకోవాలి. దొట్టెల్లోకి బాగుంటుంది.

## ఫ్రైడ్‌రైస్..



**కావాల్సినవి :** నూనె-చెంచాన్నర, వెల్లుల్లి రెబ్బలు-రెండు, ఉల్లికాడలు-రెండు (సన్నగా తరిగి పెట్టుకోవాలి), తరిగిన క్యాప్సికమ్ ముక్కలు-అరకప్పు, పుట్టగొడులు-కప్పు, పచ్చిమిర్చి-రెండు, సోయాసాస్-చెంచా, వెనిగర్-అరచెంచా, మిరియాలపొడి- పావుచెంచా, ఉప్పు-తగినంత, పొడిగా వార్చిన అన్నం-ఉప్పున్నర

**తయారీ :** ఒక పాన్లో కొద్దిగా నూనె వేసుకుని వేడెక్కాక వెల్లుల్లి పలుకులు వేసి మాడిపోకుండా వేయించుకోవాలి. ఇందులో పుట్టగొడుగులు, పచ్చిమిర్చి ముక్కలు, క్యాప్సికమ్ ముక్కలు వేసుకొని మరీ మెత్తగా కాకుండా వేయించుకోవాలి. ఆ తర్వాత సోయాసాస్, వెనిగర్ వేసి మరో నిమిషం పాటు వేడిచేసుకోవాలి. ఆ తర్వాత అన్నం, మిరియాలపడి, ఉప్పు, సన్నగా తరిగిన ఉల్లిపొరకని వేసి కలిపితే ఫ్రైడ్రైస్ సిద్ధం. పచ్చి బఠాణీలు, క్యారెట్ ముక్కలు వేసుకుంటే అదనంపు పోషకాలు అందుతాయి.

## కబాబ్ ..



**కావాల్సినవి :** పుట్టగొడుగులు-200 గ్రా, జీలకర్రపొడి-పావుచెంచా, పసుపు-కొద్దిగా, తందూరి మసాలా- పావుచెంచా, కారం-అరచెంచా, అల్లంవెల్లుల్లి పేస్ట్-అరచెంచా, నిమ్మరసం-చెంచా, ఉప్పు తగినంత, నూనె-అరచెంచా, నెయ్యి-చెంచా, పెరుగు-రెండు చెంచాలు సెనగపిండి-రెండు చెంచాలు, కచ్చాపచ్చాగా దంచిన పుదీనా పేస్ట్-చెంచా.

**తయారీ :** ఒక పాత్రలో పుట్టగొడుగులు, కారం, పసుపు, జీలకర్రపొడి, తందూరీమసాలా, అల్లంవెల్లుల్లి పేస్ట్. నిమ్మరసం, ఉప్పు, నూనె వేసి బాగా కలిపి అరగంటపాటు పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడొక పాన్లో నెయ్యివేసి అది వేడెక్కాక అందులో సెనగపిండి వేసి ముదురు గోధుమ రంగు వచ్చేంతవరకూ దోరగా వేయించుకోవాలి. పక్కన పెట్టుకుని మష్రూమ్ మిశ్రమంలో పెరుగు, పుదీనా పేస్ట్ వేయించిన సెనగపిండి వేసి ఓ గంటపాటు వదిలేయాలి. తర్వాత వీటిని నూనెలో దోరగా వేయించుకుంటే రుచికరమైన పుట్టగొడుగుల కబాబ్స్ సిద్ధం.

## క్రిస్పీగా..



**కావాల్సినవి :** పుట్టగొడుగులు ।200గ్రా, వెల్లుల్లి రెబ్బలు-మూడు (సన్నగా పలుకుల్లా తరగాలి), బియ్యప్పిండి-కప్పు, కారం-చెంచాన్నర, మిరియాలపొడి- పావుచెంచా, కసూరిమేథీ-చెంచా, ఉప్పు-తగినంత, నూనె-తగినంత, బ్రెడ్క్రంబ్స్ పొడి-ముప్పావుకప్పు, బొంబాయిరవ్వ-రెండు చెంచాలు, మొక్కజొన్నపిండి-రెండు చెంచాలు.

**తయారీ :** బియ్యప్పిండిలో కారం, వెల్లుల్లి పలుకులు, ఉప్పు, మిరియాలపొడి, కసూరిమేథీ వేసి చిన్నగా కలిపి పుట్టగొడుగులని అందులో వేసుకోవాలి. మరో పళ్లెంలో బ్రెడ్క్రంబ్స్ పొడి, బొంబాయిరవ్వ, ఉప్పు, మొక్కజొన్న పిండిని కలుపుకోవాలి. ఇప్పుడు పిండిలోని పుట్టగొడుగులని తీసి బ్రెడ్క్రంబ్పొడిలో అద్దుకుని నూనెలో దోరగా వేయించుకొంటే పిల్లలకు ఎంతో ఇష్టమైన స్నాక్ రెడీ.

# విశ్వాసమే మన ఆనందం

అంతర్వాణి

'ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించుడి.. దేనినిగూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి' (ఫిలిప్పీ 4:4,5,6). నిజంగా మనం యేసుక్రీస్తును విశ్వసిస్తే మనం నిత్యం ఆనందించగలం. అలాగని మనకు బాధలు, కష్టాలు లేవని కాదు. అనారోగ్యసమస్యలు రావని కాదు. కుటుంబ సమస్యలు వెంటాడవని కాదు. సమస్యలు ఏవైనా సరే నిజంగా మనం దేవుడిని హత్తుకుని జీవిస్తే, మన సంతోషాన్ని ఎవరూ దొంగలించలేరు. బాధలు, హింసలు, కష్టాలు ఏవైనా సరే వాటన్నిటి నుంచి విడిపించే దేవుడికే మనం మొక్కుపెట్టుకుంటాం. అందుకే పౌలు చాలా స్పష్టంగా చెబుతున్నాడు. దేనిగూర్చి చింత పడవద్దని. నిజమే ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునేవరకు మనల్ని ఎన్నో సమస్యలు వెంటాడుతుంటాయి. తద్వారా మన మనసు కూడా చింత, దిగులుతో నిండి ఉంటుంది. ఇదే దిగులుతో మనం ఉండాల్సిన పని లేదు. సాధ్యమైతే మోకాళ్లపై ఉండి దేవుడికి విన్నవించు కోవడం అలవర్చుకోవాలి. అలా ఉండలేనివారు కూర్చొని అయినా ప్రార్థించవచ్చు. ఎందుకంటే ప్రతి విశ్వాసికి ప్రార్థనాజీవితం అనేది చాలా ముఖ్యం. ప్రార్థనే మనల్ని జీవింపచేస్తుంది. అదే మనల్ని ఈలోక మలినం నుంచి, చెడు నుంచి దూరం చేయడం మాత్రమే కాదు, అన్నింటిని ఓర్చుకోవడం, తగ్గించుకోవడం, విధేయతతో దేవుడిని వెంబడించడం నేర్పిస్తుంది. ప్రార్థన మనల్ని దీనత్వంలో జీవించేలా చేస్తుంది. నేడు 'గర్వం' అనేది అనేకులను విశ్వాసం నుంచి తొలగిపోయేలా చేస్తుంది. బైబిల్ వాక్యాలు బాగా తెలుసని, చక్కగా ప్రసంగించగలమని, ప్రార్థించగలమని, పాటలు చక్కగా పాడగలమని, సంగీత వాయిద్యాలను వినసొంపుగా వాయించగలమని ఇలా తమకున్న తలాంతుల(టాలెంట్స్)ను బట్టి గర్విస్తున్నారు. దేవుడిని ఘనపరచాల్సిన సమయంలో తమను తాము హెచ్చించుకుంటూ గర్విస్తున్నారు. సాతాను పన్నాగంలో చిక్కుకుని, దేవుడి కృపనుంచి తొలగిపోతున్నారు. తద్వారా అనేకుల్లో దేవుడిపై మొదట ఉన్న భక్తి, ప్రేమ చల్లారిపోతున్నది. అందుకే యేసుప్రభువే చెప్పాడు 'మొదటివారు కడపటివారుగాను, కడపటివారు మొదటివారుగా అవుతారని. మనం చాలా జాగ్రత్తగా విశ్వాసజీవితాన్ని కొనసాగించాలి. దేవుడిపై విశ్వాసం ఉంచినప్పుడే ఆయనలో సంతోషంగా జీవించగలం. సమస్యలు వచ్చినప్పుడు దేవుడిని ఆశ్రయించగలం. కాబట్టి నిత్యం గర్వపు భావాలు మనలో ప్రవేశించకుండా, దీనత్వంతో ప్రభువు పాదాలచెంత జీవించడం అలవర్చుకుందాం.



-పి.వాణిపుష్ప

# ఈ నూనెతో హాయిగా నిద్ర..




ఈ నూనెతో హాయిగా నిద్ర పడుతుంది... స్నానపు నీటిలో కొన్ని చుక్కల లావెండర్ ఆయిల్ను కలపడం ద్వారా మరింతరిలాక్స్డ్గా, రిఫ్రెష్డ్గా ఉన్న అనుభూతిని పొందవచ్చు, లావెండర్ వాసన నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. రక్తపోటును తగ్గిస్తుంది. కండరాల నొప్పి నుంచి ఉపశ మనం కలిగించ డంతో పాటు మీ ఒత్తిడిని తగ్గించి మానసిక స్థితిని కూడా మెరుగుపరుస్తుంది. అలాగే స్నానం చేసిన వెంటనే మీ చర్మానికి మాయిశ్చరైజర్ రాయండి. తద్వారా మీ జుట్టు, చర్మం కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

# నో ఫేవరేట్స్

## ఎవరికివారే పోటీ.. రోహిత్‌శర్మ

**పల్లెకేలే:** ఆసియాకప్‌లో ఒక్క పాకిస్థాన్‌తో మాత్రమే ఆడటంలేదని, ఇతర దేశాల జట్లు కూడా ఉన్నాయని ఎవరికి వారే ఆటతీరుపై ఫోకస్ పెడతారని కెప్టెన్ రోహిత్‌శర్మ పేర్కొన్నాడు. టోర్నీ కేవలం భారత్ పాక్ జట్లమధ్యనే కాదని గుర్తుచేసాడు. అలాగే టోర్నీలో ఆడే అన్ని జట్లు ముఖ్యమేనని వాటితోజరిగే అన్ని మ్యాచ్‌లపైనా తాము ఫోకస్ పెడతామన్నాడు. అలాగే ఈ టోర్నీలో ఫేవరేట్ ఎవరు అన్న ప్రశ్నపై స్పందించిన



రోహిత్ ట్రోఫీని ఎవరైనా గెలిచే ఛాన్స్ ఉందని, ఏదో ఒక జట్టును ఫేవరేట్ అని చెప్పలేమన్నాడు. ఆసియాకప్ కేవలం భారత్ పాక్‌జట్లమధ్యనే జరుగుతుందని చెప్పకూడదని, మిగతా టీమ్స్‌కూడా పోటీల్లో ఉన్నాయని, గత ఏడాది శ్రీలంక ఈ ట్రోఫీ గెలిచిందని, వాళ్లు అద్భుతంగా ఆడారుకాబట్టే గెలిచారని, ఏ ఒక్క టీమ్‌ను పోటీలోలేదని చెప్పలేమన్నాడు. ఎవరైనా ఆసియాకప్ గెలవచ్చు. ఒక్కటీమ్‌పైనే కాకుండా పాల్గొంటున్న అన్ని టీమ్‌లపైనా మాట్లాడుకోవాలని పేర్కొన్నాడు. గత ఏడాది భారత్, పాకిస్థాన్‌లు రెండుసార్లు పోటీపడ్డాయి. గ్రూప్‌దశలో భారత్‌గెలిస్తే సూపర్‌ఫోర్‌దశలో పాకిస్థాన్ విజయం సాధించి టోర్నీ ఫైనల్‌చేరింది. ఫైనల్‌లో పాక్‌ను ఓడించి శ్రీలంక ట్రోఫీ గెలిచింది. ఈసారి పాక్ భోణీకొట్టినేపాల్‌ను ఓడించి ఫామ్‌లోకి వచ్చింది.



# పాక్ పేసర్ల ధాటికి గిల్ బెంబేలు

**కొలంబో:** అంతర్జాతీయ క్రికెట్‌లో టీమిండియా ఓపెనర్ శుభ్‌మన్‌గిల్ వైఫల్యాలు కొనసాగుతున్నాయి. చెత్తప్రదర్శనలతో అభిమానులకు విసుగు తెప్పిస్తున్న గిల్ పాక్‌తో జరిగే కీలక సమరంలో కూడా మరోసారి ఘోరంగా విఫలం అయ్యాడు. నెటిజన్లు ఇపుడు గిల్‌ను ఏకిపారేస్తున్నారు. జట్టునుంచి తప్పించాలని పెద్ద ఎత్తున డిమాండ్‌చేస్తున్నారు. గిల్‌కేవలం ఐపిఎల్‌కు మాత్రమే పనికొస్తాడని ఇంటర్నేషనల్ క్రికెట్‌లో ఆతనికి అంత సీన్‌లేదని చెపుతున్నారు. అన్ని ఫార్మాట్లలో గత 167 ఇన్నింగ్స్‌లో ఆతడు కేవలం రెండు అర్థసెంచరీలుమాత్రమేచేసాడని, ఈమాత్రం దానికి ఆతడికి వరుసగా ఛాన్స్‌లు ఇవ్వడం ఎందుకని సెలక్టర్లనుప్రశ్నిస్తున్నారు. గిల్‌ను తప్పిస్తేనే తుదిజట్టు కూర్పు సెట్ అవుతుందని రోహిత్‌కు జతగా ఇషాన్‌కిషన్‌ను ఓపెనర్‌గా పంపించవచ్చని సూచనలు చేస్తున్నారు. పాక్ మ్యాచ్‌లో గిల్ బ్యాటింగ్ లోపాలు స్పష్టంగా బయటపడ్డాయని పాక్‌పేసర్లను ఎదుర్కొనలేక నానా తంటాలు పడ్డాడని ధ్వజమెత్తారు. నసీమ్‌షాను ఎదుర్కొనడం గిల్‌కు ఎంతో కష్టం అయిందని, 32 బంతులకు కేవలం పది పరుగులే చేసి హ్యారిస్ రవూఫ్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. పాక్ పేసర్లు సంధించిన బంతులు ఎదుర్కొనలేక చేతులెత్తేసాడు.


## స్టేడియంలో కోహ్లీ రవూఫ్‌ల చిట్‌చాట్

**పల్లెకేలే(శ్రీలంక):** భారత్ పాకిస్థాన్ జట్లమధ్య జరిగే ఆసియాకప్ మ్యాచ్ స్టేడియం మొత్తం అభిమానులతో నిండిపోయింది. రెండుదేశాల ఫ్యాన్స్‌తో ఆసక్తిగా మారుతున్న తరుణంలో క్రికెట్ రెండుదేశాలమధ్య స్నేహభావం పెంపొందిస్తుందన్న సంకేతాలు ఇరుజట్లు సభ్యులు ప్రదర్శించడం గమనార్హం. ప్రాక్టీస్ సందర్భంగా విరాట్‌కోహ్లీ పాక్ బౌలర్ హ్యారిస్ రవూఫ్‌ను విష్‌చేసి ఆలింగనం చేసుకుని ఆప్యాయంగా మాట్లాడిన తీరే ఇందుకు అద్దంపడుతుంది. మ్యాచ్ జరగనున్న క్యాండీ స్టేడియంకు చేరుకుని ముమ్మరసాధన చేస్తున్న తరుణంలో స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ, పాక్‌పేసర్ హ్యారిస్ రవూఫ్ కలుసుకుని ఒకరినొకరు నవ్వుతూ పలకరించుకుని ముచ్చటించుకున్నారు. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. షహీన్‌షా ఆఫ్రిది, షాదాబ్‌ఖాన్ వంటి ప్లేయర్లను సైతం విరాట్‌కోహ్లీ పలకరించాడు. రోహిత్‌శర్మ, మహ్మద్‌సిరాజ్‌లుసైతం పాక్‌ప్లేయర్లతో సంభాషించారు. కోహ్లీ, రవూఫ్ అంటే గుర్తొచ్చేది గత ఏడాది టి20 వరల్డ్‌కప్. ఈమ్యాచ్‌లో కోహ్లీ రవూఫ్‌కు చుక్కలుచూపించాడు. చివరి ఎనిమిది బంతుల్లో భారత్‌కు 28 పరుగులు అవసరం అయితే రెచ్చిపోయిన కోహ్లీ 19వ ఓవర్ ఐదు, ఆరు బంతులను స్టాండ్స్‌లోకి పంపించి మ్యాచ్‌స్వరూపమే మార్చేసాడు. రవూఫ్‌తలమీదుగా కోహ్లీకొట్టిన సిక్స్ భారత్ ఫ్యాన్స్‌కు ఇప్పటికీ కదలాడుతూనే ఉంది.

## 'ఆసియా క్రీడల్లో స్వర్ణం సాధిస్తాం'

**న్యూఢిల్లీ:** ఫిడేఛాంపియన్‌లో రన్నరప్‌గా నిలిచిన చెస్‌తేజం ప్రజ్ఞానంద ఆసియాక్రీడల్లో భారత జట్టు స్వర్ణ పతకం గెలుస్తుందని నమ్మకం వ్యక్తంచేసాడు. రన్నరనప్‌గా నిలిచినప్రజ్ఞానంద న్యూఢిల్లీలో భారత ప్రధాని నరేంద్రమోడీ, క్రీడల మంత్రి అనురాగ్ ఠాకూర్‌లను కలిసిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఠాకూర్ తన నివాసంలో ప్రజ్ఞానందను సత్కరించారు. కొన్నినెలలుగా బాగా రాణిస్తున్నానని, ఇది నాకెంతో ఆత్మవిశ్వాసాన్ని అందిస్తున్నదని, ఆసియా క్రీడల్లో భారత జట్టు బంగారుపతకం గెలుస్తుందని ధీమా వ్యక్తంచేసాడు. చాలా చిన్నవయసులోనే ప్రజ్ఞానంద పరిణతి సాధించాడని, మానసికంగా ఎంతో ధృఢంగా ఉన్నాడని, చెస్‌బోర్డుపై మానసికంగా శారీరకంగా ఆతడు సిద్ధంగా ఉన్న తీరుప్రశంసనీయమని కేంద్రమంత్రి అనురాగ్‌ఠాకూర్ అభినందించారు.






## ఆఫ్రిది స్వింగ్‌బౌలింగ్‌కు

# రోహిత్, కోహ్లీ ఔట్!

**పల్లెకేలే:(శ్రీలంక):** పాకిస్థాన్ సెన్సేషన్ షాహిన్‌షా ఆఫ్రిది ధాటికి టీమిండియా మరోసారి బెంబేలెత్తిపోయింది. ఆసియాకప్‌లో భాగంగా పాక్‌తో జరుగుతున్న హై ఓల్టేజి మ్యాచ్‌లో కెప్టెన్ రోహిత్‌శర్మ 11, మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీలు నాలుగు పరుగులకే వరుఓవర్లలో పెవిలియన్‌చేరారు. ఇద్దరూ కూడా ఆఫ్రిది స్వింగ్ బౌలింగ్‌కు చేతులెత్తేసారు. తొలుత రోహిత్‌శర్మ షాహిన్‌షా ఇన్‌స్వింగర్‌కుక్లీన్ బౌల్డ్ కాగా కోహ్లీ ఔట్ స్వింగర్ ఆడబోయి బంతిని వికెట్లమీదకు ఆడుకున్నాడు. ఇద్దరూ మరోసారి తమ స్వింగ్ బౌలింగ్ బలహీనతలు బయటపెట్టుకున్నారు. ఇన్నింగ్స్ ఐదో ఓవర్‌లో వర్షం రావడంతో మ్యాచ్‌కు అంతరాయం కలిగింది. మ్యాచ్‌పునఃప్రారంభం తర్వాత మూడు బంతుల్లోనే రోహిత్ వికెట్ నష్టపోయాడు. షాహిన్‌షా తెలివిగా బౌలింగ్‌చేసి వికెట్ సాధించాడు. తొలిరెండు బంతులు ఔట్‌స్వింగర్‌గా వేసి మరుసటి బంతిని ఇన్‌స్వింగర్‌గా వేసి రోహిత్‌ను క్లీన్‌బౌల్డ్‌చేసాడు. బిత్తరపోయిన రోహిత్ పెవిలియన్‌చేరాడు. వెంటనే క్రీజులోకి వచ్చిన విరాట్‌కోహ్లీ నసీమ్‌షా బౌలింగ్‌లో బౌండరీ బాది మంచి టచ్‌లోకి వచ్చాడు. కానీ మరో ఓవర్ ఆఫ్రిదీ వేసిన మూడో బంతికి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఔట్‌సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీని కోహ్లీ ఆఫ్‌సైడ్ ప్రయత్నించి ఇన్‌సాడ్ ఎడ్జ్‌తీసుకోవడంతో బంతి వికెట్లను తాకింది. దీంతో ఒక్కసారిగా కోహ్లీ నోరెళ్లబెట్టాడు. భారత్ ఫ్యాన్స్ ఎంతో నిరాశచెందారు. ఆతర్వాత క్రీజులోకి శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్‌గిల్‌లు ప్రవేశించారు.

# పాక్‌పేసర్లను చూసి భయపడొద్దు

## భారత్ బ్యాటర్లకు గంభీర్ సలహా

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ టీమ్‌లో ఉన్న పేసర్లనుచైసి టీమిండియా భయపడకూడదని టీమిండియా మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్ సూచించాడు. కొత్త బంతితో పాక్‌పేసర్లు వేసే స్వింగ్‌ను ఎదుర్కోవడం సులువేమీ కాదని వాళ్లను ఎదుర్కొన్న ప్రతి ఒక్కరూ చెపుతారని, అయితే ఇది అసాధ్యమేమీ కాదని మాజీ లెజెండ్ గంగూలీ కూడా అన్నాడు. ఆఫ్రిదీ మంచి బౌలరేకానీ ఆతడిని ఫేస్‌చేసే బ్యాటర్లు టీమిండియాలోఉన్నారని గంగూలీ అన్నాడు.



తాజాగా ఇలాంటి అభిప్రాయమే మాజీ దిగ్గజం గౌతమ్ గంభీర్‌కూడా చెప్పాడు. పాక్‌పేసర్లనుచూసి భారత ఓపెనర్లుభయపడకూడదని, డిఫెన్సివ్‌గా ఆడబితే లాభంకన్నా నష్టమే ఎక్కువని గంభీర్ అన్నాడు. పాక్ బౌలర్లపై ఇండియా బ్యాటర్లు ఎదురుదాడిచేయాలని, ఎలాగోలా కొత్తబంతి సమస్యను తప్పించుకోవాలనిచూడకూడదని అన్నాడు. ఆఫ్రిదీ, నసీమ్‌షా పరంగా రోహిత్ గిల్‌ల వైఖరి క్లియర్‌గా ఉండాలన్నాడు. వాళ్లపై ఎదురుదాడిచేయాలేకానీ వెనుకంజ వేయకూడదని, పరుగులుచేస్తేనే మంచి ఫామ్‌లో ఉంటామని,ఫుట్‌వర్క్ కూడా మరింత శక్తివంతంగాఉంటుందని గంభీర్ అన్నాడు. నసీంషా, ఆఫ్రిదీ ఇద్దరూ పొట్టి ఫార్మాట్‌లో భారత బ్యాటర్లను ఇబ్బందిపెడతారనడం గతమని ఇపుడు ఆడుతున్నది టి20లు కాదని, వన్డేలు చాలా డిఫరెంట్‌గా ఉంటాయని, వన్డేల్లో బ్యాటర్లకు కుదురుకునే వీలుంటుందని, రెండుమూడుఓవర్లపాటు జాగ్రత్తగా ఆడే వీలుంటుందని లూజ్ డెలివరీలను బాదే పొజిషన్‌కు చేరుకునే ఛాన్స్ ఉంటుందని గంభీర్ అన్నాడు.

# బిలియనీర్ ఆర్నాల్డ్‌తో అంబానీ టైఅప్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ప్రపంచ రెండో కుబేరుడు గ్లోబల్ లగ్జరీ ఫ్యాషన్ హౌస్ లూయిస్ విట్టన్ సిఇఒ బెర్నార్డ్ ఆర్నాల్ట్, ఆసియా కుబేరుడు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీకి చెందిన లగ్జరీ మాల్‌లో ఒక స్టోర్‌ను లీజుకు తీసుకున్నారు. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లోని జియో వరల్డ్ ప్లాజాలో తన కొత్త స్టోర్‌ను అద్దెకు తీసుకున్నారు. మొత్తం 7,365 చదరపు అడుగుల విస్తీర్ణంలో నాలుగు యూనిట్లకు గాను నెలకు చెల్లిస్తున్న అద్దె ఏకంగా 40.50 లక్షలుగా ఉంది. ఫ్రెంచ్ ఫ్యాషన్ దిగ్గజం లూయిస్ విట్టన్ ముంబై లోని బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ లో ముఖేష్ అంబానీకి చెందిన రిటైల్ స్థలాన్ని దీర్ఘకాలిక లీజుకు ఒప్పందం కుదుర్చుకుంది. అంతేకాకుండా ప్రపంచ లగ్జరీ బ్రాండ్ అతిపెద్ద షోరూంగా ఇది నిలవడం విశేషం. కంపెనీ తొమ్మిదిన్నర ఏళ్ల పాటు లీజుకు తీసుకుంది. ఇరు సంస్థలు ఆగస్టు 21న కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం లూయిస్ విట్టన్ ఇండియా రిటైల్ రిలయన్స్‌కు నెలకు రూ.40.5 లక్షలు, లేదా మొత్తం లేదా నికర రాబడి వాటాలో 6శాతం, ఏది ఎక్కువ అయితే అది చెల్లిస్తుంది. 36 నెలల తర్వాత అద్దె 15శాతం పెరుగుతుది. ఇందుకోసం కంపెనీ రూ.2.43 కోట్ల సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించింది. కామన్ ఏరియాకు రూ.24.30 లక్షలు, ఫిట్ అవుట్‌లకు రూ.29.46 లక్షలు కూడా చెల్లించారు. కాగా 1854లో పారిస్‌లో లూయిస్ విట్టన్‌చే దీన్ని స్థాపించారు. ప్రస్తుతం ఆర్నాల్ట్ దీనికి చైర్మన్ అండ్ సిఇఒగా ఉన్నారు. 2003లో న్యూఢిల్లీలోని ఒబెరాయ్ హోటల్‌లో ఇండియాలో తొలి దుకాణాన్ని ప్రారంభించింది. ప్రస్తుతం బెంగళూరు, ఢిల్లీ, ముంబై సహా దేశవ్యాప్తంగా మూడు స్టోర్‌లను కలిగి ఉంది. బెర్నార్డ్ ఆర్నాల్ట్ అతని నికర విలువ 208 బిలియన్ డాలర్లు. ముఖేష్ అంబానీ 94 బిలియన్ డాలర్ల నికర విలువతో ఆసియాలోనే అత్యంత సంపన్నుడు.



# క్రూడ్‌పై విండ్‌ఫాల్ ట్యాక్స్ తగ్గింపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** దేశీయంగా క్రూడాయిల్‌పై విండ్‌ఫాల్ ట్యాక్స్‌ను భారీగా తగ్గించింది. అలాగే డీజిల్, ఎటిఎఫ్ ఎగుమతులకు చెక్ పెట్టేలా లేవీనీ కూడా పెంచింది. ముడి చమురు అమ్మకంపై ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకాన్ని టన్నుకు 6,700 రూపాయలకి తగ్గించినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇది సెప్టెంబరు 2 నుంచి అమల్లో ఉంటుందని తెలిపింది. క్రూడాయిల్ పెట్రోలియంపై సాడ్ టన్నుకు 7100 రూపాయల నుంచి 6700 రూపాయలకి తగ్గుతుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆగస్టు 14న జరిగిన సమీక్షలో ప్రభుత్వం దేశీయంగా ఉత్పత్తి చేసే ముడి చమురుపై టన్నుకు 7,100 రూపాయలుగా విండ్ ఫాల్ ట్యాక్స్ విధించింది. మరోవైపు డీజిల్ ఎగుమతిపై సుంకం లీటరకు 5.50 రూపాయల నుంచి ఆరు రూపాయలకి పెంచింది. జెట్ ఇంధనం లేదా ఎటిఎఫ్‌పై సుంకం లీటరుకు 2 రూపాయల నుంచి 4 రూపాయలకి రెట్టింపు అవుతుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. పెట్రోలియం ఎగుమతులపై సుంకం ఏమీ ఉండదని మంత్రిత్వ శాఖ పేర్కొంది. రష్యా-ఉక్రెయిన్‌పై దాడి తర్వాత ఉత్పత్తి కంపెనీలు భారీ లాభాల నేపథ్యంలో జులై 1, 2022 నుంచి స్థానికంగా ఉత్పత్తి చేయబడిని ముడి చమురు అమ్మకాలపై కేంద్రం మొదట విండ్‌ఫాల్ పన్నులను విధించింది. అంతే కాకుండా దేశీయ మార్కెట్‌కు బదులుగా, ప్రైవేట్ రిఫైనర్లు మెరుగైన అంతర్జాతీయ ధరల మధ్య విదేశాల్లో ఎక్కువగా విక్రయిస్తున్నందున పెట్రోల్, డీజిల్, జెట్ ఇంధనాల ఎగుమతులపై అదనపు సుంకం విధించిన విషయం విదితమే.



# ఆసియాలో నంబర్ 2 గా మళ్లీ అదానీ..

**ముంబై, సెప్టెంబరు 2:** అదానీ ఆసియాలో రెండోఅత్యంత సంపన్నుడిగా తన స్థానాన్ని తిరిగి దక్కించుకున్నారు. శుక్రవారం మార్కెట్లు ముగిసే నాటికి అదానీ గ్రూప్‌లోని చాలా కంపెనీల షేర్లు లాభాల బాటపడడంతో ఆవిరైన సంపద తిరిగి జోడించబడింది. దీంతో ఆయన సంపద 969 మిలియన్ డాలర్ల మేర పెరిగింది. దీంతో మరోసరి చైనీస్ బిలియనీర్ జాగ్ షన్షాన్‌ను అధిగమించి ఆసియాలో రెండవ ధనవంతుడిగా నిలిచారు. అలాగే ప్రపంచ సంపన్నుల జాబితాలో టాప్-21వ స్థానంలో కొనసాగుతున్నారు. అదానీ ఎంటర్‌ప్రైజెస్ 1.27శాతం, అదానీ పోర్ట్ 0.86శాతం, అదానీ పవర్ 3.33 శాతం మేర మార్కెట్లో లాభపడ్డాయి. అదానీ గ్రీన్ ఎనర్జీ కూడా రెండు శాతానికిపైగా పెరుగుదలతో ముగిసింది. అదానీ గ్రీన్ సొల్యూషన్ కూడా 1.56 శాతం, ఎసిసి, అంబుజా సిమెంట్స్, ఎన్‌డిటివి కూడా గ్రీన్‌లో ప్రయాణాన్ని ముగించాయి. అయితే అదానీపోర్ట్స్ మాత్రం రెడ్‌మార్క్‌లో ఉంది. షేర్లలో ఈ పెరుగుదల కారణంగా అదానీ సంపద 62.8 బిలియన్ డాలర్లు పెరిగింది. ఇంతకుముందు బిలియనీర్ గౌతమ్ అదానీ ఒక్క రోజులో ఎన్నో ఒడుదుడుకులను చవి చూశాయి. అదానీ గ్రూప్ తన సొంత షేర్లను రహస్యంగా కొనేగోలు చేయడం ద్వారా స్టాక్ ఎక్ఛేంజీలో మిలియన్ డాలర్లను పెట్టుబడి పెట్టినట్లు వచ్చిన ఆరోపణలు మార్కెట్లను కుదిపేశాయి. దీంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో కంపెనీల షేర్లు భారీ పతకాన్ని చవి చూశాయి. ప్రస్తుతం ప్రపంచ బిలియనీర్ల జాబితాలో ఎలాన్ మస్క్ 226 బిలియన్ డాలర్ల సంపదతో అగ్రస్థానంలో ఉండగా, బెర్నార్డ్ ఆర్నాల్ట్ రెండో స్థానంలో 183 బిలియన్ డాలర్లను కలిగి ఉన్నారు. అలాగే జెఫ్ బెజోస్ 162 బిలియన్ డాలర్లతో మూడో స్థానంలో, 134 బిలియన్ డాలర్ల సంపదతో లారీ ఎల్లిసన్ నాలుగో స్థానంలో నిలిచారు. ఇక బిల్‌గేట్స్ ఆస్తులు 129 బిలియన్ డాలర్లతో ఐదో స్థానంలో ఉన్నారు. తర్వాతి స్థానాల్లో లారీ పేజ్, వారెన్ బఫెట్, సెర్గీ బ్రిన్, స్టీవ్ బాల్మెర్, మార్క్ జుకర్‌బర్గ్ కొనసాగుతున్నారు.




# వాణిజ్యం

## రూ.1.23 లక్షల కోట్లకు పీ-నోట్స్ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** పార్టిసిపేటరీనోట్స్ (పీ-నోట్స్) ద్వారా దేశీయ కేపిటల్ మార్కెట్లలోకి వచ్చే పెట్టుబడులు వరుసగా అయిదో నెలా పెరిగాయి. జులై ఆఖరు నాటికి రూ.1.23 లక్షల కోట్లకు చేరాయి. తద్వారా ఆరేళ్ల గరిష్ఠ స్థాయికి పెరి గాయి. 2017 డిసెంబర్ తర్వాత ఇదే అత్యధిక స్థాయి. అప్పట్లో పీ-నోట్స్ ద్వారా పెట్టుబడులు రూ.1.25 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి గణాంకాల్లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఈ డేటా ప్రకారం జూన్ ఆఖరి నాటికి పీ-నోట్స్ పెట్టుబడులు రూ.1,13,291 కోట్లుగా ఉండగా, జులై ఆఖరునాటికి రూ.1,22,805కోట్లకు చేరాయి. ఇందులో రూ.1.13లక్షల కోట్లు ఈక్విటీల్లో, రూ.9,531 కోట్ల మొత్తం డెట్ సాధనాల్లో, రూ.299 కోట్లు హైబ్రిడ్ సెక్యూరిటీస్‌లోనూ ఉన్నాయి. భారత్‌లో నేరుగా నమోదు చేసుకోకుండా ఇక్కడి స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేయదల్చుకునే విదేశీ ఇన్వెస్టర్లకు పీ-నోట్స్ ఉపయోగపడతాయి. రిజిస్టర్ చేసుకున్న విదేశీపోర్ట్‌ఫోలియో ఇన్వెస్ట్‌మెంట్ సంస్థలు (ఎఫ్‌పిఐ) వీటిని జారీ చేస్తాయి. సాధారణంగా ఎఫ్‌పిఐల పెట్టుబడుల ధోరణులకు అనుగుణంగా పీ-నోట్స్ వృద్ధి మారుతుంటుంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారతీయ ఎకానమీ స్థిరంగా ఉండడమనేది పీ-నోట్స్ పెట్టుబడులు పెరుగుదలకు కారణమని మార్కెట్ వర్గాలు తెలిపాయి.

# జెట్ ఎయిర్‌వేస్ నరేష్ గోయల్ అరెస్టు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేష్ గోయల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేశారు. 538 కోట్ల కెనరా బ్యాంకును మోసం చేసిన కేసులో ఆయన్ను అరెస్టు చేసినట్లు తెలుస్తుంది. దీనిపై ఆయన్ను ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు. గోయల్‌ను విచారణ కోసం సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ (ఎస్‌ఎఫ్‌ఐఒ)కి తరలించారు. కేంద్ర దర్యాప్తు సంస్థ గతంలో ఇచ్చిన రెండు సమన్లను ఆయన మిస్సయ్యారు. ఈ యేడాది మేలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్ ఆధారంగా ఈ కేసు నమోదైంది. జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేష్ గోయల్ మోసం, నేరపూరిత కుట్ర, నేరపూరిత విశ్వాస ఉల్లంఘన, నేరపూరిత దుష్ప్రవర్తనకు పాల్పడ్డారని గత యేడాది నవంబర్ 11న లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు సిబిఐ ఎఫ్‌ఐఆర్ పేర్కొంది. కెనరా బ్యాంకు చీఫ్ జనరల్ మేనేజర్ పి.సంతోష్ సంతకం చేసిన ఫిర్యాదులో అనితా నరేష్ గోయల్, గౌరంగ్ ఆనంద శెట్టి, తెలియని పబ్లిక్ సర్వెంట్లు, ఇతరుల గురించి కూడా ప్రస్తావించారు. దీనివల్ల బ్యాంకుకు రూ.538.62 కోట్ల తప్పుడు నష్టం వాటిల్లింది. జెట్ ఎయిర్‌వేస్ సుమారు 25 సంవత్సరాల పాటు విమానయానం చేసిన తర్వాత ఏప్రిల్ 2019లో కార్యకలాపాలను మూసివేసింది. విమానయాన సంస్థ నిరంతర కార్యకలాపాల కోసం నిధులను రూపొందించడంలో విఫలమైంది. దీంతో ఆ సంస్థ భారీ నష్టాలను చవిచూసింది.



# ఎండి, సిఇఒ పదవికి ఉదయ్ కోటక్ రాజీనామా

**ముంబై, సెప్టెంబరు 2:** దేశంలోని టాప్ ప్రైవేట్ బ్యాంకుల్లో ఒకటిగా ఉన్న కోటక్ మహీంద్రా బ్యాంకు సిఇఒ, ఎండి పదవికి ఉదయ్ కోటక్ రాజీనామా చేశారు. రాజీనామాకు సంబంధించిన వివరాలను బ్యాంకు సెప్టెంబరు 2న ఎక్ఛేంజీలకు ఒక కమ్యూనికేషన్‌లో తెలి పింది. అయితే కోటక్ బ్యాంకు నాన్ ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్‌గా కొనసాగుతారని పేర్కొంది. ప్రతిపాదిత వారసుడి కోసం బ్యాంకు ఆర్‌బిఐ ఆమోదం కోసం వేచి ఉంది. మధ్యంతర ఏర్పాటుగా జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ గుప్తా డిసెంబర్ 31 వరకు ఆర్‌బిఐ, బ్యాంకు సభ్యుల ఆమోదానికి లోబడి ఎండి అండ్ సిఇఒల బాధ్యతలను నిర్వహిస్తారని పేర్కొంది. వ్యవస్థాపకుడిగా తాను కోటక్ బ్రాండ్‌తో చాలా అనుబంధాన్ని కలిగి ఉన్నారని ఉదయ్ కోటక్ తెలిపారు. సంస్థకు నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ముఖ్యమైన వాటాదారుగా సేవను కొనసాగిస్తానని, వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడానికి మా వద్ద అత్యుత్తమ నిర్వహణ బృందం ఉందని తెలిపారు. వ్యవస్థాపకులు వెళ్లిపోయినా కానీ సంస్థ శాశ్వతంగా ముందుకు కొనసాగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఎపి మోర్గాన్, గోల్డ్‌మన్ సాక్స్ వంటి సంస్థలు ప్రపంచంలో ఆధిపత్యాన్ని చెలాయించడం చూశామన్నారు. దేశంలో గొప్ప ఆర్థిక సంస్థను సృష్టించాలనే కలతోనే తాను 38 సంవత్సరాల క్రితం కోటక్ మహీంద్రాను ముంబైలోని ఫోర్ట్‌లో 300 చదరపు అడుగుల కార్యాలయంలో కేవలం ముగ్గురు ఉద్యోగులతో ప్రారంభించానని ఉదయ్ కోటక్ గుర్తు చేసుకున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.